అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 16-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 136

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

ప్రబీర్ అరెస్టు చెల్లదు

కస్టడీ చట్టవిరుద్ధం..తక్షణమే విడుదల చేయండి

- తీర్పు ప్రతిని పుర్కాయస్థకు అందజేయలేదు
- అది ఆయన హక్కులకు భంగకరం : సుప్రీంకోర్టు





న్యూఢిల్లీ : ఉపా కేసులో అరెస్టు చేసిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థను బెయిల్‌పై విడుదల చేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. ఈ కేసులో సరైన ఆధారాలు చూపడంలో పోలీసులు విఫలమయ్యారని, కాబట్టి ప్రబీర్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. చైనాకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారంటూ ప్రబీర్‌పై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద ఢిల్లీ పోలీసులు కేసు పెట్టి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రబీర్ కస్టడీ చట్టవిరుద్ధమని, అరెస్టుకు కారణాలు చూపుతూ రిమాండ్ ప్రతిని ఆయనకు అందజేయడంలో ఢిల్లీ పోలీసులు విఫలమయ్యారని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే ఇప్పటికే ఛార్జిషీటు దాఖలైనందున ఆయనను బెయిల్‌పై విడుదల చేయాలని న్యాయస్థానం నిర్ణయించింది. కాగా సుప్రీం ఆదేశాలతో బుధవారం ప్రబీర్ జైలు నుంచి విడుదలయ్యారు.

> ఏడు నెలలపాటు జైలు జీవితం గడిపా. దేశమంతా సంఘీభావంగా నిలిచినందుకు సంతోషంగా ఉన్నది. సుదీర్ఘ పోరాటం చేశా.. కోర్టుల్లో నా పోరు ఆగదు. బాసటగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు.
> - న్యూస్ క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ

కోర్టు ఏం చెప్పింది?

'ప్రబీర్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత రిమాండ్‌కు పంపడం చట్టం దృష్టిలో చెల్లుబాటు కావు' అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో సహజ న్యాయ సూత్రాలను పోలీసులు ఉల్లంఘించారంటూ వారి తీరుపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసింది. రిమాండ్ కాపీని ప్రబీర్‌కు అందజేయకపోవడం ఆయన హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని తెలిపింది. అరెస్టుకు కారణాలేమిటో నిందితులకు లిఖితపూర్వకంగా ...11లో

తీర్పును స్వాగతించిన సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు

న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు అక్రమమని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సీపీఐ(ఎం)తో పాటు ప్రజాసంఘాలు స్వాగతించాయి. బుధవారం ఈ మేరకు సీపీఐ(ఎం), ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ, సంయుక్త కిసాన్ మోర్చా వంటి రైతు, వ్యవసాయ కార్మిక, విద్యార్థి సంఘాలు ప్రకటన విడుదల చేశాయి. "ఏడు నెలల క్రితం 2023 అక్టోబర్‌లో అరెస్టు చేసిన తరువాత, రిమాండ్ ఆర్డర్‌ను ఆమోదించే ముందు ప్రబీర్‌కు రిమాండ్ దరఖాస్తు కాపీని అందించలేదు. ప్రబీర్ ...11లో

రుణమాఫీకి విధివిధానాలు

ఆగస్టు 15లోపు చేయాలి...

- రాజస్థాన్, మహారాష్ట్రలో అధ్యయనం చేయండి
- రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్
- రేషన్ షాపుల్లో సన్న బియ్యం సరఫరా
- కల్లాల వద్ద తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి : అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీమేరకు ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రుణమాఫీ అమలు చేస్తున్న రాజస్థాన్, మహారాష్ట్రలో అధ్యయనం చేసి, రైతు రుణమాఫీ విధి విధానాలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయవ్యయాల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరణ మార్గాలపై చర్చించారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలతో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలని సూచించారు. అన్నదాతలను రుణ విముక్తులను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలి

ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలనీ, దళారుల జోక్యం లేకుండా చూడాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రైతు నుంచి పంటను కొని మిల్లింగ్ చేసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం ...6లో



18న రాష్ట్ర క్యాబినెట్

- పునర్విభజన సమస్యలపై చర్చించి తగు నిర్ణయం
- జూన్ 2 తర్వాత ఏపీకి కేటాయించిన భవనాల స్వాధీనం
- షెడ్యూల్ 9,10లో సంస్థల పంచాయతీపై ఆరా
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్ 6లో..

నిరుద్యోగ పెనుభూతం!

యువత ఆశలు ఆవిరి

- విద్యార్హతకు తగిన ఉద్యోగాలే లేవు
- చిరుద్యోగాలతో కాలక్షేపం చేస్తున్న వైనం
- వ్యవసాయం చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న పీజీలు



అధికారంలోకి రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ మోడీ సర్కార్ గద్దెనెక్కింది. పదేండ్లు గడిచినా ఆ ఊసేలేదు. పైగా ఉన్న సర్కారు ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేయటానికి ససేమిరా అంటోంది. పకోడాలు అమ్ముకోమనో..స్వయం ఉపాధి చేసుకోమనో చెప్పేసి చేతులు దులుపుకుంటోంది. ఆర్థిక సమస్యలు, పేదరికం, ఇలాంటి ఎన్నో కారణాలతో నిరుద్యోగ యువత చేతుల్లో డిగ్రీ పట్టాలు పట్టుకుని, ఉపాధి కల్పించమని ప్రాధేయపడుతున్నారు. పూట గడవటం కూడా కష్టమవుతున్న తరుణంలో చిన్నాచితక ఉద్యోగాలతో బతుకుబండి లాక్కోకతప్పటంలేదని అంటున్నారు. వివరాలు 3లో

నేడు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు

మాజీ సీఎం కేసీఆర్ పిలుపు

- రైతాంగాన్ని మోసం చేస్తున్నారంటూ ఫైర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ...6లో



సిన్మా బంద్..

రాష్ట్రంలో రెండు వారాల పాటు సింగిల్ స్క్రీన్ల నిలిపివేత

- పెద్ద హీరోల సినిమాలేకపోవడంతో థియేటర్లకు ప్రేక్షకులు కరువు
- ఆక్యుపెన్సీ రాక రోజువారీ ఖర్చులు రావడంలేదంటున్న యాజమాన్యాలు
- లోక్‌సభ ఫలితాల తర్వాతే తెరుచుకునే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రెండు వారాల పాటు సింగిల్ స్క్రీన్ ఉన్న సినిమా థియేటర్లు మూతపడనున్నాయి. ఆక్యుపెన్సీ లేక పోవడంతో వాటిని స్వచ్ఛందంగా మూసేస్తున్నట్టు పలు థియేటర్ల యజమానులు ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రభావం సినిమారంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. ఎన్నికల హడావిడి నేపథ్యంలో ప్రేక్షకులు ఆదరించరనే భయంతో పెద్ద హీరోలు తమ సినిమాల విడుదలను ఆపేసారు. దాంతో నెల రోజులుగా సింగిల్ థియేటర్లకు ప్రేక్షకులు కరువయ్యారు. ఫలితంగా వాటికి రోజు వారీ ఖర్చులు కూడా రావడం లేదు. దాంతో రెండు వారాల పాటు సినిమా హాళ్లను మూసేసేందుకు నిర్ణయించినట్టు థియేటర్ల యజమానులు వెల్లడించారు. నిర్మాతలు పెద్దమనసుతో సినిమా హాళ్ల అద్దెలు పెంచాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గతంతో పోలిస్తే సినిమా చూసే ప్రేక్షకుల సగటు రోజు రోజుకూ తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీవీ, సెల్‌ఫోన్లు, ఓటీటీలు థియేటర్లకు ప్రేక్షకులు రాకుండా చేస్తున్నాయని వాపోయారు. తెలంగాణలో దాదాపు 550 థియేటర్లుంటే అందులో 375 సింగిల్ స్క్రీన్, మిగతా 175 మల్టిప్లెక్స్‌లున్నాయి. యజమానుల నిర్ణయంతో తాత్కాలికంగా అవి బంద్ కానున్నాయి. లోక్‌సభ కౌంటింగ్ ముగిసిన తర్వాత పెద్ద హీరోల సినిమాలు విడుదలైతేనే తిరిగి హాళ్లను తెరవాలనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నట్టు సమాచారం. ఈ నిర్ణయం ఎవరికి వారు తీసుకున్నదేనని తెలంగాణ సినిమా ...11లో

బీజేపీకి బాయ్‌కాట్ భయం

పంజాబ్, హర్యానా గ్రామాల్లో రైతు నిరసనల ఎఫెక్ట్

- ఎక్కడికక్కడ నల్లజెండాలు, నినాదాలతో నాయకులను అడ్డుకుంటున్న వైనం
- కాషాయపార్టీకి గ్రామీణ ఓటర్ల నుంచి ఎదురుదెబ్బ


(ఫైల్)

చండీగఢ్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పంజాబ్, హర్యానాల్లో రైతుల నుంచి బీజేపీ మరో ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తున్నది. ఈ సారి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత ఓటు ఆ పార్టీకి మరోసారి వచ్చే అవకాశాలు కనిపించటం లేదనీ, ఇది కాషాయదళానికి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కనీసం మద్దతు ధర(ఎంఎస్‌పీ) కోసం చట్టపరమైన హామీని కోరుతూ ఈ రెండు రాష్ట్రాల రైతులు ఇప్పటికే పోరాటాలు చేశారు. కానీ, మోడీ సర్కారు నుంచి ఇప్పటికీ ఎలాంటి సానుకూల నిర్ణయమూ రాకపోవటం రైతుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది.

లోక్‌సభ ఎన్నికలు జరగనున్న ఈ రెండు రాష్ట్రాల్లో దాని పర్యవసానాలను బీజేపీ నాయకులు ఇప్పటికీ అనుభవిస్తున్నారు. జూన్ 1న ఎన్నికలు జరగనున్న పంజాబ్‌లోని గ్రామాల్లోకి పార్టీ అభ్యర్థులను రాకుండా ఆగ్రహించిన రైతులు అడ్డుకుంటున్నారు. పొరుగున ఉన్న హర్యానాలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పంజాబ్‌లోని మాల్వా, మఝా బెల్ట్‌లలో గ్రామాల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నాయకులకు నల్లజెండాలు చూపారని రాష్ట్ర ...11లో

హిందువులు, ముస్లింలంటూ రాజకీయాలు చేయను

అలా చేస్తే ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతా

- గోద్రా అల్లర్ల పేరుచెప్పి నా ప్రతిష్టను ప్రత్యర్థులు దెబ్బతీశారు : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను చేసిన ('అధిక సంతానం ఉన్నవారు') వ్యాఖ్యలపై ప్రధాని మోడీ వివరణ ఇచ్చారు. తాను ముస్లింలను ఉద్దేశించి అనలేదనీ, అధిక సంతానంతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేద కుటుంబం గురించి ఆ మాటలు అన్నానని స్పష్టం చేశారు. ఒకవేళ హిందూవులు, ముస్లింలంటూ తాను వేరు చేసి మాట్లాడితే ఆ రోజు నుంచి ప్రజాజీవితంలో కొనసాగే అర్హత ...11లో



యూనివర్సిటీల వీసీల నియామకానికి

ఈసీ అనుమతి

- బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 10 విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతు(వైస్ ఛాన్స్‌లర్లు)ల నియామకానికి ఎన్నికల కమిషన్ అనుమతిచ్చింది. దీంతో షెడ్యూల్ ప్రకారమే వీసీల నియామకం జరుగుతుందని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. త్వరలో సెర్చ్ కమిటీల సమావేశం జరుగుతుందని చెప్పారు. వీసీల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఉపకులపతుల మూడేండ్ల పదవీకాలం మే నెలాఖరుతో ముగుస్తుంది. ఈ క్రమంలో అర్హులైన ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా పూర్తయింది. జేఎన్‌టీయూహెచ్, ఓయూ, కాకతీయ, తెలంగాణ, శాతవాహన, పాలమూరు, మహాత్మా గాంధీ, తెలుగు, ఆర్కిటెక్చర్ (జేఎన్ఏఎఫ్ఏయూ), అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలకు కొత్త వీసీలను నియమించనున్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి

లెక్కలమీద లెక్కలు...అయోమయంలో నేతలు

- సామాజిక తరగతుల వారీగా ఓటింగ్‌పై కసరత్తు
- బీఆర్ఎస్ ఓటు ముంచేదెవరినో?
- ఇంటలిజెన్స్ వర్గాలకు మిస్టరీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇన్నిరోజులు ప్రచారపర్వంలో మునిగితేలిన నేతలు ఇప్పుడు గెలుపోటముల అవకాశాలపై లెక్కలేసుకుంటున్నారు. లెక్కల మీద లెక్కలేసుకుంటున్నా అంతుచిక్కని ఓటరు నాడితో నేతలు అయోమయంలో పడ్డారు. తేల్చుకోలేక సతమతం అవుతున్నారు. సైలెంట్ ఓటింగ్ ఎవరి కొంపముంచుతుందో అన్న భయాందోళనలకు గురవుతున్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో జనాల కదలికను బట్టి బీఆర్ఎస్ కూడా రంగంలో ఉన్నదన్న సంకేతం బలంగా వెళ్లింది. ఏమైందో ఏమోగానీ చివరి రెండు రోజుల్లో కథంతా మారిపోయింది. ఇప్పుడు చాలా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు సొంత పార్టీ క్యాడర్ కూడా ఓటెయ్యలేదనే చర్చ నడుస్తున్నది. బీఆర్ఎస్ నుంచి బదిలీ అయిన ఓటు తమ కొంప ఎక్కడ ముంచుతుందో అన్న హైరానాకు కాంగ్రెస్, బీజేపీ నేతలు గురవుతున్నారు. ఏడెనిమిది నియోజకవర్గాల్లో ఓటింగ్ ఒన్‌సైడ్ జరిగి గెలుపోటములు ఎవరిదనే అంచనాకు ఇంటలిజెన్స్ నిఘా



వర్గాలు వచ్చాయి. కానీ, మిగతా వాటిలో ఏంటనేది తేల్చడం కష్టంగా మారింది. గెలుపోటములు నిర్ణయించే మార్జిన్ ఐదు శాతం లోపే ఉండటంతో స్వింగ్ ఓటు ...11లో

ఇండియాబ్లాక్ బలపడింది

నాలుగు దశల ఎన్నికలయ్యాక ఫలితాలు అనుకూలం : ఖర్గే



లక్నో: నాలుగు దశల ఎన్నికలు ముగిసేసరికి విపక్ష ఇండియా కూటమి బాగా బలపడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి ఆయన లక్నోలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తమ కూటమి అధికారంలోకి వస్తే ప్రతీ పేదవాడికి 10 కిలోల రేషన్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. "నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇండియా బ్లాక్ బలపడింది. జూన్ 4వ తేదీన ప్రజలు మోడీని సాగనంపేందుకు సిద్ధమయ్యారు. మా వేదికే ...11లో

పాత బస్తీలో రిగ్గింగ్ జరగలేదు

సోషల్ మీడియాలో వైరలవుతున్నది ఫేక్ వీడియో

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాతబస్తీలో రిగ్గింగ్ జరగలేదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. బహదూర్‌పుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో రిగ్గింగ్ జరిగిందంటూ సోషల్ మీడియాలో వైరలవుతున్నది ఫేక్ వీడియో అని ఆయన స్పష్టం చేశారు. తాము సాంకేతిక నిపుణులతో పరిశీలించిన మీదట ఈ వీడియో తెలంగాణ పార్లమెంట్, శాసన సభ లేదా మరే ఎన్నికకు సంబంధించింది కాదని తేలిందని పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు కావాలని ఈ వీడియోను వైరల్ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగిందనీ, ప్రజలే ఇలాంటి పుకార్లను నమ్మవద్దని వికాస్‌రాజ్ పేర్కొన్నారు.

NOTICE ★AgroStar®

In order to make the Indian Farmers internationally competitive, Ulink Agritech Pvt. Ltd., brings to you the following 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

Name of Fertilizer	Total N (%	Total P2O5 (%)	Total K2O (%)	Total S (%)	Total Zn (%)	Total MgO (%)	Total FE (%)	Total TE (%)
NPK 19:19:19	19.0	19.0	19.0	-	-	-	-	-
NPK 13:40:13	13.0	40.0	13.0	-	-	-	-	-
NPK 0:12:45	-	12.0	45.0	-	-	-	-	-
NPK 15:30:05+1ZN	15.0	30.0	5.0	-	1.0	-	-	-
NPK 10:50:00 +3MgO+1.5FE	10.0	50.0	-	-	-	3.0	1.5	-
NPK 00:30:35 +2.8FE+TE	-	30.0	35.0	-	-	-	2.8	-
NPK 10:20:20 +1.5MgO+TE	10.0	20.0	20.0	-	-	1.5	-	-
NPK 05:30:30 +TE	05.0	30.0	30.0	-	-	-	-	-
NPK 00:60:20	-	60.0	20.0	-	-	-	-	-

Salient Features:
1. 100% Water Soluble.
2. Improve Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar Application.

Packing: Available in 1 kg, 5 kg, 10 kg and 25 kg packing.
Supply and sales of above Agrostar WSF grades will be done after 30-35 days.

Imported & Marketed by:
UlinkAgritech Private Limited.
Reg. Office Nos. 001 and 002, Ground Floor Wing "A" and Nos. 003 and 004 Ground Floor Wing "B", Nyati Tech Park, Wadgaon Sheri, Pune – 411014, Maharashtra, India

---

రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు ప్రకటన
ఫామ్ నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)
రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ ఎదుట
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో
మరియు

అమ్‌ధాన్‌ష ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో (ఇంతకుముందు ఆర్ఎక్స్ టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్) ("కంపెనీ" లేదా "పిటిషనర్ కంపెనీ") (సిఐఎన్: యు74999టిజి2021పిటిసి154243) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డి1, ఫ్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ వారు కంపెనీ యొక్క మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం రీజనల్ డైరెక్టర్,సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు, ఈ క్రమంలో శుక్రవారం, 09, ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి " తమిళనాడు రాష్ట్రం" నకు మార్చాలని తీర్మానించింది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన పట్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఎ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు అసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయవచ్చును. దీనితో పాటు ఒక ప్రతిని జతచేసి పిటిషనర్ కంపెనీకి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

అమ్‌ధాన్‌ష ప్రయివేట్ లిమిటెడ్
(ఇంతకుముందు ఆర్ఎక్స్ టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్)
డి1, ఫ్లాట్ నెం.645, రోడ్ నెం.36, వైష్ణవి బిల్డింగ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.

అమ్‌ధాన్‌ష ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరఫున
(ఇంతకుముందు ఆర్ఎక్స్ టెక్ కన్సల్టెన్సీ ప్రయివేట్ లిమిటెడ్)
సం/-
కృష్ణ గుప్త
డైరెక్టర్, డిఐఎన్: 09178865.

ప్రదేశం: హైదరాబాద్
తేది:15, మే, 2024

ఫారం నెంబర్ URC-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించిన నోటీసు ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు ది కంపెనీస్ (అథరైజ్డ్ టు రిజిస్టార్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1) ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2) ను అనుసరించి, వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్ కంపెనీల చట్టం 2013, పార్ట్ 1, చాప్టర్-XXI క్రింద మెస్సర్స్ బాలాజీ ప్రొడక్ట్స్ పార్టనర్‌షిప్ ఫర్మ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా నమోదు చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదించడం జరిగింది.నమోదుకు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, సిఆర్‌సి/ఎంసిఎ వారికి దరఖాస్తు చేసింది.

2) కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :
దోమల వికర్షకాలు, కాయిల్స్ మరియు దోమలు మరియు ఇతర సంబంధిత వికర్షకాలు, మస్కిటో కాయిల్స్, రంపపు దుమ్ము, కొబ్బరి చిప్పలు, చింతగింజల పౌడర్ మొదలైనవి, క్వార్ట్జ్, ఫెల్స్పార్, చైనా క్లే, జియోలైట్ మొదలైన ఖనిజ ఉత్పత్తుల వ్యాపారాన్ని కొనసాగించడం. సంబంధిత కార్యకలాపాలు చేపట్టుటకు.

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరండం అండ్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క కాపీని ఆఫీస్:సర్వే నెం.308/భాగం,ఐడిఏ ఇంద్రకరన్ గ్రామం, సంగారెడ్డి జిల్లా వద్ద తనిఖీ చేసుకోవచ్చు.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలు కలిగియున్న ఎవరైనా వ్యక్తి వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా కంపెనీకి దీని రిజిస్టర్డ్ ఆఫీస్ వద్ద ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జీఎస్ఐపోస్ట్,నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్, తెలంగాణ-500068 వారికి తెలియచేయండి.

ధరఖాస్తు దారుల పేర్లు
1. బి.రాంచందర్ రావు
2. బి వై నవీన్

తేది:15,మే,2024

కార్చిచ్చు నియంత్రించడంలో ఉత్తరాఖండ్ తీరుపై సుప్రీం అసహనం

న్యూఢిల్లీ : భారీ స్థాయిలో చెలరేగుతున్న అటవీ మంటలను అరికట్టడానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. అవసరమైన నిధులు సమకూర్చకపోవడంతోపాటు అటవీ అగ్నిమాపక సిబ్బందినీ ఎన్నికల విధుల్లో ఎందుకు నియమించారంటూ ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనికి రాష్ట్ర అధికారులు బదులిస్తూ ఏప్రిల్ 19న ఎన్నికల విధులు ముగిశాయని, తరువాత వారికి తదుపరి పోలింగ్ బాధ్యతలు అప్పగించొద్దని ముఖ్య కార్యదర్శి ఆదేశించారని వివరణ ఇచ్చారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచినవారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కుర్వ ఎల్లన్న / కుర్వ సుజాత/ LBHYD00005596409	లోన్ డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం/ఆస్తి డాక్యుమెంట్‌లో కవర్ చేసినది: ప్లాట్ నెం.200 పైన పూర్తికాని ఇల్లు, విస్తీర్ణం: 164.50 చ.గజాలు, సర్వే నెం. 285/2/ఏ & 285/2/బి, జడ్చర్ల వద్ద ఉన్నది., ఉత్తరం:ప్లాట్ నెం.199, దక్షిణం:30 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.201, పడమర: ప్లాట్ నెం.197&198/లాంఛనప్రాయ స్వాధీనత/10.05.2024.	25.08.2023 Rs. 33,93,298.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : మే 16, 2024
ప్రదేశం : హైదరాబాద్ & గద్వాల్

సం./- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

Granules India Limited

GRANULES
Regd. Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TS)
Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 CIN: L24110TG1991PLC012471
E-mail: investorrelations@granulesindia.com URL: www.granulesindia.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	
	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,757.79	11,955.00	45,063.67	45,119.17
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	1,756.42	1,639.88	5,472.29	6,871.73
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటెంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,756.42	1,639.88	5,472.29	6,871.73
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,296.47	1,196.05	4,053.10	5,165.97
పూర్తి సమగ్ర ఆదాయం	1,390.20	1,211.30	4,258.10	5,735.01
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/-ల చొప్పున)	242.37	242.04	242.37	242.04
ఇతర ఈక్విటీ			32,013.07	28,107.05
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు మరియు తరువాత) (ముఖ విలువ రూ. 1/-ల చొప్పున) (వార్షికం కానిది) (రూ.లలో)				
- బేసిక్	5.35	4.94	16.73	21.05
- డైల్యూటెడ్	5.35	4.93	16.72	21.00
	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)	(వార్షికం)	(వార్షికం)

గమనిక:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారంశం. సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

2) పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు 14 మే, 2024న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 15 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

3) ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు ఉన్నాయి.

4) స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నంబర్లు :-

(రూ.మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	
	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	9,401.91	10,138.75	37,550.91	39,312.00
పన్నుకు ముందు నికర లాభం	1,365.11	1,679.69	5,912.91	6,639.40
పన్ను తరువాత నికర లాభం	972.16	1,252.89	4,359.18	4,987.85

బోర్డు కొరకు మరియు తరఫున
సం/-
డా.క్రిష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00020180

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15 మే, 2024

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC)YADADRI BHUVANAGIRI REGION:: YADADRI BHUVANAGIRI.
Case no. 293/IFC/MDL-MLG/2023

Dispute Between:
M/S.ROCK TECH INDIA, PT.NO:D-III/C.PHASE-LIDA JEEDIMETLA, MEDCHAL MALKAJGIRI-500055
...CLAIMANT
Vs
M/S.ROJA INFOTECH, PT.NO:52/B.SOUTH PAT, JEEDIMETLA(V)QUTHBULLAPUR(M), MEDCHAL MALKAJGIRI DISTRICT-500055
..RESPONDENT

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at S-27, Second Floor. Integrated District Offices Complex(IDOC), Collectorate, YADADRI BHUVANAGIRI District, located in Raigiri (V), Bhuvanagiri(M), Yadadri Bhuvanagiri District, on 29.05.2024 at 11.30 AM. In case of non compliance, the said claim will be decided on merits by Council.

// BY ORDER OF THE CHAIRMAN MSEFC: YADADRI BHUVANAGIRI

Chairman
Micro Small Enterprises
Facilitation Council Yadadri
Bhuvanagiri Region
Telangana State

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
CIN: L70109TG1995PLC019116
రిజిస్టర్డు ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, ఆశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003 (తెలంగాణ)
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా. ఫోన్: +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com, Website: www.tcil.com

TCI LEADERS IN LOGISTICS

(రూ.మిలియన్లలో ఈపీఎస్ పేర్కొన్నవి మినహా)

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-23 (ఆడిట్‌చేసినవి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	31-Mar-23 (ఆడిట్‌చేసినవి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-23 (ఆడిట్‌చేసినవి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)	31-Mar-23 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	9,694	9,445	9,012	37,134	34,925	10,954	10,115	9,914	40,700	38,128
పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం	857	1,055	850	3,597	3,439	884	728	867	3,146	3,230
కూడిక: జెవి అండ్ అసోసియేట్స్‌లో నికర లాభం/ (నష్టం)లో షేర్	-	-	-	-	-	201	182	106	759	444
పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	840	1,055	840	3,580	3,429	1,061	910	939	3,881	3,640
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	820	956	741	3,279	3,035	1,033	802	824	3,545	3,206
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	827	945	730	3,252	2,995	1,042	781	824	3,510	3,192
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	155	155	155	155	155	155	155	155	155	155
బ్యాలెన్స్ షీట్‌ప్రకారం ఇతర ఈక్విటీ	-	-	-	18,322	15,522	-	-	-	19,883	16,863
వాటా ఒక్కింటికి రాబడి -ఇపిఎస్ (వార్షికం కానివి)-రూ.లలో										
వాటా ఒక్కింటికి రాబడి	10.56	12.32	9.57	42.23	39.18	13.15	10.23	10.52	45.18	40.96
డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	10.53	12.27	9.54	42.12	39.05	13.11	10.19	10.48	45.06	40.83
సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా	-	-	-	421	335	-	-	-	421	335

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేసిన ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.tcil.com) పై అందుబాటులో ఉంటాయి.

2) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 15 మే, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాల యొక్క ఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరఫున
వినీత్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: గురుగ్రామ్
తేది: 15 మే, 2024

ADROIT INFOTECH LIMITED

CIN: L72300TG1990PLC011129
Registered office: Plot No. 7A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad - 500 034
Tel: +91-40-23552284/85/86, Fax: +91-40-233552283,www.adroitinfotech.com, e-mail : cs@adroitinfotech.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

పూర్తి మొత్తం భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్‌డాటా మినహా

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	249.01	148.21	170.99	684.87	560.20	860.94	709.75	462.15	2,583.70	2,271.93
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	102.55	41.21	(27.13)	203.25	85.86	259.33	197.60	(240.34)	381.33	388.51
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	102.55	41.21	(27.13)	203.25	85.86	259.33	197.60	(240.34)	381.33	388.51
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	102.09	42.30	22.12	207.86	138.08	183.20	156.85	(185.90)	299.56	378.33
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	103.71	42.30	22.20	209.48	138.16	187.37	156.85	(185.82)	303.74	378.41
6	గత సంవత్సరం యొక్క బ్యాలెన్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	-	-	-	-	-
7	ఈక్విటీ వాటా మూలధనం	2,407.82	2,166.74	2,026.74	2,123.40	1,901.81	2,407.82	2,166.74	2,026.74	2,123.40	1,901.81
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున)										
	1) బేసిక్	0.43	0.20	0.11	0.99	0.73	0.78	0.72	(0.92)	1.43	1.99
	2) డైల్యూటెడ్	0.43	0.20	0.11	0.99	0.73	0.78	0.72	(0.92)	1.43	1.99

గమనికలు:

ఎ) సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు (ఫైలింగ్ యొక్క యుఆర్ఎల్: www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (https://www.adroitinfotech.com/investors.html) పై అందుబాటులో ఉంటాయి.

గమనికలు:

1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి పై ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించిన&సిఫారసుచేసిన తరువాత 14 మే, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపైకి తీసుకోబడినవి.
2) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రచురించుటకు గ్రూప్ ఎంచుకుంది, ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలను ఇన్వెస్టర్లు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adroitinfotech.com నందు చూడవచ్చును.
3) సెగ్మెంట్ రిపోర్టింగ్- సోల్ బిజినెస్ సెగ్మెంట్
ఇండ్ ఏఎస్ 108-ఆపరేటింగ్ సెగ్మెంట్స్‌లో వివరించినట్లు "మేనేజ్‌మెంట్ అప్రోచ్"పై ప్రాతిపదికన ఉంది, కంపెనీ సోల్ బిజినెస్ సెగ్మెంట్‌గా ఏదైతే మేనేజ్‌మెంట్ గుర్తించి ఐటి/ ఐటి ఆధారిత సపోర్టు సర్వీసుల యొక్క వ్యాపారంలో ప్రాథమికంగా నిర్వహిస్తున్నది. కావున, దాని అనుసరించి సెగ్మెంట్-వారీగా సమాచారం డిస్‌క్లోజర్ అవసరం లేదు, ఏర్పాటు చేయబడలేదు.
4) గత కాలవ్యవధి అంకెలు అనునవి అవసరమైనచోట ప్రస్తుత కాలవ్యవధి అంకెలతో పోల్చుటకు రీ-అరేంజ్/ రీగ్రూప్ చేయబడినవి.
5) 7 ఆగస్టు, 2023న నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో షేర్ వారెంట్ల మార్పిడిపై 14,00,000 (పద్నాలుగు లక్షల) ఈక్విటీ వాటాలను కంపెనీ కేటాయించింది. ముగిసిన త్రైమాసిక కాలంలో స్టాక్ ఎక్స్ఛేంజీలు (బిఎస్ఇ/ఎన్ఎస్ఇ) నుండి సదరు వాటాలు ఆమోదం పొందలేదు. కంపెనీ యొక్క వాటా ఒక్కింటికి రాబడుల నిమిత్తం సదరు వాటాలు దామాషా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకోబడినవి.
6) అర్హతగల ఈక్విటీ షేర్‌హోల్డర్లు కలిగి ఉన్న ప్రతి 2(రెండు) ఈక్విటీ షేర్లకు 3 (మూడు) ఈక్విటీ షేర్ల నిష్పత్తిలో హక్కుల ప్రాతిపదికన అర్హులైన ఈక్విటీ వాటాదారులకు ఈక్విటీ షేరుకు రూ.15 ధరలో నగదు కోసం (ఈక్విటీ షేరుకు రూ.5 ప్రీమియంతో సహా) ("ఇష్యూ ధర") వద్ద కంపెనీ అడ్రాయిట్ ఇన్ఫోటెక్ లిమిటెడ్ ("AIL" లేదా "కంపెనీ" లేదా "ది ఇష్యూర్") యొక్క రూ.10 చొప్పున (ఈక్విటీ వాటాలు) ముఖవిలువగల కంపెనీ 3,25,01,258 వరకు పాక్షికంగా చెల్లించిన ఈక్విటీ షేర్ల ఇష్యూలను జారీచేసింది.
7) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు అనునవి 31 డిసెంబర్, 2023తో ముగిసిన తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు మరియు పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.

బోర్డు కొరకు మరియు తరఫున
ADROIT INFOTECH LIMITED
సం/-
ఎస్. సుధాకిరణ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:01436242

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-05-2024

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై -600 015, తమిళనాడు, ఇండియా
రీజనల్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4ఎ) (రూల్ 8(6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్) దీని కార్పొరేట్ ఆఫీసు:167-169, 2వ అంతస్తు, లిటిల్‌మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచ్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి-19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టంగా" పిలవబడును) క్రింద తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి అమ్మకం. ఏదైతే, హెచ్‌హెచ్ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ")గా బకాయి మొత్తాలను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని విక్రయించు అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నెం.లలో చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనునది దిగువ సంతకందారుచే వెబ్‌సైట్: https://bankauctions.in/ వద్ద కల్పించిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేయబడును.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు /హామీదారులు/లాన్ నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీచేయు తేది
1) శ్రీ.రవి కుమార్ ద్యావతి ....రుణగ్రహీత 2) శ్రీ.అరుణ లతా సిరసు .....సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.201, ఇ.నెం.4-26/ఎస్201, గాయత్రి భవన్ అపార్ట్‌మెంట్, ప్లాట్ 363, బుద్ధనగర్, పీర్జాదిగూడ, తెలంగాణ-500092 LAN NO: AP/HDB/SCDB/A000000007 & AP/HDB/SCDB/A000000072	27.07.2023 & రూ.16,97,800/- (రూపాయలు పదహారు లక్షల తొంభైఏడువేల ఎనిమిది వందలు మాత్రమే)	14.05.2024 బాకీపడిన మొత్తం నాటికి రూ. 19,38,495	స్వాధీనతా 03/04/2024	రూ. 31,35,000/-	03.06.2024 1100గం.లు-1400గం.లు; ధరావత్తుకు చివరి తేది: 15.06.2024న సా.500గం.లు
			బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ధరావత్తు (ఇఎండి): రూ.3,13,500/-	ఇ-వేలం తేది/సమయం: 18.06.2024 1100గం.లు-1300గం.లు
స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: "భాస్కర్ ఎన్‌క్లేవ్" దమ్మాయిగూడ హెచ్/ఓ. నాగారం గ్రామం, దమ్మాయిగూడ గ్రామపంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని (500చ.గ.లకుగాను) 31.26చ.గ.లు లేదా 26.12 చ.మీ.ల విభజించబడని స్థల భాగంతో (ఉమ్మడి ఏరియాలు & ఒక కార్‌పార్కింగ్ ఏరియాతోకలిపి) 950చ.అ.ల నిర్మితమైన ఏరియాతో సర్వే నెం.410లోని ప్లాట్ నెం.39&40 పై శ్రీ సాయి రెసిడెన్సీ యొక్క 2వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.202 మొత్తం మరియు సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:40' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు: ప్లాట్ నెం.41, పడమర: ప్లాట్ నెం.38. ఫ్లాట్ కోసం సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్, డక్ట్ & ఫ్లాట్ నెం.204, తూర్పు: ఎంట్రన్స్ మరియు 7' వెడల్పు కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై					
చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBSCDBA7, డి) IFSC Code: HDFC0004989.					
1) శ్రీమతి వరలక్ష్మి చిర్రోటి .....రుణగ్రహీత 2) మిస్టర్ తరుణ్ కుమార్ చిరోటి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం.60 టిపిఎస్, పుష్ప నగర్, గీతాంజలి కళాశాల సమీపంలో, చేర్యాల, హైదరాబాద్, తెలంగాణ-501301 LAN NO: AP/HDB/HYDB/A000000682	07.02.2024 & రూ.31,09,411/- (రూపాయలు ముప్పైఒకలక్షల తొమ్మిదివేల నాలుగువందల పదకొండు మాత్రమే)	14.05.2024 బాకీపడిన మొత్తం నాటికి రూ. 33,94,512/-	స్వాధీనతా 02/05/2024	రూ. 42,59,200/-	03.06.2024 1100గం.లు-1400గం.లు; ధరావత్తుకు చివరి తేది: 15.06.2024న సా.500గం.లు
			బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ధరావత్తు (ఇఎండి): రూ.4,25,920/-	ఇ-వేలం తేది/సమయం: 18.06.2024 1100గం.లు-1300గం.లు
స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ: చీర్యాల్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరిలోని "టిపిఎస్ పుష్పనగర్" ఫేజ్-1 యొక్క సర్వే నెం.299లోని (ప్లింత్ ఏరియా 2400.0చ.అ.లు ఆర్‌సిసి అనగా గ్రౌండ్ ఫ్లోర్‌లోని 800.0చ.అ.లు& మొదటి అంతస్తులోని 800.0చ.అ.లు & రెండవ అంతస్తులోని 800.0చ.అ.లతోకలిపి) 100.0చ.గ.లు లేదా 83.6చ.మీల విస్తీర్ణపు ప్లాట్ నెం.41 పార్ట్ (తూర్పువైపు)పై నివాసిత ఇండిపెండెంట్ ఇల్లుపైగల అసంపూర్తి నివాసిత ఇంటి మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.62, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.42, పడమర: ప్లాట్ నెం.41 భాగం (పశ్చిమ వైపు).					
చెల్లింపు విధానం: చెల్లింపులన్నింటిని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెంబరు: HHFLTDAPHDBHYDBA682, డి) IFSC Code: HDFC0004989.					

అన్‌లైన్ ఇ-వేలం అమ్మకం నియమ & నిబంధనలు: 1) ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే మరియు రికోర్స్ ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అట్టి అమ్మకం ఏలాంటి వ్యారంటీలు& ఇండెమినిటీలు లేకుండా నిర్వహించబడుతుంది. 2) ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా, విస్తీర్ణం& కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేనిలోపాలు, తప్పులకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం& కొలతలలో మార్పులుండవచ్చు. [illegible] https://bankauctions.in [illegible] info@bankauctions.in [illegible]

తేది: 16-05-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, [illegible], హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

నిరుద్యోగ పెనుభూతం..!

- యువత ఆశలు ఆవిరి
- విద్యార్హతకు తగిన ఉద్యోగాలే లేవు
- చిరుద్యోగాలతో కాలక్షేపం


వ్యవసాయం చేస్తూ కుటుంబాలను పోషిస్తున్న పీజీలు

దేశంలోని నిరుద్యోగ యువతలో మూడింట రెండు వంతుల మంది విద్యావంతులే. అయినప్పటికీ వారి అర్హతలకు తగిన ఉద్యోగాలు లభించడం లేదు. చదివిన చదువుకు, చేస్తున్న ఉద్యోగానికి సంబంధమే లేకుండా పోతోంది. జీవనోపాధి కోసం ఏదో ఒక ఉద్యోగం సంపాదించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. బతుకు బండి లాగడమే దుర్భరంగా మారింది.

మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా దభాడీ గ్రామానికి చెందిన 42 సంవత్సరాల శివనంద్ సావలే దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించారు. తండ్రి చనిపోయినా ఆ బాధను దిగమింగుకొని ఎమ్మెస్సీ, డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు. గ్రామంలో బాగా చదువుకున్నది ఆయనే. డిప్లొమా సర్టిఫికెట్‌తో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడుగా పనిచేయవచ్చు. కానీ ఆయనకు ఉద్యోగం రాలేదు. 13 సంవత్సరాల నుండి ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్నారు. ఇంత అనుభవం ఉన్నప్పటికీ నెలకు కేవలం రూ.7,500 రూపాయల జీతం మాత్రమే వస్తోంది. గ్రామంలో భూమి లేని వ్యవసాయ కార్మికుల సంపాదనతో పోలిస్తే ఇది తక్కువే. ఇది ఒక్క సావలే కథ మాత్రమే కాదు...దేశంలో అనేక మంది చిరుద్యోగులైన విద్యావంతుల కన్నీటి వ్యథ.

ఇది ప్రధాన సమస్య

న్యూఢిల్లీ : దేశంలో ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల సమరం జరుగుతోంది. ఇప్పటికే నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా నిరుద్యోగం ముందుకు వస్తోంది. ఓటర్లు ప్రధానంగా ఈ సమస్యను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారని ఎన్నికలకు ముందు లోక్‌నీతి-సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్) నిర్వహించిన సర్వేలో తేలింది.



పిల్లలకు ట్యూషన్ చెబుతూ...

రాలేగావ్‌కే చెందిన ఆరతి కున్‌కన్వర్ కూడా చిరుద్యోగే. ఉద్యోగం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే స్తోమత ఆమెకు లేదు. కుటుంబానికి ఏకైక జీవనాధారమైన తండ్రి గత ఏడాది మరణించారు. దీంతో ఆమె సోదరుడు డిగ్రీ చదువుకు స్వస్తి చెప్పి ఓ ఆటోమొబైల్ షోరూంలో పనికి వెళుతున్నాడు. అతనికి రూ.10 వేల జీతం వస్తోంది. ఆరతికి మాత్రం ఆ పట్టణంలో ఇప్పటి వరకూ పని దొరకలేదు. ఇప్పుడామె ఇరుగు పొరుగు పిల్లలకు ట్యూషన్ చెబుతోంది. ఒక్కో విద్యార్థి నెలకు రూ.200 రూపాయలు ఇస్తాడు.

అప్పుడు బీజేపీకి... ఇప్పుడు కాంగ్రెస్‌కు

రాలేగావ్ పట్టణానికి చెందిన సిధాంత్ మండే ఇంజినీరింగ్ చదివారు. సరైన ఉద్యోగం లభించకపోవడంతో ఓ భవన నిర్మాణ స్థలంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు నెలకు లభించే జీతం కేవలం రూ.12,000 మాత్రమే. సంపాదించిన డిగ్రీ తనకు తిండి పెట్టలేకపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకు తగిన ఉపాధి లభిస్తుందన్న ఆశతో 2014 ఎన్నికల్లో ఆయన ప్రధాని మోడీకి, బీజేపీకి మద్దతు ఇచ్చారు. దశాబ్ద కాలంలో దేశంలో 25 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తానంటూ మోడీ ఇచ్చిన హామీని విశ్వసించారు. ఆ ఆశలు ఆవిరవడంతో 2019లో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఇప్పుడూ అలాగే చేస్తానని చెప్పారు.

నిరుద్యోగుల్లో పెరుగుతున్న విద్యావంతులు

దేశంలో తక్కువ వేతనాలతో జీవితాలను వెళ్లదీస్తున్న సావలే వంటి చిరుద్యోగులు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారి విద్యకు ఏ మాత్రం గౌరవం లేకుండా పోతోంది. న్యూఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది మార్చిలో దేశంలో నిరుద్యోగ రేటు 7.6శాతంగా ఉంది. దేశంలోని నిరుద్యోగ యువతలో ఎక్కువ మంది కనీసం సెకండరీ విద్యను అభ్యసించిన వారేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ) నివేదిక తెలిపింది. 2000లో నిరుద్యోగ యువతలో కేవలం 35.2% మంది మాత్రమే విద్యావంతులు కాగా 2022 నాటికి అది 66శాతానికి పెరిగింది.

ప్రయివేటు ఉద్యోగాలకు వేలం

ఆరతి మాదిరిగానే దభాడీకి చెందిన చంద్రకాంత్ కూడా నిరుద్యోగే. బాటనీలో స్పెషలైజేషన్‌తో సైన్స్‌లో పీజీ చేశారు. ఎడ్యుకేషన్‌లో డిగ్రీ కూడా ఉంది. ఓ పాఠశాలలో ఉద్యోగం కోసం వెళితే డొనేషన్ ఇవ్వాలని షరతు పెట్టారు. ఆ స్తోమత లేక మరో పాఠశాలకు వెళ్లారు. అక్కడా అదే పరిస్థితి. ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు లంచాలు అడగడం ఇక్కడ సర్వసాధారణమేనని స్థానికులు తెలిపారు. ఓ రకంగా చెప్పాలంటే యాజమాన్యాలు ఉద్యోగాలను వేలం వేస్తున్నాయి. ఫిబ్రవరిలో మహారాష్ట్రలో 21,678 ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రకటన ఇస్తే 1,36,000 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో కేవలం 11 వేల పోస్టులు మాత్రమే భర్తీ చేశారు.

చిన్నా చితకా పనులు చేసిన చంద్రకాంత్ చివరికి ఉద్యోగానికి రాజీనామా చేసి, పొలంలో పత్తి, సోయాబీన్ పంటలు వేశారు. 'గ్రామంలోని రైతుల్లో బాగా చదువుకున్నది నేనే' అని ఆయన నవ్వుతూ చెప్పారు. అయితే ఆ నవ్వు వెనుక ఎంతో విషాదం దాగి ఉంది.

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, ఆ హామీని నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులు, చిరుద్యోగుల కలలు కల్లలయ్యాయి. వారంతా సార్వత్రిక ఎన్నికల్లో కమలదళానికి గట్టి గుణపాఠం చెబుతున్నారని వివిధ రాష్ట్రాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.



ఆడవాళ్ల కదలికపై ఎందుకంత ఆసక్తి..?

అమిత్‌షాపై ప్రియాంక మండిపాటు

న్యూఢిల్లీ : ఎన్నికల్లో మాత్రమే గాంధీ కుటుంబసభ్యులు అమేథి, రాయబరేలి నియోజకవర్గాల్లో పర్యటిస్తారంటూ కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాకం గాంధీ వాద్రా ఘాటుగా విమర్శించారు. ఆయన వాదన సత్యదూరమని అన్నారు. మహిళల కార్యకలాపాలపై అమిత్‌షా నిఘా వేయడం ఏమిటని నిలదీశారు. థాయ్‌లాండ్‌లో తాను పర్యటించిన సమాచారాన్ని ఆయన ఎలా సేకరించారని ప్రశ్నించారు.

తిప్పికొట్టిన ప్రియాంక..

హోం మంత్రి ఆరోపణల్లో నిజం ఏమాత్రం లేదని, మహిళల కార్యకలాపాలపై ఆయన నిఘా వేస్తుంటారని ఆరోపించారు. "ముఖ్యంగా మహిళలతో సహా ఎవరు ఏం చేస్తున్నారు? ఎప్పుడు, ఎక్కడ ఉన్నారు? అనే దానిపై ఆయన దృష్టి సారిస్తుంటారు. నేను కొద్ది రోజుల క్రితం నా కుమార్తెను చూసేందుకు థాయ్‌లాండ్ వెళ్లాను. ఎన్నికల మీటింగ్‌లో ఆయన (అమిత్‌షా) ఈ ప్రస్తావన చేశారు. అవును...నేను థాయ్‌లాండ్ వెళ్లాను. అయితే ఈ సమాచారం ఆయనకు ఎవరు ఇచ్చారో చెప్పగలరా? ఆయన దగ్గర సమాచారం ఉన్నప్పుడు అబద్ధాలు చెప్పాల్సిన పనేంటి?" అని ప్రియాంక నిలదీశారు.

కాంగ్రెస్ చాలా చేసింది

కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు పూర్తి చేసినట్టు ప్రియాంక తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గంగా బ్రిడ్జి, ఎయిమ్స్, నిఫ్ట్, ఎఫ్‌డీడీఐ, లక్నో నుంచి రాయబేరిలికి 4 లేన్ రింగ్ రోడ్డు, ఐదు నేషనల్ హైవేలు ఇచ్చిందన్నారు. మోటార్ డ్రైవింగ్ స్కూలు తాము ప్రారంభిస్తే వాళ్లు మూసేశారని చెప్పారు. స్పైస్ పార్క్, ఎయిమ్స్ ప్రారంభిస్తే దానిని కూడా వారు మూసివేయించారని చెప్పారు. 8 ఫ్లైఓవర్లు, కోవిడ్ మహమ్మారి సమయంలో ఎంపీలాడ్స్ ద్వారా సాయం, రైల్వే వాషింగ్ లైన్, రైల్వేస్టేషన్ల మాడిఫికేషన్, 10 రైల్వే అండర్‌పాస్, కేంద్ర నిధులతో రాయబేరి నుంచి డల్‌మవు వరకూ రోడ్డు నిర్మాణం వంటివి తాము చేపట్టామని చెప్పారు. రాబయరేలికి బీజేపీ ఏమి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, రాయబరేలిలో ఎన్నికల ప్రచారానికి ప్రియాంక గాంధీ సారథ్యం వహిస్తున్నారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలిలో పోలింగ్ జరుగనుంది.

అసత్యాల విషం

దేశం పురోగమిస్తోందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని వార్తా చానెల్స్ ఊదరగొడుతున్నాయని ప్రియాంక గాంధీ అన్నారు. సంతోషంగా ఉన్న రైతులను టీవీల్లో చూపిస్తున్నారు..కాంగ్రెస్ 70 ఏండ్లలో చేయలేని పనులను ప్రధాని మోడీ పదేండ్లలో చేసి చూపారని చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు.

ఈ టీవీ ఛానెల్స్ అన్నీ బిలియనీర్లకు చెందినవని, వీటిని ఈ పదేండ్లలో కాషాయ పాలకులు కొనేశారని ప్రియాంక దుయ్యబట్టారు. మీరు వాస్తవాలను ఎక్కడా చూడలేరని, సత్యం అనేది మన జీవితాలనే ప్రతిబింబిస్తుందని, మోడీ హయాంలో మీలో ఏ ఒక్కరూ పురోగతి సాధించలేదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.



ADR
Association for Democratic Reforms
myneta.info
National Election Watch

ఐదవ దశ పోలింగ్‌లో 23 శాతం మంది నేరచరితులే

క్రైం రికార్డ్స్, సంపన్నుల్లోనూ బీజేపీ అభ్యర్థులదే అగ్రస్థానం

- ముగ్గురు అత్యంత ధనవంతులు
- ఒక్కరు మినహా, అందరి వద్ద కోటి పైగా ఆస్తి

న్యూఢిల్లీ : సార్వత్రిక సమరంలో.. 20 న ఐదవ దశ పోలింగ్ నిర్వహించటానికి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.ఎన్నికల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. వీరు దాఖలు చేసిన నామినేషన్లలో ప్రస్తావించిన అంశాలతో అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. అభ్యర్థుల ఆస్తుల వివరాలతో పాటు నేర చరిత్ర, తీవ్రమైన నేరాలు కూడా ఉన్నాయి.

ఐదవ దశలో జమ్మూ కాశ్మీర్, బీహార్, లఢక్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఇరవై మూడు శాతం మంది (అంటే 159 మందిపై) క్రిమినల్ కేసులున్నట్టు అఫిడవిట్‌లో పొందుపర్చారు. 122 మంది (అంటే 18 శాతం మంది) అభ్యర్థులపై తీవ్ర నేరారోపణలు ఉన్నట్టు గుర్తించారు. గరిష్ఠంగా ఐదేండ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపింది. నాన్ బెయిలబుల్, సర్కారు ఆస్తులకు నష్టాన్ని కలిగించిన నేరచరితులు ఉన్నారు. తీవ్రమైన నేరాలలో దాడి, హత్య, కిడ్నాప్, లైంగికదాడికి సంబంధించిన కేసులూ ఉన్నాయి. అవినీతి నిరోధక చట్టం కింద నేరాలు, మహిళలపై నేరాలు కూడా ఇందులో ఉన్నాయి.

నేరాలిలా...

ఈ నివేదిక ప్రకారం, ఐదవ దశలో ముగ్గురు అభ్యర్థులు దోషులుగా నిర్ధారించిన కేసులున్నాయి. నలుగురు అభ్యర్థులు తమపై హత్య కేసులు నమోదైనట్టు తెలిపారు. 28 మంది అభ్యర్థులు హత్యాయత్నానికి సంబంధించిన కేసులను ప్రకటించగా, 10 మంది తమపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులున్నాయని పేర్కొన్నారు. మహిళలకు సంబంధించిన కేసులలో 29 మంది అభ్యర్థులు దోషులుగా ఉన్నట్టు తెలిపారు. ఒక అభ్యర్థిపై లైంగిక దాడికి సంబంధించిన కేసు ఉన్నట్టు అఫిడవిట్‌లో పొందుపరచటం విశేషం.

ప్రధాన పార్టీకి చెందిన వారి వివరాలు తీసుకుంటే.. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన పది మంది అభ్యర్థులలో ఐదుగురు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి చెందిన ఆరుగురిలో ముగ్గురు అభ్యర్థులు అసదుద్దీన్ ఒవైసీ నేతత్వంలోని మజ్లిస్ పార్టీకి చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 19 మంది, కాంగ్రెస్‌కు చెందిన 18 మందిలో ఎనిమిది మంది, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కు చెందిన ఏడుగురిలో ముగ్గురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఉద్దవ్ ఠాక్రేకు చెందిన శివసేనలో ఎనిమిది మందిలో ముగ్గురు, రాష్ట్రీయ జనతాదళ్‌కు చెందిన నలుగురిలో ఒకరు, బిజు జనతాదళ్(బీజేడీ)కు చెందిన ఐదుగురిలో ఒక అభ్యర్థిపై నేర చరిత్ర ఉన్నట్టు అఫిడవిట్‌లో తెలిపారు. ఈ నివేదిక మొత్తం 49 నియోజకవర్గాల్లోని ఇరవై ఆరింటిలో రెడ్ అలెర్ట్ ఉందని, ఈ ప్రాంతాల్లో ముగ్గురు కంటే ఎక్కువ మంది క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారని తెలిపింది.

33 శాతం మంది కోటీశ్వరులే..

695 మంది అభ్యర్థుల్లో 227 మంది అంటే 33 శాతం మందికి రూ.కోటి పైనే ఆస్తులు ఉన్నట్టు పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన 10 మంది అభ్యర్థులు, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేనలోని ఆరుగురు, రాష్ట్రీయ జనతాదళ్‌కు చెందిన నలుగురు, శరద్‌పవార్‌కు చెందిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులు కోటిపైనే ఆస్తులున్నట్టు వెల్లడించారు. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 36 మంది, ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన వర్గానికి చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల్లో ఏడుగురు, తణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఏడుగురు అభ్యర్థుల్లో ఆరుగురు, కాంగ్రెస్‌కు చెందిన 18 మంది అభ్యర్థుల్లో 15 మంది రూ. 1 కోటిపైనే ఆస్తులు ఉన్నట్టు ఆఫిడవిట్ దాఖలు చేశారు. బిజూ జనతాదళ్‌కు చెందిన ఐదుగురు అభ్యర్థుల్లో నలుగురు, మజ్లిస్‌కు చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులు కోటి రూపాయలకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారని విశ్లేషించారు.

అత్యంత సంపన్నులుగా ముగ్గురు

ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ అభ్యర్థి అనురాగ్ శర్మ రూ. 212 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు, మహారాష్ట్ర నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన నీలేష్ భగవాన్ సాంబరే రూ. 116 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు. ముంబై నార్త్ స్థానం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ రూ. 110 కోట్లకు పైగా ఆస్తులతో అత్యంత సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు.కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి పోటీ చేస్తున్న మహ్మద్ సుల్తాన్ గనై అత్యల్పంగా ప్రకటించిన ఆస్తులు రూ.67 మాత్రమే.

మోడీ హయాంలో ధరల మంట, నిరుద్యోగం, అవినీతి

పృథ్వీరాజ్ చవాన్



ముంబయి: ఎన్నికల ప్రచారంలో మోడీ అంతా తానై వ్యవహరిస్తూ పార్టీలో ప్రముఖ నేతలను సైతం పక్కనపెట్టారని మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ అన్నారు. తాము తొలుత బీజేపీ బలమైన పార్టీ అని, అధికారం, ధనబలం ఉన్న పార్టీగా భావించామని చవాన్ చెప్పుకొచ్చారు. మోడీ చరిష్మా ఆ పార్టీకి కలిసొస్తుందని అనుకున్నామని అన్నారు. అయితే మోడీ తానే సర్వస్వంగా నియంతత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ధరల పెరుగుదల, నిరుద్యోగం, మోడీ వ్యవహార శైలి, రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం, ఎన్నికల బాండ్లు, అవినీతి ప్రధాన పాత్ర పోషిస్తాయని చవాన్ వెల్లడించారు. ఎన్నికల బాండ్లతో ప్రధాని నగదురహిత అవినీతి వ్యవస్థను ప్రవేశపెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తూ, పలు పార్టీలను చీల్చుతూ మోడీ అనైతిక, రాజకీయ అవినీతికి తెరలేపారని ఆరోపించారు.

కాంగ్రెస్ హయాంలో వరుస బాంబు పేలుళ్లు : అమిత్ షా



న్యూఢిల్లీ: ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో పరిస్థితిని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా మార్చివేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. సోనియా-మన్మోహన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో బాంబు పేలుళ్లు జరిగాయని అమిత్ షా గుర్తుచేశారు. ఉగ్రదాడులు జరిగినా అప్పటి యూపీఏ ప్రభుత్వం దీటుగా బదులివ్వలేదని, తమ ఓటు బ్యాంక్ కోల్పోతామనే భయంతో మౌనంగా ఉందని ఆరోపించారు. తాము ఉగ్రవాదుల పట్ల కఠిన వైఖరితో వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి మెరుగైన ఫలితాలు సాధిస్తుందని, గతంలో వచ్చిన ఫలితాలు పునరావృతమవుతాయని అన్నారు. శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ పోటీకి దూరంగా ఉండటంపై ఆయన స్పందించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో బీజేపీ బలంగా లేదని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు. తమ పార్టీ బలోపేతమైన అనంతరం ఎన్నికల బరిలో నిలుస్తామని, ఆపై విజయం సాధిస్తామని అన్నారు.

అప్పుడు వద్దన్నారు.. ఇప్పుడు తెస్తున్నారు...

- అప్పులపై కాంగ్రెస్‌ది తప్పుడు ప్రచారం
- ఆ పార్టీది అడుగడుగునా నయవంచనే
- రైతులను పట్టించుకోని సర్కార్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానంపై నేతలతో సమీక్ష
- అక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఓ బ్లాక్‌మెయిలర్ అంటూ ఎద్దేవా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అసలు రుణాలే తీసుకోవద్దంటూ ఉచిత సలహాలిచ్చిన ఆ పార్టీ... ఇప్పుడు తన ఏలుబడిలో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తోందంటూ ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చెప్పేదొకటి, చేసేదొకటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నయవంచనే ఆ పార్టీ అసలు నైజమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో ఎఫ్ఆర్‌బీఎమ్ నిబంధనలకు లోబడి రూ.3.89 లక్షల కోట్ల అప్పులను చేస్తే... దాన్ని రూ.ఏడు లక్షల కోట్లంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక... అసలు అప్పులెందుకు చేస్తున్నారో ఆ పార్టీ నేతలు చెప్పాలంటూ ప్రశ్నించారు.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 27న ఉప ఎన్నిక నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఆయా జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. ధాన్యం కొనుగోళ్లు స్తంభించిపోవటంతో వారు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. కామారెడ్డిలో ఇటీవల కొందరు రైతులు రోడ్ల మీదికి వచ్చారని గుర్తు చేశారు. మార్కెట్ యార్డుల్లో హమాలీల కొరత కూడా ఉందని చెప్పారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలని కోరారు. ఎఫ్‌సీఐ ద్వారా తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వరికి బోనస్, రుణమాఫీ తదితర అంశాల్లో రైతులకు తమ పార్టీ మద్దతుగా ఉంటుందని తెలిపారు.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకూ నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే... అన్ని సార్లూ తమ పార్టీయే గెలిచిందని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు కూడా పట్టభద్రులు తమకే ఓటేస్తారంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆర్నెల్ల కాంగ్రెస్ పాలన, హామీల అమల్లో దాని వైఫల్యాలను గమనించాం కాబట్టి... ఆ పార్టీని నమ్మొద్దని గ్రాడ్యుయేట్లకు సూచించారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విషయాల్లో కాంగ్రెస్ తన మాటను నిలబెట్టుకోలేదని విమర్శించారు. టెట్ దరఖాస్తుల ఫీజును ఐదు రెట్లు పెంచిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కేవలం ఆర్నెల్లలోనే 30 వేల ఉద్యోగాలిచ్చామంటూ ప్రభుత్వం చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ సర్కార్‌కు ఆర్నెల్ల కాల పరిమితి పూర్తయింది... ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మరో ఆర్నెల్లలో రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఇది సాధ్యమేనా..? అని ప్రశ్నించారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థి... ఓ బ్లాక్‌మెయిలర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ను గెలిపిస్తే మరో నయీంను గెలిపించినట్టేనని విమర్శించారు. ఇప్పటికే ఒక బ్లాక్‌మెయిలర్ (రేవంత్)ను చూశాం, ఇప్పుడు టీవీ ఛానళ్లను అడ్డం పెట్టుకుని బెదిరించే మరో బ్లాక్‌మెయిలర్‌ను గెలిపిద్దామా..? అని వ్యాఖ్యానించారు. నారాయణఖేడ్‌లో టీచర్లపై పోలీసులు లాఠీఛార్జి చేయటాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ఖండించారు.

కాంగ్రెస్‌కు ఒక్క సీటే..

- ఎంపీ ఎన్నికల్లో సైలెంట్ ఓటింగ్..
- బీజేపీ గెలుపు కోసం కష్టపడ్డ రేవంత్
- పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఒకే ఒక్క లోక్‌సభ సీటుకు పరిమితం కాబోతోందనీ, అది కూడా నల్లగొండ నుంచే ఆ పార్టీకి అవకాశముందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో సైలెంట్ ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. బీజేపీ గెలుపు కోసం సీఎం రేవంత్ ఎంతో కష్టపడ్డారనీ, అందులో భాగంగానే పలు స్థానాల్లో కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థులను రంగంలోకి దించారని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాత్రికేయులతో కేటీఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆంధ్రాలో మళ్లీ జగనే అధికారంలోకి రాబోతున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. అక్కడి పోలింగ్ సరళితోపాటు నేతలతో తాను మాట్లాడినప్పుడు ఇదే విషయం తేలిందన్నారు. తెలంగాణకు సంబంధించి తాను చేయించిన సర్వేలన్నీ బీఆర్ఎస్‌కు సైలెంట్ ఓటింగ్ పడిందనే విషయాన్ని రుజువు చేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నిలబెట్టిన ఎంపీ అభ్యర్థులెవ్వరూ సరిగా లేరని చెప్పారు. నాగర్ కర్నూల్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, కరీంనగర్, ఖమ్మం, మెదక్, చేవెళ్ల లోక్‌సభ స్థానాల్లో తమ పార్టీ కచ్చితంగా గెలుస్తుందంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాద్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు, బీజేపీకి మధ్యే పోటీ జరిగిందని తెలిపారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత కాంగ్రెస్, బీజేపీ నేతలకు భయం పట్టుకుందని చెప్పారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ నేత వివేక్ ఇష్టానుసారంగా డబ్బులు వెదజల్లారని విమర్శించారు. తాను సిరిసిల్లలో వరసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాననీ, ఒక్కసారి కూడా ఓటర్లకు డబ్బు పంచలేదని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరైనా సిరిసిల్లకు వెళ్లి తెలుసుకోవచ్చని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ ఇప్పటి నుంచి బూతులు మాట్లాడబోరనే విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... 'అవునా...' అంటూ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.


సంపాదకీయం

బువ్వ భారం

సామాన్య ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఏమాత్రం తగ్గకపోగా, పైపైకే ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటిసారి. ఏప్రిల్ నెలలో దేశమంతా నెలకొన్న విపరీతమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల ప్రభావం దీనికి అదనంగా చేరనుంది. మే నెలలో కూడా ఇప్పటివరకు దాదాపుగా అదేరకమైన వాతావరణ పరిస్థితి కొనసాగుతుండటంతో గోధుమలతో పాటు, కూరగాయలు, పండ్లు, పాలు, పౌల్ట్రీ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. ఫలితంగా రానున్న రోజుల్లో ఆహార ద్రవ్యోల్బణం ఇంకా తీవ్రమవుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు మరింతగా పెరిగి సామాన్యులకు పెనుభారంగా మారతాయన్న అంచనాలు కలవరానికి గురిచేస్తున్నాయి.

వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుని సతమతమవుతుండగా, కనీస మద్దతు ధరల కోసం రైతాంగం ఏండ్ల తరబడి పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఉపాధి హామీ చట్టం ఊపిరి తీసేలా ఏడాదికేడాది కేంద్ర ప్రభుత్వం నిధులను దిగ్గోస్తోంది. ఫలితంగా గ్రామీణ భారతం గతంలో ఎన్నడూ లేని విధంగా ఉసూరుమంటోంది! మార్చి నెలతో పోలిస్తే తృణధాన్యాల ధరలు 8.63శాతం, పండ్లు 5.22, నూనెలు 9.43, మాంసం-చేపల ధరలు 8.17శాతం మేర పెరిగాయి. కూరగాయలు, వంటనూనెల ధరలు వరుసగా రెండు నెలల్లోనూ (మార్చి, ఏప్రిల్)27.8, 16.8 శాతం మేర పెరగడం సామాన్యుడి జేబుకి పడినచిల్లుకు నిదర్శనం.

నిజానికి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుండి ఆహారవస్తువుల ధరలు పైపైకే చూస్తున్నాయి. 2023వ సంవత్సరం నవంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం మొదటిసారి 8శాతం దాటింది. అప్పటి నుండి ఇంకా పైపైకే దూసుకుపోతోంది గానీ, కిందకి దిగే సూచనలే కనిపించడం లేదు. బీజేపీ సర్కార్ అనుసరించిన కార్పొరేట్ అనుకూల, పేదల వ్యతిరేక ఆర్థిక విధానాలే దీనికి కారణం. తాజా గణాంకాల ప్రకారం పట్టణ ప్రాంతంతో పోలిస్తే గ్రామీణ ప్రజలపై భారం మరింత ఎక్కువగా పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల ద్రవ్యోల్బణం ఇప్పటికీ ఐదు



శాతం కంటే ఎక్కువగా నమోదవుతోంది. ఏప్రిల్ నెల గణాంకాల్లో ఇది 5.43 శాతంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 4.11 శాతంగా నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఆహారధాన్యాల ధరలు 8.75 శాతం పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఈ పెరుగుదల 8.56 శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కొన్నేండ్లుగా గ్రామీణ ప్రాంతాలపై పెరుగుతున్న ఒత్తిడికి ఈ పరిస్థితే నిదర్శనం.

వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుని సతమతమవుతుండగా, కనీస మద్దతు ధరల కోసం రైతాంగం ఏండ్ల తరబడి పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఉపాధి హామీ చట్టం ఊపిరి తీసేలా ఏడాదికేడాది కేంద్ర ప్రభుత్వం నిధులను దిగ్గోస్తోంది. ఫలితంగా గ్రామీణ భారతం గతంలో ఎన్నడూ లేని విధంగా ఉసూరుమంటోంది! మార్చి నెలతో పోలిస్తే తృణధాన్యాల ధరలు 8.63శాతం, పండ్లు 5.22, నూనెలు 9.43, మాంసం-చేపల ధరలు 8.17శాతం మేర పెరిగాయి. కూరగాయలు, వంటనూనెల ధరలు వరుసగా రెండు నెలల్లోనూ (మార్చి, ఏప్రిల్)27.8, 16.8 శాతం మేర పెరగడం సామాన్యుడి జేబుకి పడినచిల్లుకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్, ధరల పర్యవేక్షణ విభాగం విడుదల చేసిన నివేదిక ప్రకారం గతేడాది మే నెలతో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో బియ్యం ధరలు సగటున 14.3శాతం పెరిగాయి. గోధుమల ధరలు 6.4శాతం ఎక్కువగా ఉన్నాయి. తృణధాన్యాల ధరలు సమీపకాలంలో తగ్గే అవకాశం లేదు. కూరగాయలు, నూనెల ధరలు రెండంకెల స్థాయిలో పెరుగుదలను కొనసాగిస్తాయి.

మరోవైపు హోల్‌సేల్ ధరల సూచి కూడా పైపైకే వెడుతోంది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 1.26 శాతానికి పెరిగింది. వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం 13 నెలల్లో ఇదే అత్యధికం. ఈ నివేదిక ప్రకారం ఉల్లిపాయలు, ఆలుగడ్డల ధరలు కూడా రానున్న రోజుల్లో మరింత పెరగనున్నాయి. కీలకమైన ఈ అంశాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి మోడీ ప్రభుత్వం తన పాలనా కాలమంతా ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. ఎన్నికల సమయంలో ఆ జిత్తులు పనిచేయలేదని, ప్రజలు తమ నిత్యజీవిత అనుభవం నుండే స్పందిస్తున్నారన్న సంకేతాలు దేశ వ్యాప్తంగా వస్తున్నాయి. కార్పొరేట్ అనుకూల విధానాల నుండి ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాల వైపు దేశాన్ని మళ్లించడమే ధరాఘాతానికి శాశ్వత పరిష్కారం.

మోసపోయింది ఇకచాలు...

మోసపోయింది చాలు...
మోసపోయింది ఇక చాలు..
ఇకనైనా నీకోసం ఓటెయ్..
నీ వారికోసం ఓటెయ్..
ఈ దేశం బాగుకోసం ఓటెయ్..
ప్రజల రక్షణకోసం ఓటెయ్..

ఉద్యోగాలు నింపేవాడికి ఓటెయ్..
ఉపాధి కల్పించేవాడికి ఓటెయ్...
ఆకలి తీర్చేవాడికి ఓటెయ్..
పేదరికం తగ్గించేవాడికి ఓటెయ్...
రైతులకు భరోసానిచ్చేవాడికి ఓటెయ్..
కార్మికులను కాపాడేవాడికి ఓటెయ్..

ఏం చేశారో, ఏం చేయబోతున్నారో
నిజాయితీగా చెప్పేవారికి ఓటెయ్...
అబద్ధాలతో అధికారాన్ని
నిలుపుకోవాలని
చూసేవాడిని ఓటుతో తోసెయ్..
అధికారం రాకపోయినా సరే
నిజాయితీగా
ప్రజల పక్షాన నిలబడేవారిని తెచ్చెయ్..

మతం పేరుతో దేవుడిని
బూచిగా చూపి
ఓట్లడిగేవాడిని కిందపడెయ్..
అభివృద్ధి మేనిఫెస్టో చూపినవాడిని
అందలమెక్కించెయ్..
ఆడపిల్లలను నగ్నంగా ఊరేగిస్తూ,
అత్యాచారాలు చేస్తున్నా..
దోషులను శిక్షించాల్సిందిపోయి,
రక్షణగా నిలుస్తున్నవాడిని ఓడించెయ్..
ఆడపిల్లలకు, మహిళలకు రక్షించి
ఆలంబన ఇచ్చేవారిని గెలిపించెయ్..

పౌరహక్కులు, స్వేచ్ఛ, సమానత్వం,
సౌభ్రాతృత్వాలను పెంపొందించే
రాజ్యాంగాన్ని భక్షించాలని చూస్తున్న
గుంటనక్కలను గుంజెయ్..
రాజ్యాంగ రక్షణకై కలబడతామని,
నిలబడతమనే ప్రజాహితులను
తీసుకొచ్చెయ్..


ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేస్తూ,
అధికార దుర్వినియోగం చేస్తూ,
కార్పోరేట్లకు లక్షలకోట్ల
రుణాలు మాఫీ చేస్తూ,
ప్రయివేటీకరణను
ప్రోత్సాహించేవాడిని దించెయ్..
ప్రభుత్వరంగ సంస్థలను కాపాడే
ప్రజాస్వామ్యవాదులను
కుర్చీ ఎక్కించెయ్..

సమయం లేదు..
మళ్లీ ఐదేండ్లదాక అవకాశం రాదు..
ఇకనైనా నీకోసం ఓటెయ్..
నీ వారి కోసం ఓటెయ్..
ఈ దేశం బాగుకోసం ఓటెయ్..
ప్రజల రక్షణకోసం ఓటెయ్..

మోసపోయింది చాలు...
మోసపోయింది ఇకచాలు..

- అవని

వ్యవసాయరంగంలో దేశం ఎటుపోతున్నది?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

ప్రపంచంలో 144 కోట్లతో జనాభాలో మొదటి స్థానంలో ఉన్న భారతదేశంలో 53 శాతం ప్రజలు నేటికీ వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. 1965లో ప్రారంభించబడి 1980తో ముగిసిన కాలానికి అమలు జరిగిన హరిత విప్లవం వల్ల దేశం దిగుమతుల నుండి వ్యవసాయ ఎగుమతులకు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుకున్నాం. 1991 నుండి సంస్కరణలను ప్రవేశపెట్టిన నాటి ప్రధాని పి.వి. నర్సింహారావు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలను ఉపసంహరింప జేశాడు. దీనికి తోడు 1995లో ఏర్పడిన "ప్రపంచ వాణిజ్య సంస్థ" ప్రపంచ దేశాల వ్యవసాయ రాయితీలపై ఆంక్షలు పెట్టింది. అయినప్పటికీ, జి-7 దేశాలు (అమెరికా, జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా) తమ దేశాలలో వ్యవసాయ రాయితీలిస్తూ భారత దేశంలో వ్యవసాయ రాయితీలివ్వకుండా అంతర్జాతీయంగా ఒత్తిడితెచ్చి మన స్వయం పోషకత్వ విధానానికి ఆటంకం కల్పించారు. ఫలితంగా ఎగుమతుల నుండి దిగుమతుల స్థాయికి దిగజారిపోయాం. 2023లో మన దిగుమతులు వంటనూనెలు, పప్పులు, పండ్లు, కూరగాయలు ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు పంచధార, పత్తి, మాంసం, పాలు, పాల ఉత్పత్తులు తదితర దిగుమతులు 72 శాతానికి పెరిగాయి. ఒక వంటనూనెల దిగుమతులు 5 శాతం నుండి 9 శాతానికి పెరిగాయి.

"గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇన్సియేట్యూవ్" నివేదిక ప్రకారం భారత దేశం దిగుమతి సుంకాలు తగ్గించాలని, దిగుమతులకు స్వేచ్ఛాయుత వాతావ రణం కల్పించాలని చెప్పింది. ఒకవైపున బియ్యం ఎగుమతులు చేస్తునప్పటికీ, మరో వైపున బియ్యం ఉప ఉత్పత్తులు కూడా దిగుమతులు అవుతున్నాయి. వీటిపై సుంకాలు తగ్గించాలని అంతర్జాతీయ సమాజం మన పాలకులపై ఒత్తిడి తెస్తున్నది. 2017-18లో 10.8 బిలియన్ డాలర్ల నూనెల దిగుమతులు, 2023-24 నాటికి 20.8 బిలియన్ డాలర్లకు (బిలియన్ క్ష 100 కోట్ల డాలర్లు), పెరిగింది. దిగుమతుల పెరుగుదల వల్ల స్థానిక ఉత్పత్తులు తగ్గడం, దీనికితోడు బలహీన మైన వర్షభావ పరిస్థితులు ఏర్పడడంతో వ్యవసాయో త్పత్తులు, ఉత్పాదకతపై ప్రభావం చూపింది. సంస్కరణల పేరుతో అంతకు ముందు దేశంలో ఉన్న వ్యవసాయ పరిశోధనలను తగ్గించివేసి కార్పోరేట్ సంస్థల నుండి వ్యవసాయ పరిశోధన ఫలితాలను దిగుమతులు చేసుకుంటున్నాం. నేడు దేశంలో మ్యాన్‌శాంటో, బేయర్, డూపాయింట్, కార్గిల్, సిన్‌జెంట కంపెనీలు విత్తన రంగంపై 80 శాతం హక్కును సాధించాయి. దేశీయ పరిశోధనలు పూర్తిగా తగ్గిపోయాయి. హరిత విప్లవ కాలంలో 36 డిగ్రీల వేడి ఉన్నప్పుడు ఉత్పత్తి చేసిన విత్తనాలు నేడు 46 డిగ్రీల వేడి వాతావరణంలో ఉత్పాదకత తగ్గిపోతున్నది. అందువల్ల అనివార్యంగా దిగుమతులపై ఆధారపడాల్సి వస్తున్నది.



2015 నుండి బీజేపీ ప్రభుత్వం శాంతకుమార్ కమిషన్ సూచనలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థలను ఎత్తివేయడానికి ఇచ్చిన సలహాలను పాటిస్తున్నది. ఎరువుల సబ్సిడీని తగ్గించి వేశారు. గత సంవత్సరం రూ2.28 లక్షల కోట్లు ఉండగా, 2024-25 సంవత్సరానికి రూ1.79 లక్షల కోట్లకు తగ్గించారు. వ్యవసాయ రుణాలను బ్యాంకు డిపాజిట్‌లలో 40 శాతం ఇవ్వాలని ఆర్‌బిఐ ఆదేశాలు ఉన్నప్పటికీ 20 శాతం కూడా బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. ఇందులో పంట రుణాలు 18 శాతం ఇవ్వాలి. కానీ, 11 శాతం మాత్రమే ఇస్తున్నారు. పంటలబీమా, మద్దతు ధరల నిర్ణయం, మార్కెట్‌లలో మద్దతు ధరల అమలు, రుణాల వడ్డీ తగ్గింపు, తదితర అంశాలలో అమెరికా, చైనాతో పోల్చినప్పుడు మన దేశంలో 35 శాతానికి మించి ఇవ్వడం లేదు.

ప్రపంచంలో 43 కోట్ల ఎకరాల సాగు విస్తీర్ణంతో దేశం మొదటి స్థానంలో ఉండగా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 33 కోట్ల టన్నులతో మూడోస్థానంలో ఉన్నాం. సాగు విస్తీర్ణం 33 కోట్ల ఎకరాలతో 3వ స్థానంలో ఉన్న చైనా 80 కోట్ల టన్నులు ఉత్పత్తి చేస్తూ మొదటి స్థానంలో ఉంది. 36 కోట్ల ఎకరాలతో రెండోస్థానంలో ఉన్న అమెరికా 60 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో 3వ స్థానంలో ఉంది. ఇప్పటికీ చైనా 120 దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తున్నది. కానీ, మన దేశానికి అమెరికా నుండి సోయా ఉత్పత్తి దిగుమతులు వస్తున్నాయి.

దేశం పప్పు ధాన్యాల దిగుమతిని 2023లో 44 శాతానికి మించింది. 2.7 బిలియన్ డాలర్ల విలువగల పప్పులు దిగుమతి చేసుకుంటున్నాం. ఇందులో మసూర్ 1.3 బిలియన్ డాలర్లు, కందిపప్పు 766 మిలియన్ డాలర్లు, పెసర్లు 536 మిలియన్ డాలర్లు, కిడ్నీ బీమ్స్ 120 మిలియన్ డాలర్లు మరియు కాబోలు శనగలు 76 మిలియన్ డాలర్లు దిగుమతి చేసుకుంటున్నాం. 31 మార్చి 2024 నాటికి 46.50 లక్షల టన్నుల పప్పులు దిగుమతి చేసుకుంటున్నాం.

2022-23 సంవత్సరం వివరాలు (కోట్ల టన్నులలో)		
సరుకు	ఉత్పత్తి	వినియోగం
బియ్యం	13.08	11.00
గోధుమ	11.23	10.40
చిరుధాన్యాలు	5.27	2.08
పప్పు ధాన్యాలు	2.78	3.30
వంటనూనెలు	1.00	2.40
కూరగాయలు	20.49	30.00
పండ్లు	10.73	18.00

చేపల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ 17,35,286 టన్నులు దిగుమతి చేసుకున్నాం. మాంసం, పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ వాటిని కూడా దిగుమతులు చేసుకుంటున్నాం. పండ్లు, కూరగాయలు 50 వేల కోట్ల విలువగల పంటలు దిగుమతి చేసుకుంటున్నాం. దేశంలో 9 కోట్ల ఎకరాలు ప్రభుత్వ విధానాల ఫలితంగా బీళ్లుగా మారాయి. 6.35 కోట్ల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలను రెట్టింపు చేయడానికి తగ్గిన విధానాల రూపకల్పన లేదు. అత్యంత చిన్న దేశాలైన ఇండోనేషియా, ప్రపంచంలో వంట నూనెల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలోని పాం ఆయిల్ తోటల్లో 90 శాతం చెట్లు ఇండోనేషియా, మలేషియాలోనే ఉన్నాయి. ఫిలిఫైన్స్, నైజీరియా, రష్యా, చైనా లాంటి దేశాలలో మిగులు ఉత్పత్తులు సాగించి ఎగుమతులు చేస్తున్నారు. నైజీరియా నుండి కో-కో బీన్స్ 3,44,644 టన్నులు ఏటా ఎగుమతులు జరుగుతున్నాయి.

రాయితీల కోత

2015 నుండి బీజేపీ ప్రభుత్వం శాంతకుమార్ కమిషన్ సూచనలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థలను ఎత్తి వేయడానికి ఇచ్చిన సలహాలను పాటిస్తున్నది. ఎరువుల సబ్సిడీని తగ్గించి వేశారు. గత సంవత్సరం రూ2.28 లక్షల కోట్లు ఉండగా, 2024-25 సంవత్సరానికి రూ1.79 లక్షల కోట్లకు తగ్గించారు. వ్యవసాయ రుణాలను బ్యాంకు డిపాజిట్‌లలో 40 శాతం ఇవ్వాలని ఆర్‌బిఐ ఆదేశాలు ఉన్నప్పటికీ 20 శాతం కూడా బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. ఇందులో పంట రుణాలు 18 శాతం ఇవ్వాలి. కానీ, 11 శాతం మాత్రమే ఇస్తున్నారు. పంటల బీమా, మద్దతు ధరల నిర్ణయం, మార్కెట్‌లలో మద్దతు ధరల అమలు, రుణాల వడ్డీ తగ్గింపు, తదితర అంశాలలో అమెరికా, చైనాతో పోల్చినప్పుడు మన దేశంలో 35 శాతానికి మించి ఇవ్వడం లేదు. 4 శాతం పంట రుణాల వడ్డీమాఫీ పథకానికి కేటాయించిన రూ.19,500 కోట్లలో ధనిక రైతులకే 60 శాతం వెళ్తుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏటా 13 రాష్ట్రాలలో 10 కోట్ల ఎకరాల పంటలకు నష్టం వాటిల్లిన కేంద్రం నుండి ఎలాంటి పరిహారం లేదు. 15వ ఆర్థిక సంఘం (2021-26) ప్రకృతి వైపరీత్యాల పరిహారం కింద రూ.1,22,601 కోట్లు కేటాయించగా అందులో రాష్ట్రాలు రూ.37,557 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించాలి. వాస్తవంగా జరుగుతున్న నష్టం ఇంతకు మూడింతలు ఉంటుంది.

కేంద్ర ప్రభుత్వ క్రమంగా వ్యవసాయ బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నది. 2024-25 సంవత్సరానికి రూ1.17 లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రధాని మోడీ రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తానన్న వాగ్దానం అమలు కాలేదు. వీటన్నింటి ఫలితంగా పెట్టిన పెట్టుబడిరాక ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో ఏటా 13 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినప్పటికీ మరో ఆదాయ ఆధారం లేక వ్యవసాయాన్ని అంటిపెట్టుకొని ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయంలో యాంత్రీకరణ తెచ్చి మానవ శ్రమను తగ్గించి వేశారు. అందరికీ విద్య, నైపుణ్యత కల్పించి పారిశ్రామిక సేవా రంగాలలో ఉద్యోగాలు కల్పించారు. మన దేశంలో ఇప్పటికీ 53 శాతం మంది ఆధారపడి ఉండడానికి నిరక్ష్యరాస్యతే కారణం. అమెరికాలో 1.2 శాతం, ఇంగ్లాండ్‌లో 0.2 శాతం మాత్రమే వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అయినప్పటికీ ఈ దేశాలలో వ్యవసాయ బడ్జెట్ 7-8 శాతం కేటాయిస్తున్నారు. మన దేశంలో 3.4 శాతానికి ఎన్నడూ మించలేదు. పైగా, 14.57 కోట్ల మంది రైతులున్న వ్యవసాయరంగానికి ప్రత్యామ్నాయం చూపకుండా వీరిని తొలగించి కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయం, మార్కెట్, ఎరువులు, హస్తగతం చేయడానికి దశాబ్దా కాలంగా బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రైతుల సుదీర్ఘ పోరాటం వల్ల వారి చట్టాలను బహిరంగంగా ఉపసంహరించు కున్నప్పటికీ అంతర్లీనంగా ఆ విధానాలను అమలు చేస్తూనే ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ క్రమంగా వ్యవసాయ బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నది. 2024-25 సంవత్సరానికి రూ1.17 లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రధాని మోడీ రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తానన్న వాగ్దానం అమలు కాలేదు. వీటన్నింటి ఫలితంగా పెట్టిన పెట్టుబడిరాక ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో ఏటా 13 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినప్పటికీ మరో ఆదాయ ఆధారం లేక వ్యవసాయాన్ని అంటిపెట్టుకొని ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయంలో యాంత్రీకరణ తెచ్చి మానవ శ్రమను తగ్గించి వేశారు. అందరికీ విద్య, నైపుణ్యత కల్పించి పారిశ్రామిక సేవా రంగాలలో ఉద్యోగాలు కల్పించారు. మన దేశంలో ఇప్పటికీ 53 శాతం మంది ఆధారపడి ఉండడానికి నిరక్ష్యరాస్యతే కారణం.

నేడు వ్యవసాయరంగంలో భారత దేశం అతి చిన్న దేశాల స్థాయిలో కూడా నిలబడలేకపోతున్నది. స్విట్జర్‌లాండ్ లాంటి దేశాల నుండి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారు. దిగుమతుల వల్ల ఏటా రూ.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వృద్ధా అవుతున్నది. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి వ్యవసాయ ప్రణాళికలు లేవు. రైతుల ఇష్ట-ఇష్టాలపై ఆధారపడి వ్యవసాయం సాగుతున్నది. ప్రతి దేశంలో వ్యవసాయ ప్రణాళికను అమలు చేయడం ద్వారా అక్కడ అభివృద్ధి సాధ్యమవుతున్నది. ప్రస్తుత విధానాలు మరికొంత కాలం కొనసాగితే దేశంలో ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి కూడా దెబ్బతిని, చివరికి అన్ని ఉత్పత్తుల దిగుమతులపై ఆధారపడాల్సిన ప్రమాదం వస్తున్నది.

దేశ మౌలిక వసతులను సద్వినియోగం చేయడం ద్వారా చైనా తరహాలో అనేక దేశాలకు మన వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసే అవకాశాన్ని పెంచుకోవడానికి వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి. వ్యవసాయానికి పరిశ్రమలను, సేవా రంగాన్ని అనుబంధం చేయడం ద్వారా ఉత్పత్తులు పెంచాలి. రైతులందరికీ విద్య, నైపుణ్యం కల్పించి వారి ఆదాయాన్ని పెంచే ఏర్పాటు చేయాలి. ఇది సాధించాలంటే రైతులు ఐక్య పోరాటాలు చేయడం తప్ప మరో మార్గం లేదు.

(మే 8 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

బాధ్యతల్లో విఫలమైన ఇ.సి

లోక్‌సభ ఎన్నికల మూడో దశ పోలింగ్ మే ఏడవ తేదీన పూర్తవడంతో సగం లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగినట్టయింది. స్వేచ్ఛగా న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో, పర్యవేక్షించడంలో ఎన్నికల సంఘం (ఇ.సి) ఏ మేరకు పని చేయగలిగిందని అంచనా వేసేందుకు ఒక అవకాశం లభించినట్టయింది. అందుకు అవసరమైన అనుభవం సమకూరింది. ఈ విధమైన మదింపు వేసినప్పుడు ఇవ్వగలిగే తీర్పు ఒక్కటే. ఎన్నికల సంఘం దారుణంగా విఫలమైంది. ఎన్నికల షెడ్యూలు ప్రకటనకు కేవలం మూడు రోజుల ముందు నియమితులైన ఇద్దరు కమిషనర్లను కలిగిన ఎన్నికల సంఘం పని గురించి వ్యక్తమైన భయాలన్నీ నిజమైనాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసిసి అమలు చేయడమనే ప్రాథమిక బాధ్యతను) కూడా ఇ.సి నిర్వహించలేదు. అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కలిగించలేకపోయింది. మార్చి 16న ఎన్నికల ప్రక్రియ ప్రకటించిన నాటి నుంచి ఎంసిసిని అమలు పర్చగలిగామని ఇసి ఆత్మసంతృప్తితో కూడిన ప్రకటన చేసింది. కానీ వాస్తవానికి ఈ కాలంలో ఇసి తన బాధ్యతల నుంచి కాడి పారేసింది. మొదటి విషయం ప్రతిపక్షాలతో రాజ్యప్రేరిత నిర్బంధం సాగుతుంటే ఇ.సి నిశ్శబ్ద ప్రేక్షక పాత్రకే పరిమితమైంది. ఎన్నికల ప్రకటన, కోడ్ అమలులోకి వచ్చిన అయిదు రోజుల తర్వాత మార్చి 21న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు జరిగింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులపై ఎలాంటి బలప్రయోగ చర్యలకు పాల్పడవద్దని ఇ.సి అన్ని కేంద్ర ఏజన్సీలకు సూచన చేసి వుండవలసింది. కానీ అలా జరగలేదు. అలాగే ఆదాయ పన్ను శాఖ తొలుత కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు స్తంభింపచేసింది. ఆ తర్వాత త్రిసూర్ జిల్లా సీపీఐ(ఎం) బ్యాంకు ఖాతాను కూడా స్తంభింపచేసింది. ఇది ఎన్నికల తరుణంలో సంబంధిత పార్టీలకు నిధులు లేకుండా బిగించేందుకు ఉద్దేశించిన చర్య మాత్రమే.

విద్వేష ప్రచారాలకు యథేచ్ఛ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పచ్చి మతతత్వ ధోరణిలో చేసిన ప్రసంగాలపై చర్య తీసుకోవడానికి ఇ.సి నిరాకరించింది. ఎంసిసి అమలులో లొసుగులకు ఇంతకన్నా బలమైన నిదర్శనం అక్కరలేదు. ప్రతిపక్షాలు రామచంద్ర మూర్తికి వ్యతిరేకంగా వున్నాయని, అవమానించేవిగా వున్నాయని ఆయన ఆరోపించారు. రామ మందిరంపై విద్వేషం పెంచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఏప్రిల్ ఆరున అజ్మీర్‌లోనూ, 9న ఫలిబిత్‌లోనూ మోడీ చేసిన ప్రసంగాలపై సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత దశలో ముస్లింలను భూతాల్లా చిత్రిస్తూ ఏప్రిల్ 21న బాన్స్‌వారాలో మూఢత్వ ప్రసంగం చేశారు. దీనిపైనా ఆందోళన చెందిన పౌరులు, వివిధ పార్టీలు ఫిర్యాదులు చేశాయి. ఈ విధంగా ప్రసంగించిన వారిపై చర్య తీసుకునేందుకు ఇ.సి సిద్ధం కాలేదు. అందుకు మారుగా బీజేపీ అధ్యక్షుడైన జె.పి నడ్డాకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాలు గడిచిపోయినా ఇప్పటివరకూ బీజేపీ అధ్యక్షుడి



నుంచి కూడా ఎలాంటి స్పందన రాలేదు. కేవలం మరింత గడువు కావాలని మాత్రమే ఆయన కోరారు. మరోవైపున మోడీ మతపరమైన ఇతివృత్తాలతో నిరంతరాయంగా రెచ్చిపోతున్నారు. ప్రతి పక్షాలపై ఉద్రేకాలు రెచ్చగొట్టే ప్రసంగాల పరంపరగా సాగిస్తున్నారు. తాజా ఉదాహరణ చెప్పాలంటే కర్నాటక బీజేపీ అధ్యక్షుడు ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వీడియోలు ఎక్స్ ప్లాట్‌ఫాంలో పోస్టు చేశారు. దానిపై ఫిర్యాదులు వచ్చాక ఎన్నికల కమిషన్ ఎక్స్‌ప్లాట్‌ఫాంను ఆ వీడియోలు తొలగించాలని ఆదేశించింది. అయితే కర్నాటక ఎన్నికల చివరి దశ పూర్తయిన తర్వాత గాని ఆ మేరకు ఆదేశాలు జారీ కాలేదు. ఇప్పటికీ వాటిని తొలగించిందీ లేదు. వ్యక్తిగతంగా అభ్యర్థులపై దాడులు, తప్పుడు ఆరోపణలు వంటి వాటి విషయంలో మాత్రం ఎన్నికల కమిషన్ వెంటనే చర్య తీసుకుంటున్నట్టు కనిపిస్తుంది. కానీ విద్వేష ప్రసంగాలు, మత విభజనను పెంచేందుకోసం సాగుతున్న హిందూత్వ ప్రచారాల విషయంలో మాత్రం ఎలాంటి చర్య తీసుకోవాలనుకోవడం లేదనిపిస్తుంది.

సమర్థత, సాంకేతికత మాయం

కమిషన్ సమర్థతలోనూ సాంకేతిక పాటవంలోనూ క్షీణత కొట్లవచ్చినట్టు కనిపిస్తుంది. ఒక దశాబ్దం కిందటి వరకూ ఎన్నికల కమిషన్ పోలింగ్ నిర్వహణలోనూ యంత్రాంగ సంబంధమైన చర్యలలోనూ చక్కగా పని చేసిన దాఖలాలున్నాయి. అలాగే గణాంకాలు కూడా వెంటవెంటనే కూర్పు జరిగేది. కాని గత కొన్ని సంవత్సరాలలోనూ నికరమైన ఈ గత ప్రతిష్ఠ హరించుకుపోతున్నది. 2019 ఎన్నికల తర్వాత పోలింగుకు సంబంధించి రాష్ట్రాల వారీగానూ దేశ

తాజా ఉదాహరణ చెప్పాలంటే కర్నాటక బీజేపీ అధ్యక్షుడు ముస్లింలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వీడియోలు ఎక్స్ ప్లాట్‌ఫాంలో పోస్టు చేశారు. దానిపై ఫిర్యాదులు వచ్చాక ఎన్నికల కమిషన్ ఎక్స్‌ప్లాట్‌ఫాంను ఆ వీడియోలు తొలగించాలని ఆదేశించింది. అయితే కర్నాటక ఎన్నికల చివరి దశ పూర్తయిన తర్వాత గాని ఆ మేరకు ఆదేశాలు జారీ కాలేదు. ఇప్పటికీ వాటిని తొలగించిందీ లేదు. వ్యక్తిగతంగా అభ్యర్థులపై దాడులు, తప్పుడు ఆరోపణలు వంటి వాటి విషయంలో మాత్రం ఎన్నికల కమిషన్ వెంటనే చర్య తీసుకుంటున్నట్టు కనిపిస్తుంది. కానీ విద్వేష ప్రసంగాలు, మత విభజనను పెంచేందుకోసం సాగుతున్న హిందూత్వ ప్రచారాల విషయంలో మాత్రం ఎలాంటి చర్య తీసుకోవాలనుకోవడం లేదనిపిస్తుంది.

వ్యాపితంగానూ కచ్చితమైన తుది గణాంకాల ప్రకటనకు రెండేండ్లు పట్టింది. ఇప్పుడు కూడా పోలింగ్ మొదటి దశ పోలింగ్ తుది గణాంకాల ప్రకటన రెండవ దశ తర్వాత నాలుగు రోజులకు గాని జరగలేదు. రెండవ దశ పోలింగ్ శాతం తుది వివరాలు కూడా నాలుగు రోజులు ఆలస్యంగా ప్రకటితమైనాయి. దాదాపు ఆరు శాతం పెరుగుదల ఉన్నట్టు వెల్లడించారు. అసాధారణమైన ఈ పెరుగుదలకు కారణమేంటో ఎన్నికల సంఘం వివరణ కూడా ఇచ్చింది లేదు. పైగా నియోజకవర్గాలలో గాని అఖిల భారత స్థాయిలో గాని పోలైన ఓట్ల సంఖ్య ఎంతో చెప్పలేదు. ఈ సంఖ్యలు కచ్చితంగా ఎన్నికల కమిషన్‌కు అందుబాటులో వుండి వుండాలి. అవి వుంటేనే శాతం లెక్కకట్టడం సాధ్యపడుతుంది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే ఈ సంఖ్యలతో సరిపోల్చవలసి వుంటుంది. ఈ డేటా ఇవ్వలేకపోవడానికి ఎలాంటి కారణాన్ని కమిషన్ వివరణ ఇవ్వడం లేదు

సుప్రీంకోర్టు చేయాల్సింది

అధికార వర్గం లేదా పాలక పార్టీ ఒత్తిళ్లను తట్టుకోలేని, దుర్బలమైన ఎన్నికల కమిషన్ 'ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ, నిర్దేశం, నియంత్రణ' అనే తన తన రాజ్యాంగ బాధ్యతలను ఎన్నటికీ నిర్వహించజాలదు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమిషనర్‌గా పని చేసిన అశోక్ లావాసా విషయంలో జరిగినదాని నీడలు ప్రస్తుత కమిషనర్లను వెంటాడుతుండాలి. ఇ.సి అనేది న్యాయమైన స్వేచ్ఛాయుత ఎన్నికలకు భద్రత కల్పించాల్సిన ఒక బృహత్తర కీలక వ్యవస్థ. ఈ ఎన్నికల తర్వాతనైనా కమిషన్ స్వతంత్రతను, సమగ్రతను పునరుద్ధరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసి వుంటుంది. మోడీ ప్రభుత్వం 2023లో తెచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని సవరించడం ఆ దిశలో తొలి అడుగవాలి. ఇందుకు ఒక భిన్న ప్రక్రియ అవసరమని సూచించిన సుప్రీంకోర్టు ఈ విషయంలో కాలూని ఆ పని జరిగేలా చూడాల్సి వుంటుంది.



అంగన్‌వాడీ టీచర్ హత్య

- మెడకు స్కార్ఫ్ చుట్టి..హత్య
- మెడలోని నాలుగు తులాల బంగారం, సెల్‌ఫోన్ చోరీ
- ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో కలకలం

నవతెలంగాణ -తాడ్వాయి

అంగన్‌వాడీ టీచర్ హత్యకు గురైన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్-3లో రడం సుజాత(50) అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం ఆమె విధులు పూర్తిచేసుకొని తన స్వగ్రామమైన ఏటూర్‌నాగారం మండలం చిన్న బోయినపల్లికి బయలుదేరింది. ఆ సమయానికి ఆర్టీసీ బస్సు వెళ్లిపోవడంతో వేరే వాహనాల ద్వారా బయలుదేరినట్టు తెలుస్తోంది. కాగా, బుధవారం ఉదయం నాంపల్లి అడవిలో నీళ్ల వొర్రే దగ్గరున్న పెద్దగుట్ట సమీపాన రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో ఆమె విగతజీవిగా పడి ఉంది. అటువైపు వెళ్లిన తునికాకు కూలీలు సుజాత మృతదేహం కనిపించడంతో స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి మెడకు స్కార్ఫ్ చుట్టి ఉరేసినట్టు, తల వెనుక భాగాన తీవ్రంగా గాయపరిచినట్టు గుర్తించారు. సుజాతకు చెందిన నాలుగు తులాల బంగారం, సెల్‌ఫోన్‌ను దుండగులు చోరీ చేయగా వివరాలు సేకరించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా కాటాపురంలో సుమారు 30 సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందింది. కాగా, ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె స్వగ్రామమైన చిన్నమైనపెల్లి, విధులు నిర్వహిస్తున్న కాటాపూర్ శోక సంద్రంగా మారింది.

కాగా, హత్యకు పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులతో పాటు కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె సరోజన, కె సమ్మక్క, ఆశా యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబానికి సంతాపం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో హంతకులపై చర్యలు తీసుకోకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో పసికందు మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బాధితుల ఆరోపణ



నవతెలంగాణ-హాయత్ నగర్

హైదరాబాద్ వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన పసికందు మృతిచెందాడు. అయితే, వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాధితులు ఆరోపించారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాకు చెందిన శిరీష పురిటి నొప్పులతో బాధపడుతూ మంగళవారం రాత్రి వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరారు. ఆ సమయంలో విధుల్లో వైద్యురాలు మాధవీలత ఆమెకు ఆపరేషన్ చేసి మగ బిడ్డను బయటకు తీశారు. కాగా శస్త్ర చికిత్స సమయంలో శిశువు బొడ్డు పేగు బయటకు రావడంతో మొదటగా దాన్ని కత్తిరించడం వల్ల పసికందు మృతిచెందాడు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని బాధిత కుటుంబసభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం వైద్యులు సర్ది చెప్పడంతో వారు ఆందోళన విరమించి వెళ్లిపోయారు. ఈ ఘటనపై ఆస్పత్రి సూపరింటెండెంట్ హరిప్రియను వివరణ కోరగా.. అప్పుడే పుట్టిన బిడ్డల్లో కొందరికి అరుదుగా బొడ్డు బయటకు వస్తుంటుందని తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై బీజేపీ దృష్టి

ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికపై బీజేపీ దృష్టి సారించింది. ఎన్నిక తేదీ దగ్గర పడుతుండటంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఇన్‌చార్జులను నియమించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిగా రాంచందర్‌రావు ఉండనున్నారు. ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జులుగా ఎమ్మెల్యేలు కె.వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, ఉమ్మడి నల్లగొండ ఇన్‌చార్జులుగా ఎంపీ నేతకాని వెంకటేశ్, ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి, ఉమ్మడిఖమ్మం జిల్లా ఇన్‌చార్జులుగా మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మారావు, మాజీ ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి నియమితులయ్యారు. కో-ఆర్డినేటర్‌గా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, కో కో-ఆర్డినేటర్లుగా రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, తూటుపల్లి రవికుమార్ వ్యవహరించనున్నారు. ఈ ఆశించి భంగపడిన నల్లగొండ జిల్లాకు చెందిన రాష్ట్ర కీలక నేతలు ప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పేర్లు ఆ జాబితాలో లేకపోవడం చర్చనీయాంశం అవుతున్నది.

పుర్కాయస్థ విడుదలను స్వాగతిస్తున్నాం

తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

న్యూస్‌క్లిక్ ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ జైలు నుంచి విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలంగాణ రైతు సంఘం పేర్కొంది. ఈమేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన్ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం చట్ట విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఏడు నెలల క్రితం ఢిల్లీ పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఆయన అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని ఆయన లాయర్‌కు తెలపకుండా నేరుగా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం పట్ల కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసిందని తెలిపారు. చారిత్రాత్మక రైతు ఉద్యమ సమయంలో ఆయనపై కేంద్ర ప్రభుత్వం అనేక అభియోగాలు మోపిందని పేర్కొన్నారు. రైతుల పక్షాన న్యూస్‌క్లిక్ ప్రశంసనీయమైన, సాహసోపేతమైన పాత్రను పోషించిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు నిస్సందేహంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశలో ఉన్నాయని తెలిపారు. న్యూస్‌క్లిక్‌పై ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన 7,400 ఛార్జ్‌షీట్‌కు వ్యతిరేకంగా ప్రబీర్ తన న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తున్న ఆయనకు తమ సంఘం పుర్కాయస్థకు అండగా ఉంటుందని తెలిపారు. స్వతంత్ర మీడియాను అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులపై ఆయన విజయం సాధిస్తారనే నమ్మకం తమకు ఉందని వారు తెలిపారు.

ఏపీలో అదే ఉద్రిక్తత

- నివురుగప్పిన నిప్పులా పలు ప్రాంతాలు
- పల్నాడులో ఆగని దాడులు
- భూమా అఖిల ప్రియ సెక్యూరిటీ గార్డుపై హత్యాయత్నం
- పలుచోట్ల అభ్యర్థుల గృహనిర్బంధం



విజయవాడ : పోలింగ్ ప్రక్రియ ముగిసి రోజులు గడుస్తున్నా అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. బుధవారం నాడు కూడా దాడులు ఆగలేదు. ఘర్షణలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో అభ్యర్థులను పోలీసులు హౌస్ అరెస్ట్‌లు చేస్తున్నారు. ఘర్షణలు జరుగుతున్న అన్ని ప్రాంతాల్లోనూ 144వ సెక్షన్ విధించి, కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. అయినా, అనేక ప్రాంతాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజానీకంలో వ్యక్తమవుతోంది. ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ సెక్యూరిటీ గార్డుపై హత్యాయత్నం జరిగింది. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత స్నేహితులతో కలిసి ఇంటిముందు ఉన్న అఖిలప్రియ బాడిగార్డుపై కారులో వచ్చిన కొందరు దుండగలు దాడికి పాల్పడ్డారు. కారుతో వేగంగా వచ్చి ఆయన్ను ఢీ కొన్నారు. కింద పడిపోయిన నిఖిల్‌ను రాడ్లతో కొట్టారు. ఆయన తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి వెళ్లిపోయాడు. అక్కడున్నవారు గట్టిగా కేకలు వేయడంతో దుండగులు కారులో పరారయ్యారు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన నిఖిల్ నంద్యాల ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. అఖిలప్రియ సమాచారంతో పోలీసులు ఘటన స్థలికి చేరుకొని అక్కడి సీసీ ఫుటేజ్‌ను పరిశీలించి ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

మాచర్లలో అప్రకటిత కర్ఫ్యూ

పల్నాడు జిల్లా మాచర్లలో అప్రకటి కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పి గరికపాటి బిందు మాధవ్‌మాచర్లలో నే మకాం వేశారు. జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ విధించారు. అన్ని ప్రాంతాల్లోనూ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. మొత్తం 19 కంపెనీల పారా మిలటరీ బలగాలను రప్పించారు. రెండు వేల మంది పోలీసులు మాచర్ల, గురజాల, నర్సరావుపేట ప్రాంతాల్లో పహారా కాస్తున్నారు. గ్రామాల్లోకి వచ్చే వాహనానాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మాచర్ల, గురజాల, నర్సరావుపేట ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ అభ్యర్థులు చదలవాడ అరవిందబాబు (నరసరావుపేట), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచర్ల)లతో పాటు పలువురు టీడీపీ, వైసీపీ నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మాచర్ల, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి తదితర పట్టణాల్లో వరుసగా మూడో రోజు కూడా దుకాణాలను మూతపడ్డాయి.అయినా మంగళవారం రాత్రి మాచవరంలో వైసిపి నాయకులు చౌదరి సింగరయ్య, దారం లచ్చిరెడ్డిలపై టీడీపీ నాయకులు దాడి చేశారు. దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామంలో వైసిపి నాయకులు ఆదిరెడ్డిని టీడీపీ వారు దాడి చేసి గాయపర్చారు.

తాడిపత్రిలో చెక్‌పోస్టులు ఏర్పాటు

ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో తాడిపత్రిలోకి కొత్తవారు ఎవరూ ప్రవేశించకుండా నలువైపులా చెక్ పోస్టులు ఏర్పాటుచేశారు. వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి కార్యాలయాలు/ఇండ్లవద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. తాడిపర్తి నియోజకవర్గంలోని ముఖ్య నేతలను అరెస్టు చేసి సత్యసాయి, కర్నూలు జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లకు తరలించారు.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి తమ కార్యాలయాల డోర్లు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించి కంప్యూటర్ల హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారని ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పెద్దారెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు. మంగళవారం నాడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించిన ఘటనలో అస్వస్థతకు గురైన మాజీ ఎంఎల్‌సి జెసి ప్రభాకర్‌రెడ్డిని ఆయన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

జమ్మలమడుగులో పారా మిలిటరీ బలగాలు

వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు పోలీసుల వలయంలో ఉంది.దాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పారా మిలిటరీ బలగాలను జమ్మలమడుగుకు తరలించారు. సమస్యాత్మక గ్రామాల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద, టీ అంగళ్లు, బస్ షెల్టర్లు, ప్రజలు గుమికూడే ప్రదేశాల్లో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జమ్మలమడుగులో 500 మంది అదనపు పోలీస్ బలగాలను దింపారు. ముద్దనూరు నుంచి వైసీపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని నిడిజువ్వి, టీడీపీ కడప ఎంపి అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దేవగుడి గ్రామాలను విడిచి బయటకు వెళ్లరాదని పోలీసులు ఆంక్షలు విధించారు.

ఎన్నికల అనంతరం హింసపై ఈసీ ఆగ్రహం

నేడు ఢిల్లీకి రావాలని ఏపీ సీఎస్, డీజీపీలకు ఆదేశం



అమరావతి : రాష్ట్రంలోసార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం పలుచోట్లు హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం పట్ల కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. పెద్దయెత్తున హింస చోటుచేసుకోవడం పైనా, హింసాత్మక ఘటనలు పల్నాడు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో జరిగే అవకాశం ఉందని ముందస్తు సమాచారం ఉన్నా ఎందుకు నివారించలేకపోయారంటూ ఏపీ సీఎస్, డీజీపీని ఈసీ ప్రశ్నించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికతో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలో తమ ముందు హాజరుకావాలని ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను ఇసి ఆదేశించింది. ఎన్నికల సందర్భంగా పాలనా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా, దీపక్ మిశ్రా కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం.కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా కేవలం సమీక్షలకే పరిమితమయ్యారని, సీఎస్ జవహర్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయడంలో విఫలమయ్యారని పరిశీలకులు ఈసీకి నివేదించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సచివాలయం లో బుధవారం సాయంత్రం సీఎస్‌తో డీజీపీ, ఏడీజీ కుమార్ విశ్వజిత్ భేటీ అయ్యారు. ఈసీకి గురువారం వివరణ ఇచ్చేందుకు అత్యవసర భేటీ అయ్యారు. హింసాత్మక ఘటనలు జరిగేందుకు బాధ్యులెవరు? తీసుకున్న నివారణ చర్యలేమిటి? అనే విషయాలపై చర్చించినట్లు సమాచారం.

ఆ పోలీసులపై త్వరలో చర్యలు : ఏపీ సీఈఓ

పోలింగ్ అనంతర ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో కొందరు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించినట్టు గుర్తించామని సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. బుధవారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడిన పోలింగ్ అనంతర హింసపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. అక్కడక్కడ కొందరు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా వ్యవహరించిన వారిని ఇప్పటికే గుర్తించామని ఒక ప్రశ్నకు ఆయన జవాబుగా చెప్పారు. వీరిని ఉపేక్షించేదిలేదని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారినికూడా గుర్తించే పనిలో ఉన్నట్లు చెప్పారు. తాడిపత్రి,మాచర్ల, చంద్రగిరి, నరసరావుపేటలో ఘటనలకు కారణమైన వారినందరినీ ఇప్పటికే గుర్తించినట్లు చెప్పారు. చంద్రగిరి ఘటనకు సంబంధించి ఇప్పటికే 30మందిని అరెస్ట్ చేశామని, మిగిలిన వారిని మరో 24 గంటల్లోగా అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో సీనియర్ అధికారులకు అదపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో అదనపు సాయుధ బలగాలతో పాటు 144 సెక్షన్ విధించడం, స్థానికంగా రాక పోకలపై ఆంక్షలు కొనసాగుతున్నాయన్నారు.

చెట్టును ఢీ కొట్టిన కారు

- వృద్ధ దంపతులు మృతి
- మరో ఇద్దరికి తీవ్రగాయాలవగా, ఒకరి పరిస్థితి విషమం





నవతెలంగాణ - బోనకల్

ఖమ్మం జిల్లా బోనకల్ - ముష్టికుంట గ్రామాల మధ్య ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే గల చెట్టును ఢీ కొట్టడంతో కారులో ఉన్న వృద్ధ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవింగ్ చేస్తున్న మనవడు, వృద్ధ దంపతులకు సహాయకుడిగా పనిచేస్తున్న నాగరాజు తీవ్ర గాయాలవగా.. నాగరాజు పరిస్థితి విషమంగా ఉంది. కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..

ఆంధ్రప్రదేశ్, ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెంగోళ్ళు గ్రామానికి చెందిన కొత్తూరు సూర్యనారాయణ డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా పనిచేస్తూ కొన్నేండ్ల కిందట ఉద్యోగ విరమణ చేశాడు. అనంతరం భార్య రుక్మిణితో కలిసి ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో స్థిరపడ్డారు. సూర్యనారాయణ, రుక్మిణి దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమారులు ఒక్కొక్క నెల చొప్పున తల్లిదండ్రులను పోషిస్తున్నారు. దాంతో పాటు తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు ఆన్‌లైన్‌లో కేర్ టేకర్‌ను బుక్ చేసుకున్నారు. నాగరాజు అనే వ్యక్తి దంపతులకు నిత్యం సహాయకుడుగా ఉంటూ సేవలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో మధిరలో చిన్న కుమారుడు గురు వెంకటేశ్వర్లు దగ్గర నెలరోజుల సమయం పూర్తి కావడంతో ఖమ్మంలో ఉంటున్న పెద్ద కుమారుడు విజయకుమార్ వద్దకు వెళ్లడానికి విజయ్ కొడుకు అనిల్ రావడంతో బుధవారం మధిర నుంచి అనిల్ తన కారులో వృద్ధ దంపతులతో పాటు నాగరాజు.. కారులో బోనకల్ మీదుగా ఖమ్మం బయలుదేరారు. బోనకల్లు -ముష్టికుంట గ్రామాల మధ్య రాగానే కారు అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యనారాయణ, రుక్మిణి కారులోనే ప్రాణాలు కోల్పోయారు. అనిల్, నాగరాజు తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో వెళ్లారు. అదే సమయంలో బోనకల్ మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ ఖమ్మం నుంచి బోనకల్లు వస్తున్నారు. ఆయన ప్రమాదాన్ని గమనించి కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఈ సమయంలోనే 108కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది అక్కడికి చేరుకొని కారు తలుపులను పగలగొట్టి సూర్యనారాయణ, రుక్మిణి మృతదేహాలతో పాటు అనిల్, నాగరాజును బయటకు తీశారు.

అప్పటికే కారు ముందు భాగం నుంచి మంటలు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఆ మంటల్లోనే 108 సిబ్బంది ప్రాణాలకు తెగించి వారిని బయటకు తీశారు. ప్రాణాలతో ఉన్న అనిల్, నాగరాజులను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. నాగరాజు పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. మధిర సీఐ దొంగరి మధు, బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు సంఘటనా స్థలానికి చేరుకుని దంపతుల వద్ద ఉన్న గుర్తింపు కార్డుల ఆధారంగా మృతదేహాలను గుర్తించి పోలీసులు బంధువులకు సమాచారం అందించారు. బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను గుర్తించారు. రుక్మిణి ఒంటిపై సుమారు రూ.15 లక్షలు విలువచేసే బంగారు నగలు కూడా ఉండగా.. వాటిని తీయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కియా అనుబంధ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

సోమందేపల్లి :శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల పరిధిలోని గుడిపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఏర్పాటు చేసిన కియా అనుబంధ ఎస్ఎల్‌ఎపి పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఎస్ఎల్‌ఎపి కంపెనీలో వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసి పడి మంటలు వ్యాపించాయి. దీంతో కార్మికులు పరుగులు తీస్తూ బయటకు వచ్చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. కాగా ఈ ప్రమాదంలో పరిశ్రమకు సంబంధించి పెద్ద ఎత్తున నష్టం జరిగినట్లు తెలుస్తోంది. నష్టం అంచనా వేయాల్సి ఉందని పరిశ్రమ ముఖ్య ఉద్యోగులు తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో వారు మంటలను అదుపుచేశారు.

నిధులిచ్చినా ఖర్చు చేయని ఎంపీటీసీలు

- నిజాంపేట మండలంలో రూ.7.36లక్షల నిధులు మిగులు

నవతెలంగాణ-నిజాంపేట



ప్రజలకు సేవ చేస్తామని.. ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేస్తారు స్థానిక ప్రజాప్రతినిధులు. తీరా అమలులోకి వచ్చేసరికి ప్రభుత్వం వారికిచ్చే నిధులతో ఎలాంటి పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తారు. దీనికి నిదర్శనమే సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలంలో ఎంపీటీసీలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవడమే. 2023-24 సంవత్సరానికి గాను 15వ ఫైనాన్స్ నిధుల కింద నిజాంపేట మండలానికి రూ.8,64,712 మంజూరయ్యాయి. ఎంపీటీసీల పదవీకాలం ముగియడానికి సమయం దగ్గర పడుతున్నప్పటికీ అందులో నుంచి రూ.1,28,201 నిధులను మాత్రమే ఖర్చు చేసి పనులు చేపట్టారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం కేవలం డ్రయినేజీలు, మంచినీటి పైపులైన్లకు మాత్రమే ఈ నిధులను వినియోగించుకోవాలి. కానీ నిధులను సద్వినియోగం చేయకపోవడంతో మంజూరైన నిధుల్లో రూ.7,36,511 మిగిలిపోయాయి. ఎప్పుడో చేయవలసిన పనులను నేటికీ మొదలు పెట్టకపోవడమే నిధులు మురిగిపోవడానికి కారణమని పలువురు వాపోతున్నారు.

ఎన్నికల కోడ్ అనంతరం ఎంపీటీసీలు తమకు మంజూరైన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేసి పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాదు, ప్రభుత్వాలు ఎంపీటీసీలను చాలా చిన్నచూపు చూస్తాయని, వారికి ప్రత్యేకంగా కార్యాలయం కూడా ఉండదని కొందరు ఎంపీటీసీలు వాపోతున్నారు. వారికి కార్యాలయాలు కేటాయించాలని కోరుతున్నారు.

18న రాష్ట్ర క్యాబినెట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 18న జరగనుంది. ఆ సమావేశంలో పునర్విభజనకు సంబంధించి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై బుధవారం సచివాలయంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జూన్ 2 నాటికి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఉద్యోగుల కేటాయింపు మొదలుకుని ఆస్తులు, అప్పుల పంపిణీ వరకు పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, 10 లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ, విద్యుత్తు సంస్థల బకాయిలు తదితర అంశాలపై ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి చిన్న చిన్న అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పీటముడి ఉన్న అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ జూన్ 2 తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనున్న నేపథ్యంలో ఏపీకి కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.

రుణమాఫీకి విధివిధానాలు

(మొదటిపేజీ తరువాయి)

అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కల్లాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా వీలైనంత త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపాలనీ, కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

నేడు బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు

(మొదటిపేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు రైతాంగానికి అండగా ఉండాలని కోరారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇది రైతుల్ని దగా చేసి, వంచించి మోసం చేయడమే అని తీవ్రంగా విమర్శించారు. "రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఎలా ప్రకటిస్తుందని ప్రశ్నించారు. "ఓట్లు డబ్బాలో పడగానే కాంగ్రెసోళ్లకు రైతుల అవసరం తీరిపోయిందనీ, అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారని దుయ్యబట్టారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనే మాట ఎన్నికలకు ముందు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. ఇప్పటికే రైతు బంధు, రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనేందుకు నిర్లక్ష్యం చేస్తూ, రైతుల్ని గోసపెడుతున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలు చేపట్టి, ప్రతిరోజూ వడ్ల కల్లాల వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు వెళ్ళాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ ఉద్యోగులపై సీఎం అభాండాలు

'ఎక్స్'లో మాజీ మంత్రి హరీశ్‌రావు పోస్ట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ ఉద్యోగులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా, ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేస్తున్నారని రాసుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందనీ, కేవలం 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చిందని పేర్కొన్నారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని చెప్పారు. నెపాన్ని విద్యుత్ ఉద్యోగులపైకి నెట్టడమే తప్ప, కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. తన లాగే అందరూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉన్నట్టున్నారనీ, వాటిని వీడి పాలనపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు.

ధాన్యం కొనుగోళ్లపై మళ్లీ రోడ్డెక్కిన అన్నదాత

యాదాద్రిలో జాతీయ రహదారి దిగ్బంధనం

- సిరిసిల్ల జిల్లా మల్కపేటలో రోడ్డుపై బైటాయింపు
- కామారెడ్డిలో ధాన్యం బస్తాలతో రాస్తారోకో

నవతెలంగాణ-బీబీనగర్ / కొనరావుపేట/నిజాంసాగర్



ధాన్యం కొనుగోళ్లపై రైతులు బుధవారం మళ్లీ ఆందోళనకు దిగారు. యాదాద్రి భువనగిరిలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధించగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మల్కపేట రైతులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించకపోవడంతో వర్షానికి తడిసిపోతున్నాయని కామారెడ్డి జిల్లాలో రాస్తారోకో చేశారు.

యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగడంతో గూడూరు టోల్ ప్లాజా వరకు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. సమాచారం తెలుసుకున్న బీబీనగర్ తహసీల్దార్ శ్రీధర్, భువనగిరి రూరల్ సీఐ రవీందర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లను గురువారం నుంచి ప్రారంభిస్తామని, తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని, రైతులకు ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తూకం వేసిన ధాన్యాన్ని, లారీల్లో తరలించిన ధాన్యాన్ని మిల్లర్ల వద్ద అన్‌లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నా విరమించారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ఆగ్రహం

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహించిన రైతులు.. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మల్కపేటలో రోడ్డుపై బైటాయించారు.

అకాల వర్షాలకు వడ్లు తడిసి ముద్దవుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగడం లేదన్నారు.

వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సింగిల్ విండో చైర్మెన్ రామ్మోహన్‌రావు అక్కడి చేరుకుని రైతులతో మాట్లాడారు. లారీల కొరత ఉందని, వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

సమయానికి లారీలు రావట్లే..

సమయానికి లారీలు రాకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం బస్తాలను కడ్తా లేకుండా రైస్‌మిల్లర్లు దించుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండల కేంద్రానికి చెందిన రైతులు, కోమలంచ గ్రామ రైతులు బోధన్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధాన్యం బస్తాలతో బైటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. నాలుగు రోజుల నుంచి ధాన్యం తూకం మందకొడిగా సాగుతుందన్నారు. దాంతోపాటు సమయానికి లారీలు రాకపోవడంతో తూకం వేసిన బస్తాలన్నీ కొనుగోలు కేంద్రాల్లోని ఉన్నాయని, దాంతో మంగళవారం రాత్రి అకాల వర్షంతో తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ, నిజాంసాగర్ ఎస్ఐ సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు.

యూకే పార్లమెంట్ బరిలో తెలంగాణవాసి

- లేబర్ పార్టీ అభ్యర్థిగా ఉదయ్ నాగరాజు
- ఆయనది ఉమ్మడి కరీంనగర్ జిల్లా శనిగరం గ్రామం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణవాసి బరిలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల పోటీలో నిలుస్తునారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ తమ పార్లమెంటరీ కాండిడేట్‌గా నాగరాజు పేరు ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ 'బౌండరీకమిషన్' సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలక్టోరల్ కాల్కులస్ ప్రకారం.. నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలవబోతుందన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్‌లోనూ ఎన్నికల హడావిడి మొదలైంది. భారత దేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాలోనూ ఎన్నికలు ఉన్నాయి. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచవ్యాప్తంగా ఆర్థికమాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది.

మధ్యతరగతి కుటుంబం నుంచి యూకే బరిలో..

శనిగరం గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన హనుమంతరావు- నిర్మలాదేవి దంపతులకు ఉదయ్ నాగరాజు జన్మించారు. చిన్నప్పటి నుంచే కష్టపడేతత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనాశాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని ముందుగానే పసిగట్టిన ఐ పాలసీ ల్యాబ్స్ అనే థింక్‌ట్యాంక్‌ను నాగరాజు నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. అక్కడే స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంతో అక్కడి ప్రజల్లో పట్టు సాధించారు. అక్కడ ఇప్పటి వరకు జరిగిన కొన్ని ఎన్నికల్లో లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఈ నెల జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో తెలుగు ముద్దు బిడ్డ ఉదయ్ నాగరాజు కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుందని లండన్ ప్రతినిధి వీఎంరెడ్డి తెలుగుమీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

- పొగగొట్టం ఎక్కి కార్మికుని ఆందోళన
- 'ట్రైడెంట్' యజమాన్యంతో చర్చలు జరిపిన కలెక్టర్, లేబర్ అధికారులు
- సమస్యను పరిష్కరిస్తామన్న హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ-జహీరాబాద్



పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ ట్రైడెంట్ పరిశ్రమలో మరోమారు నిరసనలు చెలరేగాయి. వేతనాల విషయంలో పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, తమ కుటుంబ పోషణ దినదిన గండంగా మారుతున్నదని ఇదివరకే పలుమార్లు కార్మికులు ఆందోళన చేపట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా.. రవి అనే ఓ కార్మికుడు బుధవారం పరిశ్రమలోని బాయిలర్ పొగగొట్టం పైకెక్కి ఆత్మహత్య చేసుకుంటానని ఆందోళన చేపట్టాడు. దాంతో అధికార యంత్రాంగం దిగొచ్చి జిల్లా కలెక్టర్.. పరిశ్రమ యజమాన్యంతో ఫోన్ ద్వారా సంప్రదించగా.. వచ్చే సోమవారం కల్లా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. దాంతో ఆందోళన విరమించారు.

రేపు కూతురి వివాహం.. అందుకే కార్మికుని ఆందోళన

పొగగొట్టం పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకోబోయిన కార్మికుడు రవి.. కూతురు వివాహం ఈనెల 17న జరగనున్నది. ఈ నేపథ్యంలో డబ్బులకు ఇబ్బందులు ఎదురవడంతో.. ఆందోళనతో అతను పొగగొట్టం ఎక్కి నిరసన తెలిపాడు. అంతేకాకుండా మరో కార్మికుని కూతురు వివాహం కూడా ఈనెల 21వ తేదీన ఉన్నది. దాంతో వారూ ఆందోళన బాట పట్టారు. అయితే వారిద్దరి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున చెల్లించేందుకు యజమాన్యాన్ని ఒప్పించినట్టు ఫిలిం డెవలప్‌మెంట్ సంస్థ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, కార్మిక నాయకులు రాములు యాదవులు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు రాములు, రవి నర్సింలు మాట్లాడుతూ.. 2023 నుంచి కార్మికులకు చెల్లించాల్సిన వివిధ రకాల బకాయిలను యాజమాన్యం చెల్లించకపోవడంతో తమ పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. యజమాన్యం మాటలు విని ప్రతిరోజూ క్రమం తప్పకుండా పరిశ్రమకు వచ్చి వెళుతున్నామని, అయినా జీతాలు మాత్రం ఇవ్వట్లేదని తెలిపారు. దాంతో కుటుంబ పోషణ భారంగా మారుతున్నదన్నారు. ఈ పరిశ్రమపై కార్మికులతో పాటు సుమారు 4000 మంది రైతులు ఆధారపడి ఉన్నారని, వారందరి జీవితాలతో ఆడుకోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి పరిశ్రమలో క్రషింగ్ కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

అక్కడికి వచ్చిన నాయకులు, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్‌రెడ్డి కార్మికుడికి నచ్చజెప్పి.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మాట్లాడి ఇద్దరు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టారు. మరోపక్క పరిశ్రమకు కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో రావడంతో.. వారిని అదుపు చేసేందుకు ఏసీఎల్ డీసీఎల్ అధికారులతో పాటు సీఐ, ఎస్ఐ, వివిధ పార్టీల నాయకులు చేరుకొని వారికి నచ్చజెప్పారు. పరిశ్రమకు వచ్చిన వారిలో.. కార్మికులతో పాటు జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జగదీశ్వర్, కరణ్, ఎంపీటీసీలు, కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం

- ఉట్నూర్‌లో రాళ్ల వాన

నవతెలంగాణ- విలేకరులు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో సుమారు గంట సేపు వర్షం పడింది. ఈదురుగాలులు రావడంతో గ్రామాల్లో ఇంటి పై కప్పులు, పశువుల పాకలు, విద్యుత్ స్తంభాలు, వృక్షాలు నేలకొరిగాయి. రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అదే విధంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్, లింగపూర్, సిర్పూర్(యు) మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. లింగాపూర్‌లో పలు ఇండ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. ఉట్నూర్ మండలంలోనూ ఈదురు గాలులతో కూడిన రాళ్లవాన పడింది.

ఏపీలో 'ఫైటింగ్'.. ఇక్కడ బెట్టింగ్

- ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో జోరుగా పందేలు
- రూ.లక్షల్లో పందేలు కాస్తున్న 'రాజకీయ' అభిమానులు
- రూ.లక్షలు మధ్యవర్తులకు ముట్టజెప్పి మరీ తంతు
- జూన్ 4 నాటికి రూ.కోట్లలో సాగనున్న బెట్టింగ్
- ఖమ్మంలో కాంగ్రెస్ మెజార్టీ.. బీజేపీ ఓట్ల పైన కూడా.



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కాక పుట్టిస్తున్నాయి. అక్కడి ఎన్నికలపై ఇక్కడ జోరుగా బెట్టింగ్ సాగుతోంది. అధికార మార్పిడి ఉంటుందా? వైఎస్ఆర్‌సీపీ, టీడీపీల్లో ఎవరికెన్ని సీట్లు వస్తాయి? పెరిగిన ఓటింగ్ ఆ రాష్ట్రంలో ఎవరికి లాభిస్తుంది? పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలుస్తాడా? చంద్రబాబు కుప్పంలో గెలవటం ఖాయమేనా..? జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందా? ఇలాంటి అనేక అంశాలతో పాటు కొన్ని కీలక స్థానాలపైనా బెట్టింగ్ కొనసాగుతోంది. ఏపీసీసీ అధ్యక్షులు షర్మిల గెలుపోటములపైన కూడా పందేలు కాస్తున్నారు. వృద్ధులు, మహిళలు, పేదలు, గ్రామీణ ప్రాంత ఓటింగ్ పెరగటం ఏపీ ప్రభుత్వానికి సానుకూలమా? ప్రతికూలమా? అని కూడా ఆరా తీసి.. బెట్టింగ్‌కు దిగుతున్నవారూ ఉన్నారు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి కూడా సమాచారం సేకరిస్తుండటం గమనార్హం. తెలంగాణ లోక్‌సభ ఫలితాల కన్నా.. కేంద్రంలో అధికార మార్పిడికన్నా.. ఏపీ ఎన్నికల పైనే సరిహద్దు ప్రాంతాల్లో చర్చ జరుగుతుండటం.. రాజకీయాలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే వారు బెట్టింగ్‌లకు పాల్పడటం కనిపిస్తోంది.

మధ్యవర్తులు.. బాండ్ల రూపంలో..

రూ.5వేలు మొదలు రూ.10 లక్షల వరకు సాగుతున్న ఈ బెట్టింగ్‌లన్నీ ముగ్గురు, నలుగురు ఓ బృందంగా ఏర్పడి పందేలు కాస్తున్నారు. విడివిడిగానూ పందేలు కాసే వారూ ఉన్నారు. డబ్బులున్న వాళ్లు మధ్యవర్తికి రూ.లక్షలు ముట్టజెప్పి బాండ్ పేపర్లపై సంతకాలు చేస్తూ.. సాక్షులతోనూ సంతకాలు చేయిస్తున్నారు. డబ్బులు లేనివారు రూ.లక్షల విలువ చేసే భూములు, ప్లాట్‌లను తాకట్టు పెట్టి మరీ పందేలు కాస్తున్నారు. బాండ్ పేపర్లు, ప్రాంసరీ నోట్ల మీద అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. ఇప్పటికే మొదలైన ఈ బెట్టింగ్ ప్రహసనం జూన్ 4వ తేదీ ఫలితాల వరకు సాగే అవకాశం ఉంది. అంటే దాదాపు రూ.కోట్లలో డబ్బులు మారే అవకాశాలున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఎగ్జిట్, ఒపీనియన్ పోల్స్ నిషేధించిన నేపథ్యంలో గతంలో సర్వేలు, పోలింగ్ సరళి, విశ్లేషకుల అంచనాలు, మీడియాలో కథనాల ఆధారంగా బెట్టింగ్ చేస్తున్నారు. ఏపీలో పరిచయమున్న జర్నలిస్టులు, రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఆ రాష్ట్ర బంధుమిత్రులకు ఫోన్లు చేసి ఆరా తీస్తూ పందేలు కాస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరంతో పాటు సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలు, భద్రాచలం, అశ్వారావుపేట, కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఈ తరహా పందేలు ఎక్కువగా సాగుతున్నట్టు సమాచారం. అగ్రిమెంట్ చేసుకున్న బాండ్లను బయటపెట్టేందుకు మాత్రం ఇష్టపడటం లేదు. వాటిని చూపిస్తున్నారు కానీ ఫొటో తీసుకునేందుకు మాత్రం ఇవ్వట్లేదు. కొందరైతే పందెం ఓడినవాళ్లు స్నేహితులకు మందు, విందులు ఇవ్వాలనే ఒప్పందం కూడా చేసుకుంటుండటం గమనార్హం.


పార్టీ సొసైటీలు ఉన్నచోట మరీ ఎక్కువగా...

సామాజిక కోణంలో ఏపీ.. పార్టీల వారీగా విడిపోయింది. అదే సంస్కృతి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉంది. ముఖ్యంగా ఖమ్మం నగరంలోని కొన్ని కాలనీలు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని కొన్ని ఏరియాల్లో ఇది కనిపిస్తోంది. వేంసూరు, ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, కల్లూరు తదితర మండలాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ తరహా పరిస్థితి ఉంది. అటువంటి చోట జగన్, వైఎస్ఆర్‌సీపీ ఫ్యాన్స్ ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. టీడీపీ, జనసేన అభిమానులు ఎన్డీఏ కూటమికి పీఠం దక్కుతుందని పందేలు వేస్తున్నారు. పవన్‌కళ్యాణ్, లోకేష్, చంద్రబాబు గెలుపోటములపైనా బెట్టింగ్‌లు పెడుతున్నారు. టీడీపీకి వందకు పైన స్థానాలు వస్తాయని కొందరు అంటుంటే.. 2019 కన్నా కొన్ని సీట్లు తగ్గినా 100-130 స్థానాలతో మళ్లీ జగనే సీఎం అవుతారని పందేలు కడుతున్నారు. పార్టీ సొసైటీలున్న ప్రాంతాల నుంచి ఏపీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అనేక మంది ఈ తరహా బెట్టింగ్‌లపై అమితాసక్తి చూపుతున్నారు. ఈ ఫలితాలపై కొందరు స్నేహితుల మధ్య కూడా మనస్పర్థలు, గొడవలు జరుగుతుండటం గమనార్హం. ముఖ్యంగా రెస్టారెంట్లు, మద్యం సిట్టింగ్‌ల వద్ద పొలిటికల్ డిస్కషన్స్ ఎక్కువగా జరిగి విభేదాలకు దారితీస్తున్నాయి. ఏపీలోని ఉమ్మడి కృష్ణ, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల నుంచి అనేక మంది ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ తదితర జిల్లాల్లో స్థిరపడ్డారు. వీరు ఏపీ పరిస్థితులపై ఆరా తీసి.. అవసరమైతే అక్కడికి వెళ్లి తెలుసుకొని మరీ బెట్టింగ్ చేస్తున్నారు.

ఖమ్మం లోక్‌సభ మెజార్టీపైన కూడా..

విచిత్రమేమంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది ఏపీలో వైఎస్ఆర్‌సీపీ గెలవాలని ఆకాంక్షిస్తుంటే.. మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఖమ్మం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు చెందినవారు 'కూటమి' గెలుపును కాంక్షిస్తున్నారు. ఈ గందరగోళ సమీకరణాల కారణంగానే మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ రెండు గ్రూపులుగా విడిపోయి ఒకటి బీజేపీకి, మరొకటి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి రెండు లక్షలకు పైగా మెజార్టీ, లక్ష ఆధిక్యతతో గెలుస్తారని కూడా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. మధిర నియోజకవర్గంలో కొన్నిచోట్ల బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కొద్దిపాటి ఓట్లతోనైనా బయటపడతారని బెట్టింగ్‌లు పెడుతుండటం గమనార్హం. ఇక బీజేపీకి వచ్చే ఓట్లపైనా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో 24వేల పైచిలుకు ఆ పార్టీకి వచ్చాయి. ఈసారి డిపాజిట్ దక్కుతుందని, దక్కదని కొందరు పందేలు పెడుతున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలపై బెట్టింగ్ మాత్రం నామమాత్రంగానే సాగుతోంది.

వృద్ధాప్య భారం..?



- డబ్బులు లేక ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి
- ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రభుత్వాలు పెడుతున్న ఖర్చు అంతంత మాత్రమే..
- ఏజ్ వెల్ సంస్థ సర్వేలో వెల్లడి

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

వృద్ధాప్యం భారంగా మారుతోంది.. అత్యధిక కుటుంబాల్లో వయోధికుల ఆరోగ్యం పట్ల ఆదరణ కరువవుతోంది. ఆర్థిక స్తోమత లేకపోవడంతోపాటు.. వయసుతోపాటు మీదపడే వ్యాధులకు తోడు అకస్మాత్తుగా వచ్చే ఆరోగ్య సమస్యలు వృద్ధాప్యాన్ని నరకప్రాయం చేస్తున్నాయి. దేశంలో వృద్ధుల పరిస్థితి దారుణంగా ఉంది.

వారు వివిధ అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన సదుపాయాలు లేక, ప్రయివేటు దవాఖానాలకు వెళ్లడానికి డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఏజ్ వెల్ సంస్థ నిర్వహించిన సర్వేలో దేశంలోని వృద్ధుల పరిస్థితిపై ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

దేశవ్యాప్తంగా పదివేల మందికి పైగా వృద్ధులపై ఏజ్ వెల్ అనే సంస్థ ఈ ఏడాది ఏప్రిల్‌లో సర్వే చేపట్టి రిపోర్టును బహిర్గతం చేసింది. పట్టణ ప్రాంతాల్లో 5,259 మంది వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల్లో 4,741 మంది వృద్ధులు ఈ సర్వేలో పాలుపంచుకున్నారు. సర్వేలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి.

24 శాతం మంది వృద్ధులకు కుటుంబ సభ్యుల ఆదరణ కరువైంది. కుటుంబ సభ్యులు దూరంగా ఉండటంతో వృద్ధుల్లో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వృద్ధుల్లో 38.5 శాతం మంది తమ ఆరోగ్యం బాగాలేదని, అనేక సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని 54.6 శాతం మంది వృద్ధులు ఆందోళన వ్యక్తం చేసినట్టు సంస్థ వెల్లడించింది.

ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకుంటున్న మన దేశంలో ప్రభుత్వాలు అందించే వైద్యం అంతంత మాత్రమే. ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లాలంటే ఖర్చుతో కూడుకున్నది.

దాంతో వృద్ధులు పుట్టెడు రోగాలతో మంచానికే పరిమితమవు తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ దవాఖానాలకు ఖర్చు పెడుతున్న నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పేదలు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదని సర్వేలో తేలింది. కార్పొరేట్ ఆస్పత్రులు వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ దవాఖానలకు సరైన నిధులు ఇవ్వడం లేదు.

పట్టణాల్లో 48.6, గ్రామాల్లో 62 శాతం..

ఏజ్ సంస్థ నిర్వహించిన సర్వేలో పట్టణాల్లో 48.6 శాతం, గ్రామాల్లో 62 శాతం మంది వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్నా ఆస్పత్రులకు వెళ్లడం లేదు. ఇదిలా ఉండగా, ఓ వైపు తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోకపోవడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అనారోగ్య సమస్యలతో వృద్ధులు బాధపడుతున్నారు. కొందరు పిల్లలు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్చి వదిలేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో 48.6 శాతం మంది వృద్ధులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నా దవాఖానకు వెళ్లడం లేదు. అందుకు ప్రధాన కారణం ఆర్థిక పరిస్థితులేనని తేలింది. గ్రామాల్లో వృద్ధుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పల్లెల్లో 62 శాతం మంది వృద్ధులు ఆస్పత్రుల దరిదాపులకు కూడా వెళ్లడం లేదని సర్వేలో వెల్లడైంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

సొంత నిధులతో బీరప్ప పండుగ నిర్వహణకు ఏర్పాట్లు

జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి



నవతెలంగాణ - హయత్ నగర్

ఈ నెల 17 నుండి 21వ తేదీ వరకు నిర్వహించే బీరప్ప పండుగ నిర్వహణకు జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి బుధవారం తన సొంత నిధులతో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్ప పండుగ సందర్భంగా పెద్ద చెరువు కొలనులో ఉన్నటువంటి నీటిని, చెత్తను వివిధ రకాల సామాగ్రిని తీయించినట్టు తెలిపారు. తర్వాత గంగ స్నానాల కోసం కొలనులో తాజా నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఈ పెద్ద చెరువు ప్రాంగణంలో ఎటువంటి దుర్వాసన రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతానని, కురుమ సోదరులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ - బడంగ్‌పేట్

ఓ యువతి అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న షాహిన్ నగర్ అలియన్ హిల్స్ కాలనీలో నిస్సార్ అహ్మద్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 14న తన రెండవ కూతురు సమ్రీన్ బేగం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం బంధువులను, స్నేహితులను సంప్రదించారు. కానీ ఎలాంటి సమాచారం అందక పోవడంతో తండ్రి బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువులోకి మురుగు చేరకుండా మళ్లించండి



- రెండు ఎస్టీపీలను పరిశీలించిన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మిరాలం చెరువులో మురుగు చేరకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రెండు ఎస్టీపీలను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి సందర్శించారు. అత్తాపూర్, మిరాలంలో నిర్మిస్తున్న ఎస్టీపీలతో పాటు, హసన్ నగర్‌లో ఉన్న ఐ అండ్ డీలను ఆయన సందర్శించి పరిశీలించారు. ముందుగా అత్తాపూర్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన నిర్మాణ పనులు పరిశీలించి వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అనంతరం ఇటీవల పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మిరాలం ఎస్టీపీని సందర్శించారు. మిరాలం చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సమీప కాలనీల నుంచి చెరువులోకి మురుగు చేరే పాయింట్లను గుర్తించారు. ఈ మురుగు చెరువులో చేరకుండా, చెరువు చుట్టూ ఉన్న పైపు లైన్లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్టీపీలోకి మళ్లించాలని ఆదేశించారు. ఈ మళ్లింపు పనుల కోసం జీహెచ్ఎంసీ, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. పని జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ - 2, సీజీఎం సుదర్శన్, జీఎం, ఎస్టీపీల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఫలించిన జిల్లా ఎన్నికల అధికారుల కృషి

- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ - సిటీబ్యూరో

2019 పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే నగరంలో ఈ సారీ కాస్త ఓటింగ్ శాతం మెరుగుపడింది. ప్రజాస్వామ్యం, ఓటు విలువ చెబుతూ అధికారులు, సిబ్బంది చేసిన అనేక అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్న ఓటర్లు ఉదయం నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల కంటే 2024 పార్లమెంట్ ఎన్నికలలో హైదరాబాద్ జిల్లాలో 3.26 ఓట్ల శాతం పెరిగిందని అధికారిక లెక్కలు చెపుతున్నాయి. హైదరాబాద్ జిల్లాలో నివాసముంటున్న ఇతర ప్రాంతాల సెటిలర్స్ వారి సొంత ప్రాంతాలకు వెళ్లినప్పటికీ రాజధానిలో ఓట్ల శాతం పెరిగాయి. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 45.65 శాతం కాగా 2024 పార్లమెంట్ ఎన్నికలలో 48.91 శాతానికి పెరిగిందని బల్దియా అధికారులు చెపుతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 2019లో 46.26 శాతం కాగా.. 2024లో 49.04 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. ఇక హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో 2019లో 45.75 నమోదు కాగా, 2024లో 48.48కు ఓట్ల శాతం పెరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. పెరిగిన ఓట్ల శాతానికి సహకరించిన అధికారులకు, సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరికీ రోనాల్డ్ రోస్ ధన్యవాదాలు తెలిపారు.



ఫైల్ ఫోటో

తాటి ముంజలు కోస్తుండగా కిందపడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తాటి ముంజలు కోస్తుండగా ప్రమాదశాత్తు... తాటి చెట్టు పై నుంచి జారీ పడి కల్లు గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం, సాయిరెడ్డి గూడెంకు చెందిన గుండేటి తేజ (50) తన భార్య సంతోషతో కలిసి బతుకు దెరువు కోసం వలస వచ్చి ..అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మజీద్ పూర్ గ్రామంలో కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. రోజువారీ పనిలో భాగంగా



బుధవారం బాటసింగారం గ్రామ పరిధిలోని గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కలు _గీయడానికి భార్య సంతోషతో కలిసి వెళ్ళాడు. ఈ క్రమంలో తాటి చెట్టు పైకి ఎక్కి కల్లు తోపాటు, తాటి ముంజలు కోస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారీ కిందపడ్డారు. దీంతో అతని తలకు, మెడకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతిని భార్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓటమి భయంతోనే దాడులు

- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఓటమి భయంతోనే వైసీపీ వర్గీయులు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పీ.సాయిబాబా తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే తమ ఓటమి తప్పదని గ్రహించిన వైసీపీ ఒక పథకం ప్రకారం దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అశోక్‌నగర్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తల సానుభూతిపరులు అభిమానులపై దౌర్జన్యమన్నారు. ముఖ్యంగా పల్నాడు ప్రాంతం తాడిపత్రిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఇళ్లపై దాడి చేయడం అమానుషమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఆంధ్ర ప్రదేశ్‌ను అరాచక ప్రదేశ్‌గా తయారుచేసి దారుణ పరిస్థితికి దిగజార్చారని, దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఎంతటి వారైనా ఉపేక్షించొద్దన్నారు. రాష్ట్ర గవర్నర్ వెంటనే స్పందించి శాంతిభద్రతలు పరిరక్షించడంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిశోర్, బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సేవలు మరువలేనివి : సత్య సాయి ప్రసాద్



నవతెలంగాణ - చైతన్యపురి

నర్సుల సేవలు మరువలేనివని ఓజోన్ హాస్పిటల్స్ ఎండీ టీవీ సత్య సాయి ప్రసాద్ అన్నారు. ఇంటర్నేషనల్ నర్సస్ డే సందర్భంగా ఆర్కేపురంలోని ఓజోన్ హాస్పిటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గరెత్ వైన్ ఓవేన్ ముఖ్య అతిథిగా హాజరై.. నర్సులకు సర్వేకల్ క్యాన్సర్ ప్రివెన్షన్ ఫ్రీ వ్యాక్సిన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సులు ఆరోగ్యంగా ఉంటేనే అందరికీ మంచింది అని అన్నారు. గర్భాశయం ముఖ ద్వారానికి సంబంధించిన వ్యాధులు 30 సంవత్సరాలు పై పడ్డ వారికి వస్తుందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రాకుండా అరికట్టవచ్చు అన్నారు. గర్భాశయ క్యాన్సర్ పై అందరికీ అవగాహన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మిస్ దీప్తి, డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ పూజిత, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు బాధ్యులెవరు

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్

నవతెలంగాణ- బడంగ్‌పేట్



నేటి సమాజంలో గంజాయికి బానిసై ప్రాణాపాయ స్థితిలో యువకులు ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని, గంజాయి నిర్మూలనకు బాధ్యులెవరు అని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలు చేయడం తప్ప.. ఆచరణలో మాత్రం అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పాఠశాలలు, దేవాలయాలు లేని గ్రామాలు ఉన్నాయని కానీ.. గంజాయి లేని గ్రామాలు లేవని ఆరోపించారు. గంజాయికి బానిసై ఎన్నో పేద కుటుంబాల యువకులు ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి గంజాయిని నిర్మూలించడంలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. సామాజిక బాధ్యతగా ప్రజా ప్రతినిధులు, పోలీస్, ఎక్సైజ్ అధికారులు కలసి ప్రజల్లో చైతన్యం కలిగించి గంజాయిని నియంత్రించాలని కోరారు. ఓట్లు వేయించుకునే ప్రజా ప్రతినిధులు సామాజిక బాధ్యత వహించి... గంజాయి నియంత్రణ చేయాలని కోరారు. గంజాయి విక్రయ కేంద్రాలను పోలీసులు గుర్తించి. వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్

నవతెలంగాణ - బడంగ్‌పేట్



రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బడంగ్‌పేట్ గ్రామానికి చెందిన కుంటి భాస్కర్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృత్జతలు తెలిపారు. అనంతరం తన నియామకానికి సహకరించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందెల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, రాష్ట్ర ఓబీసీ నాయకులు నడికుడి యాదగిరి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రామ కార్పొరేటర్లు బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన అరే ఆనంద్ అను వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం భవనం, జాన్ మిల్టన్ పాఠశాల పక్కన అక్రమంగా డ్రెయినేజీపై రోడ్డును ఆక్రమించుకొని ప్రహరీ గోడను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఉప్పు కిష్టయ్య అక్రమ నిర్మాణాలను నిర్మించారని ఆరోపించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ.. టౌన్ ప్లానింగ్ అధికారితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో బొర్ర రవి, ఉమేష్, రవీందర్, శ్రీరాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'బీబీ హాస్పిటల్'తో 'రెనోవా' ఒప్పందం

క్యాన్సర్ చికిత్సలో ఇది నూతన అధ్యాయం
రెనోవా హాస్పిటల్స్ సీఎండీ పి.శ్రీధర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని లంగర్‌హౌస్, సనత్‌నగర్, కొంపల్లి, బంజారాహిల్స్ ఖార్కానాల్లో మల్టీ స్పెషాలిటీ, ఆంకాలజీ చైన్ హాస్పిటల్స్ కలిగి ఉన్న రెనోవా హాస్పిటల్స్ గ్రూప్, మరో క్యాన్సర్ కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించినట్టు తెలిపింది. మలక్‌పేటలోని "బీబీ హాస్పిటల్"తో ఈ మేరకు ఒప్పందం చేసుకున్నట్టు, ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న 'బీబీ క్యాన్సర్ హాస్పిటల్' ను అత్యాధునిక క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాలతో అభివృద్ధి చేసి 'రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్"గా ప్రారంభించినట్టు రెనోవా యాజ మాన్యం ప్రకటించింది. మలక్‌పేటలోని గవర్న మెంట్ ప్రింటింగ్ ప్రెస్ రోడ్డులో ఉన్న బీబీ క్యాన్సర్ హాస్పిటల్‌లో బుధవారం ఈ ఒప్పందంపై సంతకాలు చేసి, వైద్య సేవలు ప్రారంభించినట్టు రెనోవా గ్రూప్ తెలిపింది. ఈ సందర్భంగా రెనోవా గ్రూప్ హాస్పిటల్స్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ.. రెనోవా హాస్పిటల్స్ గ్రూప్ విస్తరణలో భాగంగా, మలక్‌పేటలోని 'బీబీ ఆంకాలజీ సెంటర్'ను అభివృద్ధి చేయనున్నామ న్నారు. ఈ కేంద్రం దేశంలోని రెనోవా గ్రూప్ 9వ



కేంద్రంగానూ, ఏదో ఆంకాలజీ కేంద్రంగానూ ఉండనుందని చెప్పారు. ఇది ప్రజలకు ఆదర్శప్రాయమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం వైపు తమ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందన్నారు. నాణ్యత గల వైద్య సంరక్షణ ప్రాముఖ్యతను విస్తరించడానికి, ఉత్తమ సేవల ద్వారా రోగుల శ్రేయస్సును మెరుగు పర్చడానికి రెనోవా నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఇన్‌ఫ్రా పరంగా తమ సెంటర్స్‌లలో వైద్య సౌకర్యాలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మరీ ముఖ్యంగా రేడియేషన్, న్యూక్లియర్ మెడిసిన్‌లలో తాజా సాంకేతికత అభివృద్ధి కోసం తాజాగా రూ.40 కోట్లు పెట్టుబడి పెట్టనున్నామని తెలిపారు. త్వరలో విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశముఖ్ హాస్పిటల్ నుంచి కూడా రెనోవా గ్రూప్ సేవలు అందుబాటులోకి రానున్నట్టు తెలిపారు. అన్ని రాష్ట్రాల్లోని ప్రముఖ నగరాల్లో రెనోవా సేవలు విస్తరించనునట్టు తెలిపారు. బీబీ ఆంకాలజీ సెంటర్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ నిస్సార్ (అంతర్జాతీయ రేడియేషన్ అంకాలజిస్ట్) మాట్లాడుతూ తమ హాస్పిటల్ రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి ప్రయివేటు ఆంకాలజీ హాస్పిటల్‌గా పేరెన్నికగన్నదనీ, పెరుగుతున్న జనాభాకు అవసరమైన సేవలు అందించడానికి అత్యాధునిక శాస్త్ర, సాంకేతిక సౌకర్యాలతో పెద్ద ఎత్తున అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని భావించి, తమ హాస్పిటల్ నిర్మాణ, నిర్వహణ కార్యకలాపాలను రెనోవా గ్రూప్‌కు అప్పగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెనోవా హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్దీవర్ కిరణ్, రెనోవా గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జనార్ధన్, డాక్టర్ రవికుమార్ రెడ్డి (సర్జికల్ ఆంకాలజీ విభాగం), డాక్టర్ రాకేష్ కుమార్, (సర్జికల్ అంకాలజీ విభాగం), డాక్టర్ నదీమ్ అహ్మద్ (మెడికల్ ఆంకాలజీ విభాగం), డాక్టర్ శంకర్‌గౌడ్ (రేడియేషన్ ఆంకాలజీ విభాగం), డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్ (రేడియేషన్ ఆంకాలజీ విభాగం), డాక్టర్ ఎస్.గౌతమి (రేడియేషన్ ఆంకాలజీ విభాగం) పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్‌లోని మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి, సికా కళాశాల ప్రిన్సిపాల్ రామచందర్ ఆధ్వర్యంలో, ఐజీ(వెల్ఫేర్) ఎస్. మురలిబాబు సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్(అర్థో), డాక్టర్ మొహమ్మద్ హషిం (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ దేవరకొండ వెంకటేష్‌లు రోగులను పరీక్షించి.. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా పల్లవి మోడల్ స్కూల్ విజయోత్సవ వేడుకలు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ విజయోత్సవ వేడుకలను బుధవారం పాకాలకుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్కూల్ చైర్మెన్ కొమరయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాలుగేండ్లుగా పల్లవి మోడల్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నదని తెలిపారు. అందుకు ప్రిన్సిపాల్ సునీల్ నేగి, అధ్యాపక బృందం కృషి ఎంతో ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షలకు 221 విద్యార్థులు హాజరై 100శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

తైబజార్ వేలం బకాయిలను వసూలు చేస్తాం

- గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు



నవతెలంగాణ-మేడ్చల్

గుడ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెల్లించాల్సిన తై బజార్ బకాయిలను త్వరలోనే వసూలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ రాములు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.15 లక్షలకు తై బజార్‌ను వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో రూ.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించారని పేర్కొన్నారు. కొద్ది రోజులకు మరో రూ.2 లక్షలు చెల్లించి, ఇంకో రూ. 2 లక్షలకు చెక్కు ఇచ్చారని తెలిపారు. మిగతా రూ.6 లక్షలను వసూలు చేస్తామని చెప్పారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీకి బకాయిలను చెల్లించకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన తై బజార్ వేలం పాటను జూన్ రెండో వారంలో నిర్వహిస్తామని కమిషనర్ రాములు వెల్లడించారు.

ఘనంగా మదర్ హుడ్ ఆస్పత్రి వార్షికోత్సవం



- హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మెయిన్ రోడ్డు జేబీ గార్డెన్స్ పక్కన ఉన్న మదర్ హుడ్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాస్పిటల్ యజమాని డాక్టర్. షేక్ రఫియా (గైనకాలజిస్టు) సేవా దృక్పథం ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు తక్కువ ఫీజులతో వైద్యం అందించాలని కోరారు. హాస్పిటల్ ప్రజల ఆదరణ పొంది ముందుకు సాగాలని సూచించారు. అధునాతన స్కానింగ్ యంత్రాలతో తక్కువ ఫీజులతో సేవలందిస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆస్పత్రి మొదటి వార్షికోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, జయపాల్, చంద్రశేఖర్, నిస్సార్ అహ్మద్ ఘోరీ, శోభ పాల్గొన్నారు.

'వాక్సినేషన్'ను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పల్లె దవాఖానలో 15 ఏండ్ల లోపు పిల్లలకు, ప్రెగ్నెన్సీ మహిళలకు ఇమ్యునైజేషన్ కోసం ప్రతి బుధవారం నిర్వహించే వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, పల్లె దవాఖాన డాక్టర్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

సోనియాగాంధీ నగర్ ఫేజ్-1 కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియాగాంధీ నగర్ ఫేజ్-1 నూతన కార్యవర్గం సభ్యులను సోనియా గాంధీ నగర్ వాసులు ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా సామల భిక్షపతి, జనరల్ సెక్రెటరీగా పలుకుల గోపాల్, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా తంద్ర యాదగిరి, బంకు శ్రీను, మైలారం బాల నరసింహ, వెంకటేష్, మోడెం రాజు, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వారు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను రామ్మోహన్ దంపతులు శాలువాతో సన్మానించారు. కాలనీలో అరకొర మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని కార్పొరేటర్ శ్రీదేవి తెలిపారు. అని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా వాసవీ మాత జయంతి వారోత్సవాలు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పరిధిలోని సూర్యనగర్ హేమదుర్గా దేవాలయం వద్ద ఉన్న ఆశీర్వాద నిలయంలో అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం సూర్యనగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశం ఆహ్వానం మేరకు బుధవారం నిజామాబాద్ శాసనసభ్యులు ధనపాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం పూర్వ అధ్యక్షులు చందా నాగభూషణం ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక చింతనతో పాటు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని తెలిపారు. ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత వారోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారికి పూజ, అభిషేకం, నైవేద్యం, మంగళహారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగ్గయ్య, ఉపాధ్యక్షుడు కోటగిరి వెంకటేశం, సూర్యనగర్ వాసవీ సంఘం అధ్యక్షులు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అల్వాల్ అధ్యక్షుడు సిరిపురం ఆనంద్ బాబు, సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవానికి

హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కల్యాణ్ నగర్‌లో గల శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సప్తమి వార్షికోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, శ్యాంసుందర్, రామచంద్రమూర్తి, భాస్కరరావు, వెంకటరమణ, రాధాకృష్ణ, భీమశంకర్, శివరామకృష్ణ, కల్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, చిన్న యాదవ్, నవీన్



యాదవ్, సూర్య ప్రకాష్, అరుణ్ తేజ రావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్య కుమారి, రజిత, కవిత, స్థానిక కాలనీవాసులు ఉన్నారు.

నేడు జెడ్పీ సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్ సమావేశం నేడు ఉదయం 11 గంటలకు జరుగనున్నట్టు జెడ్పీ సీఈఓ దిలీప్ కుమార్ తెలిపారు. జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

సునీతా మహేందర్ రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిశారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బూత్‌ల వారీగా పోలైన ఓటింగ్ శాతం, వివిధ అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలపై గట్టి నమ్మకం ప్రజలకు ఏర్పడిందని... మహిళలు, రైతులు, కార్మికులు, ముస్లింలు, క్రిస్టియన్, మైనారిటీల ఓట్లు కాంగ్రెస్‌కే పడ్డాయని భావిస్తున్నారు. సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని కోలన్ హన్మంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అన్ని డివిజన్‌ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

98 భాషల్లో జెన్‌ఏఐ ప్లాట్‌ఫారమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశం విభిన్న భాషా, సాంస్కృతిక వారసత్వంపై ఆధారపడి ఎస్ఎంఎల్ ఇండియా, 3ఏఐ హెూల్డింగ్ లిమిటెడ్ దేశం కోసం జెన్‌ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి 12 భారతీయ భాషలతో సహా 98 అంతర్జాతీయ భాషల్లో అత్యంత సరసమైన జెన్‌ఏఐ ప్లాట్‌ఫారమ్ 'హనూమాన్'ని ప్రారంభించినట్టు ప్రకటించాయి. జెన్‌ఏఐ శక్తిని మంచి కోసం ఉపయోగించాలనే వేదిక నిబద్ధతను సూచించారు. హనూమాన్‌ను ఎస్ఎంఎల్ ఇండియా 3ఏఐ హెూల్డింగ్ సంయుక్తంగా అభివద్ధి చేశాయి. ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే 200 మిలియన్ల వినియోగదారులను చేరుకోవాలని ఈ ప్లాట్‌ఫారమ్ లక్ష్యంగా పెట్టుకుంది.

అభివృద్ధి పనులను..

త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ రోడ్ నంబర్ 2, 3, 4, 5, లలో చేపట్టనున్న యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నా రు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. ప్రజల సహకారంతో హైదర్ నగర్ డివిజన్‌లో 100 శాతం సీసీ రోడ్లు, అంతర్గత డ్రయినేజీలు పూర్తి చేస్తామని అన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నక్క శ్రీనివాస్, సత్యనారాయణ, రాజీ రెడ్డి, చాట్ల రవి, చంద్రయ్య, రాఘవేందర్ రెడ్డి, అంజి రెడ్డి, నరేందర్ రెడ్డి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని ఆహ్వానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో, ఈనెల 19న తమ్మిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ బాలమురుగన్ కుమారస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్‌ని ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను తమిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రతాప్‌కి అందజేశారు.


భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కె.యం. ప్రతాప్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తమిలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టాయి స్వామి, ఉపాధ్యక్షులు గణేషన్, ప్రధాన కార్యదర్శి చిన్నస్వామి, సంయుక్త కార్యదర్శి ఆనందన్, కోశాధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బహదూర్‌పల్లి సబ్ స్టేషన్ నుంచి వెలువడే.. జ్యోతి మిల్క్ సెంటర్, గాయత్రి గ్రానైట్ పరిశ్రమ , ఫ్లోరా పాలిమర్ పరిశ్రమ, డైమండ్ టూల్స్, మీనాక్షి పరిశ్రమ పలుచోట్ల గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో కొత్త సర్వీస్ కనెక్షన్లు మరియు నిర్వహణ పనులు కోసం ఉదయం 7 గంటల నుంచి 7.30 వరకు విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ చైర్మెన్‌గా సత్యం శ్రీరంగం



నవతెలంగాణ-బాలానగర్

హైదరాబాద్‌లో జరగబోవు సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కు ఆర్గనైజింగ్ చైర్మెన్‌గా నియామక పత్రాలను బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అందుకున్నారు. ఈ మేరకు జాతీయ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని హైదరాబాద్‌లో జూన్ మొదటి వారంలో జరగబోయే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్‌కు ఆర్గనైజింగ్ చైర్మెన్‌గా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగంను నియమించిన సందర్భంగా ఆయన నివాసంలో కలిసి, నియామక పత్రాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్‌పుత్, కోశాధికారి జమీల్ షేక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, స్థానిక కార్పొరేటర్ ప్రభుదాసులను తిరుమలా నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, సెక్రెటరీ అమరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, మురళీకృష్ణలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తిరుమలానగర్ సమస్యలను వారికి వివరించారు. జూన్ నాలుగు తారీఖు వరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని, కోడ్ ముగిసిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

నీటి గుంటలో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-తాండూరు రూరల్

నీటి గుంటలో చేపల వల తీసేందుకు వెళ్లిన ఒ వ్యక్తి ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడి మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం కరణ్‌కోట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన డప్పు రాజునాయక్ (35) మంగళవారం సాయంత్రం గ్రామ శివారులో ఉన్న నీటి గుంతలో చేపల కోసం వలవేసి వచ్చాడు. మరుసటి రోజున తిరిగి దానిని తీసుకురావడానికి గుంత వద్దకు వెళ్లి, వల తీసే సమయంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి, ఊపిరి ఆడక మృతి చెందాడు. ఈ విషయాన్ని మరిది డప్పు రమేష్.. మృతుడి భార్య సావిత్రిబాయికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. అక్కడికి వెళ్లినా ఆమె తన భర్త రాజునాయక్ ప్రమాదవశాత్తు నీటి గుంతలపడి మృతి చెంది ఉంటాడని, ఆయన మరణం పైన ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

వెల్జాల్‌లో బీఎస్ఎన్ఎల్ టవర్ చార్జింగ్ బ్యాటరీలు చోరి



నవతెలంగాణ-తలకొండపల్లి

బీఎస్ఎన్ఎల్ టవర్‌లోని బ్యాటరీలను దుండగలు చోరీకి పాల్పడిన ఘటన మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది.ఎస్ఐ శ్రీకాంత్ వివరాలను ప్రకారం బీసీ హాస్టల్ పక్కన నిర్మించినటువంటి బీఎస్ఎన్ఎల్ టవర్‌లోని చార్జింగ్ బ్యాటరీలు దుండగలు చోరీకి పాల్పనట్టు జూనియర్ ఇంజినీరింగ్ కె. శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి, దుండగలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

పాఠ్య పుస్తకాలొస్తున్నాయి..







- మొత్తం 14లక్షల పుస్తకాలు అవసరం
- హైదరాబాద్ జిల్లాకు చేరిన 6.75 లక్షల పుస్తకాలు
- ఈనెల 23 నుంచి మండల పాయింట్లకు సరఫరా
- త్వరలోనే విద్యార్థులకు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ సిద్ధమయ్యాయి. నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే విద్యార్థులకు పుస్తకాలు అందజేసే లక్ష్యంతో విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. గత నెల చివరి వారం నుంచే జిల్లాల్లోని గోదాములకు పుస్తకాలు పంపిస్తున్నారు. వీటిని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలతో పాటు బీసీ, మైనార్టీ స్కూళ్ల విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు.

పాఠ్యపుస్తకాలు, నోట్స్ బుక్స్ కలిపి దాదాపు 14లక్షల పుస్తకాలు హైదరాబాద్ జిల్లాకు అవసరముండగా.. ఇప్పటివరకు 8,34,462 పుస్తకాలు వచ్చాయి. ఈ విద్యా సంవత్సరంలో(2024-25) పుస్తకాల బరువు తగ్గించాలని విద్యాశాఖ నిర్ణయించింది. గతంలో పాఠ్యాంశాలను ముద్రించిన కాగితం బరువు ఎక్కువగా ఉండేది. ఈసారి తక్కువ బరువు కలిగిన కాగితంపై ముద్రణ చేస్తున్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా..

హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు కలిపి మొత్తం 929 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు 1.52లక్షల మంది చదువుతున్నారు. తరగతుల వారీగా ఒక్కో విద్యార్థికి 5 నుంచి 11 పుస్తకాలు అందించాల్సి ఉంటుంది. దీంతో ఈ ఏడాది జిల్లాలోని ఆయా పాఠశాలలకు సుమారు 9 లక్షల పుస్తకాలు అవసరముండగా.. బీసీ, మైనార్టీ స్కూళ్లకు సంబంధించి మరో 3లక్షల పుస్తకాలతోపాటు 2 లక్షలకుపైగా నోట్‌బుక్స్ అవసరమని విద్యాశాఖ అధికారులు విద్యాశాఖకు నివేదించారు. ఆ మేరకు విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి జిల్లాకు దాదాపు 14లక్షల పుస్తకాలు కేటాయించారు. కాగా, ఇందులో గతేడాది మిగిలిన పుస్తకాలతో కలిపి ఇప్పటివరకు జిల్లాకు 8.34లక్షల వరకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు చేరాయని అధికారులు తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ మీడియంలో మొత్తం 187 టైటిల్స్ ఉండగా.. ఇవన్నీ విద్యార్థులకు అవసరమవుతాయి. ఇవికాక తమిళం, మరాఠి, ఇతర భాషలకు సంబంధించి పాఠ్యపుస్తకాలు కూడా ఉంటాయి. అయితే, జిల్లాకు ఇప్పటివరకు 50శాతం మేర పాఠ్యపుస్తకాలు చేరాయి. మరో 50శాతం పుస్తకాలను ఈ నెల చివరి వరకు గోదాములకు చేర్చడంతోపాటు పంపిణీ పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

మండల కేంద్రాల నుంచి విద్యార్థులకు..

అన్ని రకాల ప్రభుత్వ విద్యాలయాలకు ఉచిత పాఠ్య పుస్తకాల సరఫరా ఉంటుంది. తరగతుల వారీగా ఎన్ని పుస్తకాలు అవసరమో మండల విద్యాశాఖ అధికారుల ద్వారా వివరాలు సేకరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా కేంద్రాల్లోని గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఈ నెల 23 నుంచి మండల విద్యాధికారుల ద్వారా మండల కేంద్రాల్లోని మండల రిసోర్స్ కేంద్రాలకు చేరవేస్తారు. అక్కడి నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేస్తారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమైన వెంటనే విద్యార్థులకు అందజేయనున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పంపిణీ

ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు ప్రారంభం కాగానే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అందుకు అనుగుణంగా విద్యాశాఖ నుంచి సకాలంలో పుస్తకాలను తెప్పిస్తున్నాం. విద్యార్థుల సంఖ్య ఇప్పటికే అందజేశాం..

ఆర్.రోహిణీ, డీఈవో, హైదరాబాద్

సెల్ ఫోన్ దొంగ అరెస్టు



- రైల్వే ఇన్ స్పెక్టర్ బి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రైల్లో సెల్ ఫోన్ ను దొంగలించి పారిపోయిన వ్యక్తిని నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ రైల్వే ఇన్ స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... రంజిత్ అనే వ్యక్తి నాంపల్లి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫార్మ్ నంబర్ 1 లో తన బంధువులను ట్రెయిన్ ఎక్కించేందుకు వచ్చాడు. వాళ్ళను ట్రెయిన్ ఎక్కిస్తుండగా మొహమ్మద్ ఖాదర్ అతనికి ఎదురుగా వచ్చి చేతిలోని వివో వై 12 మొబైల్ ను లాక్కొని పారిపోయాడు. వెంటనే బాధితుడు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దొంగను పట్టుకొని రూ.88 వేలు, 3 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకొని, నిందితుని రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX th ADDITIONAL DISTRICT JUDGE R.R. DISTRICT: AT: L.B.NAGAR.
O.S.No.916 of 2022

Between:
Smt.Chandippa Lakshmi ...Plaintiff
AND
Sri Patnam Manikya Reddy & others ...Defendants

To,
1.Smt.Bhushanna Gari Kavitha, W/o.B.Srinivas Reddy, Aged about 35 yrs, Occ: Housewife R/o H.No.2-5-62, district Jail, Jailroad, Sangareddy Dist, T.S-502001. (DEFENDANT.NO.14)
2.Sri.Cherukuri Sai Manoj, S/o. Ch.Venkateshwara Verma, A/a:27 Yrs, Occ: Business, R/o.H.No.8-3-1-168/6/2/57 to 60, Flat.No.501, Tharanga Raju Towers, Rajeev Nagar Hyd.T.S-45 (DEFENDANT.NO.15)
..Defendants.No.14 & 15

Please take Notices, by the Defendant. No.14 & 15, as the plaintiff filed suit for Partition & other relief against all the defendants and above two defendants were added in the suit by impleading as per court order, recently the court order public notice on 15-04-2024 for your appearance by personnel or through advocate and case is posted **to 19-06-2024 at 10.30 A.M**, otherwise the court will be made exparte against above defendants and suit proceeding will be continue based on the record/documents of court.

(BY THE ORDER OF COURT)
B.SREENATH
ADVOCATE
Office: Flat No.103, H.No.16-2-8 36/53, Sree Virinchi Apartment, L.I.C.Colony, Saidabad, Hyd-59 (M)# 9246151647,7660044255.

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE AT SANGA REDDY
O.S No. 44 of 2022

BETWEEN:
Munnuri Yadaiah. ....Plaintiff
AND
Yelamala Ramulu & Others. ...Defendants

To,
D5.S. Srinija, D\o. S. Rghunath, Aged 31 years, Occ: House Hold, D6. S. Srividya, D\o. S. Raghunath, Aged 28 years, Occ: House Hold, D5 & D6 both are R/o: H.No. 382\2\RT, Sanjeeva-reddy Nagar,Hyderabad.
D7. Smt. K. Laxmi Rekah, W\o. Srinivasa Chary,Aged 42 years, Occ: House Wife, R\o.H.No. 6-7\1, Bhavani Nagar, Dilsukhnagar, Hyd.
D10. K. Malesham, S\O. Narsi Reddy, Aged 49 years, Occ: Business, R\o. H.No. 8-3-224\8\2\D, E-31,Madshuranagar, Hyderabad.
D12. Sri. M. Rajesh Kumar, S/o. M. Ramulu, Aged 47 years, Occ: Employee,
D13. Smt. M. Padma, W/o. Rajesh Kumar, Aged40 years, Occ: Employee,.
D18. Meerza Mohammad Anwar Baig, S/o. SattarBaig,Aged 50 years, Occ: Employee,R/o. H.No. C-46, RBI Quarters, Begumpet, Hyderabad.
D19. Sri. M.V. Srinivas Reddy, S/o. late Narayana Reddy, Aged 55 years, Occ: Pvt. Emp., R/o. H.No. 6-3-814/13, Ameerpet Colony, Ameerpet, Hyd
D20. Smt. M. Sunitha, W/o. M. Venu Kumar, Aged 47 years, Occ: HouseWife, D12, D13 & D20 are R/o. H.No. 7-1-617/A/3, Ameerpet, Hyd.

Suit is filed against all of you Defendants No. 5 to 7, 10, 12, 13, &18 to 20 along with other Defendants for Declaration of Title and Permanent Injunction before HonbleII Additional District Judge court at Sangareddy. You are directed to appear before this court in person or by pleader on 4th day of June, 2024 at 10.30 AM, failing which case will be decided Ex-parte.

// BY ORDER OF COURT//
P. SAMARA SIMHA REDDY
Advocate,Sanga Reddy.
Cell: 9912382345

IN THE COURT OF THE HON'BLE III ADDL. DIST. JUDGE, AT SANGAREDDY
I.A.NO. 1215 OF 2023
IN
MVOP No. 77 of 2020

Between :
Eluri Prabhu ... Petitioner / Claimant
AND
GuntiSathaiah & others. ... Respondents / Respondents.

To,
M/S Sumathi Corporate Services Pvt. LTd., Hyderabad represented by, Sri G. Sukumar Reddy S/o Sri. Janardhan Reddy Age: Major Occ: Contractor, R/o Plot No.8, Durganagar Colony, Panjagutta, Hyderabad.

NOTICE

Whereas the Petitioner/ Claimantfiled the above case against you & others. The case is posted on 11-06-2024for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. RAVI,
Advocate,
Sangareddy.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST :: AT: MAHESHWARAM.
I.A.No.476 OF 2024
IN
I.A.No.1299 OF 2023
IN
I.A.No.848 OF 2023
IN
O.S.No.174 OF 2023

BETWEEN:
Manuka Veeraiah and another ... Petitioners/ Plaintiffs
AND
Smt.Surasani Sumathi Reddy and another ...Respondents/Defendants

To,
1.Smt.Surasani Sumathi Reddy W/o.Surya Prakash Aged about: 62 yrs, Occ:Government Employee, R/o.H.No.4-78/6, Street No.8, Habsiguda, Hyd.
...Respondent/Defendant No.1

Please take notice that the Plaintiffs have filed the above suit for Cancellation of Sale deeds vide Doct.No.1077/1998 dated 30.03. 1998, Doc No.1576/1999, Dated 20.03.1999 and Doct.No.2115/ 2016 dated 18.04.2016 against the Respondents/ Defendants in respect of Suit Schedule Property in OS No.174 of 2023 the Plaintiffs have filed amendment of pleading of the suit and the same has been posted for your appearance on 03-06-2024 and counter if any.
Hence, you are make it convenient to appear before the Hon'ble Court, **on 03-06-2024 at 10:30 AM.** Otherwise the matter will be decided against you.

\\By order of the court
M/s.G.CHANDRA SHEKAR REDDY
V. Kishan, Advocates
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad-79.
Cell :9391118889

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.325 OF 2024

BETWEEN:
SMT.SONTHI SESHA SITA RATHNAM And others ...PLAINTIFFS
AND
THE TAHSILDAR, Hayathnagar Mandal And another ...DEFENDANTS

To
All Concerned

NOTICE

The Plaintiffs herein had filed the above suit for declaration to declare the Plaintiffs as the LEGAL HEIRS of Late A.S.B. Sundar Rao @ A.S.B.Sundara Rao @ A.Sundar Rao against the Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said suit and the matter is posted **on 05.06.2024 at 10.30 a.m.** There fore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
A.NARSIMHA RAO,
ADVOCATE
Flat No.503, Sri Sai Residency, Behind Saibaba Kaman Prashanthnagar Colony, Vanasthalipuram, Hyderabad.
Phone:9849359848

IN THE COURT OF THE HON'BLE PRL, JUNIOR CIVIL JUDGE CUM ADDI. M.M. MEDCHAL-MALKAJGIRI DIST AT: L.B.NAGAR
O.S. No. 2322 OF 2022

Between:-
Shaik Lateef Ahmed and others Represented by GPA Holder Mohammed Khaleel Siddiqui ..... PETITIONER/Plaintiff
AND
RESPONDENTS/Defendants
G. Balraj and 16 others

To,
1)G. Venkatesh S/o Sri. G. Balalah, aged about: 49, Occ. Agriculture, H.NO. 3-88, Ankushapur Village, Gatkesar Mandal, Ranga Reddy district. Present Medchal-Malkajgeri District., Telangana state
2) G. Easwaraiah S/o Gundia Mallaih, aged about: 72 years, H. No. 3-88. Ankushapur Village, Gatkesar Mandal, Medchal-Malkajgeri District., Telangana state.
3). Sri. G. Bhaskar, S/o G.Eswaraiah aged about: 50 years, Occ: agriculture, H.No. 3-88 Ankushapur Village, Gatkesar Mandal, Medchal-Malkajgeri District., Telangana state.
4). Sri. G. Gandla Suresh S/o G. Eswariah aged about: 48years, H.No. 3-88 Ankushapur Village, Gatkesar Mandal, Medchal-Malkajgeri District, Telangana state.
5). Sri. B. Dayanand S/o Late B. Ramulu aged about: 54 years Occ: Business, R/o H.No. 1-5-38/17, Maruthi Nagar, Kothapet, Hyderabad Telangana state.
6). Sri. G. Sripathi S/o Sri. G. Chandraiah, aged about: 50 years, Occ: Business, R/o H.No. 11-13-98/1, Vasavi Colony, Astha Lakshmi Temple, Kothapet, Hyd
.....Defendants

Please take notice that the Plaintiff has filed the above suit for specific performance Vide OS No. 2322/2022 and the same is stand posted on 18-06-2024 for appearance of above named defendants. Hence you are directed to appear before the
If you the above named Defendants do not appear in the above said date either in person or through your Counsel, the case will be decided as per law.

Mirza Mahmood Ali Baig
Advocate
O/a: #8-1-43/1/A/2, 1" Floor Satya Colony, Shaikpet, 7 tombs Rd Hyderabad

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM-VI ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJIGIRI COURTS AT: L.B. NAGAR
I.A.NO. OF 2024
O.S.NO.792 OF 2023

BETWEEN:
MALOTH RADHA ...PLAINTIFF
AND
CH.BHOOPAL GOUD ALIAS CH.BIKSHAPATHI GOUD AND OTHERS ...DEFENDANTS

NOTICE

Take notice in OS 792 of 2023 filed by the plaintiff / petitioner against you all for perpetual injunction / Ad interim injunction, you are all hereby required to appear **on 11 June 2024 at 10:30 am** in person or by a pleader to answer all such questions on the date of hearing i.e. **on 11 June 2024 at 10:30 am** before the Hon'ble Additional Junior Civil Judge cum-VI Additional Metro politan Magistrate Medchal-Malkaj giri District Courts at L B Nagar.
1.Sri.Ch.Santosh Raja Goud S/o Bhupal Goud, aliasCh.Bikshapathi Goud aged 41 yrs, occupation: Business
2.Anil Raj S/o Not known C/o Ch. Santosh Raja Goud aged about 42 yrs, occupation: not known, Cell no.9700327777
3.Abhishek Yadav S/o Not known C/o Santosh Raja Goud, aged about 32 yrs, occupation: not known, Cell.no.9000009569
4.Akash Aheere S/o Not known C/o Santosh Raja Goud, aged about 43 yrs, occupation: now known, Cell no.9704674674
All the above from Sl.No.1 to 4 are the residents of H.No.Flat No.101, H.No.2-2-11/1, Bagh Amberpet, Hyderabad 500013, Telangana
...Respondent/Defendant 2 to 5
5.Smt M.S.Janardhana Bai W/o Late ME Satyanarayana aged about 61 yrs, occupation: retired employee.
6.Sri S.Vishal Raj S/o Late M.E. Satyanarayana, aged about 32yrs, occupation: business
7.Sri S.Varun Raj S/o Late M.E. Satyanarayana, aged about 30yrs, occupation: business
All the above Sl.No.5 to 7 are the residence of H.No.1-10-264/5, G3 Lane no.4, Brahmanwadi, Begumpet, Hyd, 500016, T.G
Take notice that in default of your appearance on the day mentioned in this summons i.e. **11 June 2024 at 10:30 am** the suit will be heard and determined in your absence. Given under my hand and the seal of the court this **19-04-2024**

-SD-
II ADDL JUNIOR CIVIL JUDGE CUM – VI ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJIGIRI COURTS AT L.B. NAGAR

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST : AT:MAHESHWARAM.
I.A.No.474 OF 2024
IN
I.A.No.1296 OF 2023
IN
O.S.No.174 OF 2023

BETWEEN:
Manuka Veeraiah and another ... Plaintiffs
AND
Smt.Surasani Sumathi Reddy and another ...Defendants

To,
1.Smt.Surasani Sumathi Reddy W/o.Surya Prakash Aged about: 62 yrs, Occ:Government Employee, R/o.H.No.4-78/6,Street No.8, Habsiguda, Hyderabad.
...Defendant No.1

Please take notice that the Plaintiffs have filed the above SUIT for Cancellation of Sale deeds vide Doct.No.1077/1998 dated 30.03.1998, Doc No. 1576/1999, Dated 20.03.1999 and Doct.No.2115/2016 dated 18.04. 2016 against the Defendants in respect of Suit Schedule Property and the Plaintiffs have filed amendment of pleading of the suit and the same has been posted for your appearance on 03-06-2024 and counter if any.
Hence, you are make it convenient to appear before the Hon'ble Court, **on 03-06-2024 at 10:30 AM.** Otherwise the matter will be decided against you.

\\By order of the court
M/s.G.CHANDRA SHEKAR REDDY
V. Kishan, Advocates
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad-79.
Cell :9391118889

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST :: AT: MAHESHWARAM.
I.A.No.475 OF 2024
IN
I.A.No.1298 OF 2023
IN
I.A.No.847 OF 2023
IN
O.S.No.174 OF 2023

BETWEEN:
Manuka Veeraiah and another ... Petitioners/ Plaintiffs
AND
Smt.Surasani Sumathi Reddy and another ...Respondents/ Defendants

To,
1.Smt.Surasani Sumathi Reddy W/o.Surya Prakash Aged about: 62yrs, Occ:Government Employee, R/o.H.No.4-78/6, Street No.8, Habsiguda, Hyd
...Respondent/Defendant No.1

Please take notice that the Plaintiffs have filed the above suit for Cancellation of Sale deeds vide Doct.No.1077/1998 dated 30.03. 1998, Doc No.1576/1999, Dated 20.03.1999 and Doct.No.2115/ 2016 dated 18.04.2016 against the Respondents/ Defendants in respect of Suit Schedule Property in OS No.174 of 2023 the Plaintiffs have filed amendment of pleading of the suit and the same has been posted for your appearance on 03-06-2024 and counter if any.
Hence, you are make it convenient to appear before the Hon'ble Court, **on 03-06-2024 at 10:30 AM.** Otherwise the matter will be decided against you.

\\By order of the court
M/s.G.CHANDRA SHEKAR REDDY
V. Kishan, Advocates
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad-79.
Cell :9391118889

గ్యారంటీల అమలుపై ప్రజా తిరుగుబాటు తప్పదు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- పార్లమెంట్ ఎన్నికల సరళిపై బీఆర్ఎస్ నేతలతో చర్చ



నవతెలంగాణ-ఆమనగల్

పార్లమెంటు ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, గ్యారెంటీల అమలుపై ప్రజా తిరుగుబాటు తప్పదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆమనగల్ పట్టణంలో స్థానిక నాయకులతో పాటు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులతో కలిసి ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళి, నియోజకవర్గంలో ఆయా పార్టీల బలాబలాలు, విజయ అవకాశాలపై చర్చించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించారని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలిచే స్థానాల్లో నాగర్ కర్నూల్ మొదటి స్థానంలో నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మలుపు తిప్పిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించబోతుందని పోలింగ్ సరళిని బట్టి తెలుస్తుందన్నారు. అదేవిధంగా దేశంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలో దేనికి ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ స్థానాలు వచ్చే పరిస్థితులు లేవని, ఈనేపథ్యంలో ప్రాంతీయ పార్టీలే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తాయని ఆయన తెలిపారు. పార్టీ విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో శ్రమించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు దోనాదుల కుమార్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, నాయకులు నాగిళ్ళ జగన్ చలిచీమల సతీష్, భాస్కర్, గణేష్, ఆనంద్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అదృశ్యం

నవతెలంగాణ-ఆమనగల్

ఓ మహిళ తన భర్తతో గొడవ పడి తన కూతురును వెంట తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ శివప్రసాద్ తెల్పిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలంలోని వాసుదేవ్ పూర్ గ్రామానికి చెందిన పాత్లావత్ రజిత ఈనెల 14 న సాయంత్రం భర్తతో గొడవ పెట్టుకొని ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. తన కూతురు నక్షత్రను కూడా తనతో పాటు తీసుకెళ్లింది.

ఈక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం భర్త చత్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
10
గురువారం | మే 16, 2024 | www.navatelangana.com

భూక్య సురేష్‌కు ఓయూ డాక్టరేట్ ప్రదానం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(ఇన్ఫర్మాటిక్స్) విభాగంలో యూనివర్సిటీ పీజీ కళాశాల సికింద్రాబాద్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్య సురేష్ డాక్టరేట్ పొందారు. ప్రొ.శ్యామ చంద్ర ప్రసాద్ పర్యవేక్షణ(గైడ్ షిప్)లో "సెక్యూరిటీ అండ్ ఎనర్జి బేస్డ్ పాత్ రౌటింగ్ ప్రొటోకాల్ ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్‌వర్క్స్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అప్లికేషన్స్ " అనే అంశంపై పరిశోధన పూర్తి చేయడంతో భూక్య సురేష్‌కు ఓయూ డాక్టరేట్ ప్రదానం చేశారు. తనకు విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులకు రుణపడి ఉంటానని, తన దివంగత తల్లిదండ్రులు భూక్య చందర్-సాలవ్వలకు డాక్టరేట్ అంకితం చేస్తున్నట్టు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పి.జి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.రవికుమార్, ప్రొ.మృదుల, ప్రొ.వెంకట్ దాస్, ప్రొ.సురేష్ కుమార్, ప్రొ.నరసింహా, ప్రొ.సుజాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజే శారు. పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కుటుంబసభ్యులు భూక్య సురేష్‌ను అభినం దించారు.

జంబో ఆఫర్‌ను ప్రకటించిన రాయల్ ఓక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫర్నిచర్ గృహాలంకరణ ఉత్పత్తులలో నగరంలో అగ్రగామిగా ఉన్న రాయల్‌ఓక్ ఫర్నిచర్ తమ హైదరాబాద్ స్టోర్‌లలో భారీ ఆఫర్‌ను ఆవిష్కరించింది. బంజారాహిల్స్, కూకట్‌పల్లి, అత్తాపూర్, రామచంద్ర పురం, నేరేడ్‌మెట్, వనస్థలిపురంలో ఉన్న రాయల్ ఓక్ ఫర్నిచర్ స్టోర్లలో 70 శాతం వరకు తగ్గింపును ప్రకటించింది. సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో చైర్మెన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ నగర ప్రజలు ఈ 70 శాతం ప్రత్యేక రాయితీ జంబో ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోఫాలు కేవలం రూ.19 వేల నుంచి ప్రారంభమవుతున్నాయని, చెప్పుకోదగిన రీతిలో బెడ్‌లు కేవలం రూ.14,990 వేలతో, డైనింగ్ సెట్‌లు రూ.19 వేలకు లభించనున్నట్టు తెలిపారు. రాయల్‌ఓక్ దాని ఉత్పత్తుల గురించి మరింత సమాచారం కోసం,దయచేసి royaloakindia.comను సందర్శించామని కోరారు.

ఓయూ స్విమ్మింగ్ పూల్ సిద్ధం

- 20న స్విమింగ్ పూల్ ప్రారంభం
- మొదలైన దరఖాస్తు పక్రియ..
- ఆలస్యమైనా.. అన్ని సౌకర్యాలతో ..
- ఆత్మ రక్షణకు ఈత అవసరం, నిబంధనలు పాటించాలి : డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్విమ్మింగ్ పూల్ (ఈత కొలను) ప్రారంభానికి సిద్ధమైంది. ఈ నెల 20న సోమవారం పూల్‌ను ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ నవ తెలంగాణకు వివరించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సౌకర్యాలతో..

స్విమ్మింగ్ పూల్ పొడవు 50 మీటర్లు, వెడల్పు 25 మీటర్లుగా ఉంది. 4 నుండి 7 మీటర్ల లోతు ఉండి 20 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగి ఉంటుంది. అన్ని అంత ర్జాతీయ ప్రమాణాలు, నిబంధనలతో నిర్వహించనున్నారు. 24 గంటల పాటుగా నీటిని ఫిల్టరేషన్ చేయనున్నారు. లిక్విడ్ హై ఫ్లో క్లోరైడ్ టీసీసీ 90 ఏ, కెమికల్ ను వినియో గిస్తున్నారు. పూల్‌కు వచ్చే వారి ఆరోగ్య సంరక్షణ కోసం పెద్దపీట వేస్తున్నారు.

ప్రత్యేక రక్షణ చర్యలకు నిబంధనలు..

ప్రత్యేక రక్షణ చర్యలకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. స్విమ్మింగ్ పూల్ కు వచ్చే వారు స్విమ్మింగ్ పూల్ డ్రెస్ ధరించి ,వచ్చే ముందు స్నానం చేసి రావాలి. విధిగా డాక్టర్స్ చేత మెడికల్ సర్టిఫికేట్ దరఖాస్తుకు జత చేయాల్సి ఉంది. విద్యార్థులు ఫీజుతో పాటుగా కాలేజ్ ఐడీ కార్డ్, మెడికల్ బోనఫైడ్ సర్టిఫికేట్ జత చేయాల్సి ఉంటుంది.

ఆస్తమ ,ఫీట్స్ , ఉన్న వారికి 7 సంవత్సరాలలోపు చిన్నపిల్లలను అనుమతించబోరు. ఇక ఈతరాని వారు 4 ఫిట్ లోతులోనే స్విమ్మింగ్ చేయాల్సిఉంది. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందే డైరెక్టర్ ప్రత్యేక చొరవతో ఐదుగురు లైఫ్ గార్డ్‌లను, ఒక మహిళ ,ఒక పురుషుడిను ముందస్తుగా అందుబాటులో ఉంచారు.

ఫిజు చెల్లించి ఈత కొట్టు

ఇక్కడ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టాలి అంటే అధి కారులు ప్రత్యేకంగా యూజర్ చార్జీలు ఈ విధంగా నిర్ణయించారు.

ఓయూ విద్యార్థులకు రూ. 100 , ఓయూ ఉద్యోగులకు రూ.750, ఇతరులకు రూ. 2000 , అఫిలియేటడ్ కళాశాలల వారికి రూ. 750 ఫిజు చెల్లించాల్సి ఉంటుంది. ఓయూ స్విమ్మింగ్ పూల్‌కు దరఖాస్తులు అందజేస్తున్నట్టు, ఇక ఫీజు ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని అధికారులు తెలిపారు. అలాగే రూ 100 స్విమింగ్ పూల్ వద్ద ఉన్న స్కానర్ ద్వారా స్కాన్ చేసి చెల్లించి దరఖాస్తు ఫారం పొందాల్సి ఉంది.

బ్యాచ్ ల వారిగా ఇలా

ఉదయం.. (పురుషుల కోసం)

1వ,బ్యాచ్ :- ఉదయం 6 నుంచి 6-40 ,
2వ, బ్యాచ్ : -6-45 నుండి 7 -25
3వ,బ్యాచ్ :-7-30 నుండి 8-10 వరకు
4వ,బ్యాచ్ :- 8-15 నుండి 8- 55 వరకు ,

ఇక మహిళల కోసం 5వ, బ్యాచ్ ను 9-20 నుండి 10 గంటల వరకు నిర్వహిస్తారు.

సాయంత్రం వేళ

6వ,బ్యాచ్ : - 3-30 నుంచి 4- 10 ,
7వ, బ్యాచ్ :- 4 -15 నుంచి 4 -55 వరకు
8వ,బ్యాచ్ :- 5-00 నుంచి 5-40 వరకు

ఇలా 8 బ్యాచ్ ల చొప్పున ప్రతీ బ్యాచ్‌కు 40 నిమిషాల సమయం కేటాయించారు.

ఇక 1వ భాగంలో కొలనును స్విమ్మింగ్ నేర్చుకునే వారికి (లెర్నర్స్), 2వ భాగం పూల్‌లో ప్రాక్టీసర్ల కోసం , 3వ భాగంలో ఈత వచ్చిన వారికి ప్రవేశం కల్పించారు.

ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్యానికి పెద్దపీట..



ఇక్కడి వచ్చే వారి ఆరోగ్యానికి, వారి సంరక్షణ కు పెద్దపీట వేస్తున్నాము. ఈత వచ్చి ఉండటం అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమింగ్ పూల్ నిర్వహిస్తున్నాం. ఈత ఫిట్‌నెస్ కోసం కాకుండా ఆత్మరక్షణ కోసం అవసరం ఉంది. అందరి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి. కోచ్ , లైఫ్ గార్డ్‌ల ఆదేశాల ప్రకారమే కొలనులో వ్యవహరిస్తే మంచిది.

- ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్

నాలలో శవం కలకలం..!

- జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు



నవతెలంగాణ - బంజారాహిల్స్

వ్యర్థాలతో నిండిపోయిన నాలలో ఓ మృతదేహం కనిపించ డం ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆనంద్ నగర్ కాలనీలోని ఓ ప్రయివేటు స్కూలు సమీపంలోని నాలాలో గుర్తు తెలియని ఓ యువకుడు వ్యర్థాలలో కూరుకు పోయి తల బాగా మాత్రమే పైకి తేలుతూ కనిపించింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతి కష్టం మీద వ్యర్థాల మధ్యలో నుంచి అతడిని బయటకు తీయగా.. అప్పటికే అతడు మృతి చెందినట్టు గుర్తించారు. వ్యర్థాల కోసం దిగి, అందులో కూరుకుపోయి మతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి చేతిపై రాజు, సునీత, రాధా, సిరివెన్నల అని పచ్చబొట్టు ఉంది. నల్లరంగు జీన్స్, షర్టు ధరించిన ఈ యువకుడి వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు పోలీసు స్టేషన్‌లో సంప్రదిం చాలని కోరా రు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానలోని మార్చురీకి తర లించారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారం రోజులుగా వ్యర్థాలు అలాగే పడి ఉన్నాయి : స్థానికులు

వారం రోజుల కిందట కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఆనంద్ నగర్ కాలనీలోని నాసర్ స్కూల్ సమీపంలో ఉన్న నాలాలో చి 15 అడుగుల ఎత్తు వరకు పెద్ద ఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికులు చెబుతున్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఆ వ్యర్థాలను తొలగించకపోవడంతో వ్యర్థాల కింద ఉన్న నీరు కనిపించక ప్రమాదవశాత్తు యువ కుడు నాలాలో పడి మృతి చెంది ఉంటాడని, జీహెచ్‌ఎంసీ నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు విద్యార్థుల నుంచి వివిధ కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు నాంపల్లి మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల (ఉర్దూ మీడియం)ప్రిన్సిపాల్ యు అనిత తెలిపారు. బుధవారం నాంపల్లిలోని మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాలలో (ఉర్దూ మీడియం, వోకేషనల్ ఇంగ్లీష్ మీడియం) విద్యార్థినీలకు ఇంటర్మీడియట్ దరఖాస్తుల ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఛాంబర్‌లో మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులకు దరఖాస్తులు అందించి స్వీకరిస్తున్నట్టు తెలిపారు. తమ కళాశాలలో ఉర్దూ మీడియాం, ఇంగ్లీష్ మీడియంలో వోకేషనల్ కోర్స్‌లు ఉన్నాయని తెలిపారు. ఉర్దూ మీడియంలో విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సులు ఉన్నాయని ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు కళాశాలలో దరఖాస్తులు పొంది దరఖాస్తు ఫారంలో తాము ఏ కోర్సులలో చేరాలనుకుంటున్నారో ఆ కోర్సు వివరాలను రాసి, దరఖాస్తు తో పాటు ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, రెండు పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు తో జత చేసి కళాశాలలో అందజేయాలని సూచించారు. ఇంగ్లీష్ ఒకేషనల్ కోర్సులు ఓకే కోర్స్, ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎఫ్) కోర్స్, సీఎస్‌ఈ కోర్స్ లలో చేరే విద్యార్థుల నుంచి దర ఖాస్తు స్వీకరిస్తున్నామన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులు చేరవచ్చని సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోతే చర్యలు తీసుకుంటాం

- చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేకుండా రోడ్ల పైన తిరుగుతున్న వాహనదారులను గుర్తించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ల పైన నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేకుండా వాహనాలపై సంచరిస్తున్న వాహనదా రులను గుర్తించి వారిని పట్టుకుని కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.ప్రజలందరూ వాహనాలకు తప్పనిసరిగా సరైన నెంబర్ ప్లేట్ ఉంచి వాహనాలు నడపాల్సిందిగా సూచించారు, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



- హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్..

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్లంబింగ్ ఎలక్ట్రికల్ సొల్యూషన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న సావరియ పైప్స్ పేదలకు ఆహార పంపిణీ కోసం హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్‌కు రూ.16.5 లక్షల విలువైన ఎలక్ట్రికల్ వాహనాన్ని అందజేసింది. ఉదార భావాన్ని చాటుకునవారికి ప్రెసిడెంట్ సత్య గౌర చంద్ర దాస ప్రభుజీ (M.Tech, IIT% చెన్నై), కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని స్విచ్ మొబిలిటీ తయారీ సంస్థ నుంచి 1700 కిలోల పేలోడ్‌తో తయారుచేయబడిన మొట్టమొదటి ఎలక్ట్రికల్ వాహనమని, కార్పొరేట్ సామాజిక బాధ్యతతో స్థిరమైన కార్యక్రమాల పట్ల సావరియ పైప్స్ నిబద్ధత ఈ విరాళం ద్వారా వెళ్లడైందని తెలిపారు. అనంతరం సావరియ పైప్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుజిత్ అగర్వాల్ మాట్లాడుతూ.. "సమాజానికి తిరిగి ఇవ్వడం అనే ఒరవడిని సావరియ పైప్స్ యాజమాన్యం అవలంభిస్తుందని హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్‌తో తాము భాగస్వామ్యవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

బోరబండలో కత్తిపోట్లతో మృతదేహం లభ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

కత్తిపోట్లతో ఓ యువకుడు మృతి చెంది పడి ఉన్న సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్మికనగర్ బస్టాండ్ వద్ద గల నిమ్స్ మే (కేంద్ర ప్రభుత్వ స్థలం)మైదానంలో 25 నుండి 30 సంవత్సరాల వయసు గల యువకుడు చెట్ల పొదల మధ్యలో కత్తిపోట్లకు గురై మృతి చెంది కనిపించాడు. బుధవారం ఉదయం స్థానికులు గుర్తించి బోరబండ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకట్ రమణ, బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్, సిబ్బంది కలిసి మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ టీంలు కూడా చేరుకుని మృతదేహం పడి ఉన్న ప్రదేశాన్ని పరిశీలించాయి. మృతుడు స్మార్ట్ ఫోన్ చేతిలో పట్టుకొని చనిపోయి కనిపించాడు. పోలీసులు పరిశీలిస్తున్న సమయంలో కూడా మృతుని చేతి లోని ఫోను మోగినట్టు సమాచారం. హత్య మంగళవారం రాత్రి జరిగి ఉంటుందని తెలుస్తోంది. మృతుడి ఒంటిపై ఏడు కత్తిపోట్లు ఉన్నాయి. అతను ఎల్లో టీ షర్టు, బ్లాక్ షార్ట్ వేసుకొని ఉన్నాడు. మృతుని జేబులో యాక్టివా బైక్ తాళాలు ఉన్నట్టుగా గుర్తించారు. మృతుని కాలుపై టాటూ కూడా ఉన్నట్టు తెలిసింది. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బోరబండ పోలీసులు దర్యాప్తు చేయగా చనిపోయిన వ్యక్తి యూసుఫ్ గూడా డివిజన్ వెంకటగిరి నివాసి చుక్క చెన్నయ్య అని, అతని వయసు 32 సంవత్సరాలు అని, సినిమాలో మేకప్ బాయ్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. మృతుడి ఫోన్ ఆధారంగా నేరస్తులను గుర్తించి పట్టుకుం టామని బోరబండ ఇన్‌స్పెక్టర్ వీర శేఖర్, ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు.

ఓటింగ్ సరళిని సీఎంకు వివరించిన నాగభూషణం



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల పనితీరు, జరిగిన ప్రచారం , నాయకులు చేసిన కృషి, ఓటిం గ్ సరళి తదితర అంశాలకు సంబంధించి కాంగ్రెస్ అంబర్‌పేట నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జి నాగభూషణం బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నివేదించారు. ఈ సందర్భంగా నాగభూషణం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో అమలు చేసిన ఐదు గ్యారంటీలతో పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని సీఎంకు చెప్పినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని మైనార్టీ ఓటర్లు ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు ఓట్లు వేశారని, దీంతో దానం నాగేందర్ గెలుపునకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని సీఎంకు తెలియజేసినట్టు చెప్పారు. అంబర్ పేటలో కాంగ్రెస్‌కు మెజార్టీ ఓట్లు పడేవిధంగా నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీ హనుమంతరావు , నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సి రోహిన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో పోలైన ఓట్లలో దానం నాగేందర్ కు మెజార్టీ ఓట్లు రావడం జరిగిందని సీఎం కు చెప్పినట్టు వివరించారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసినట్టు చెప్పారు.

'సేవా భావం ఉన్నవారికి వయస్సు పెరగదు'



నవతెలంగాణ-కల్చరల్

సాహితీ సేవ కళా ప్రక్రియలు లేదా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే వారికి వయస్సు పెరగదు.. నిత్య యవ్వనులుగా ఉంటారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు చిక్కా దేవదాస్‌కు 50 ఏండ్లు దాటినా ఉత్సాహం గా ఆరోగ్యంగా ఉండటానికి కారణం వారి సాహితీ సేవా కార్యక్రమాలు అని పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై కళా నిలయం సాంస్కృతిక సంస్థ ఓంకార్ సత్సంగం నిర్వహణ లో చేనేత సామాజిక ఉద్యమ జాతీయ నాయకుడు చిక్క దేవదాసు జన్మ దిన సందర్భంలో ఆయనకు సహస్ర సేవా ధురేణుడు బిరుదు తో సత్కరించారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ అధ్యాత్మిక సాహితీ సామాజిక సేవా కార్యక్ర మాలు విస్తృతంగా దేవదాసు చేపట్టి చేనేత కార్మికుల యోగ క్షేమాలు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అధ్యక్షత వహిం చిన విద్యా వేత్త చందు ఆంజనేయులు మాట్లాడుతూ మన స్సు మేధస్సు కలుస్తే ప్రతిభ రాణిస్తుందన్నారు. దేవదాసు మానవీయత కలవారని ప్రశంసించారు. విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి సుంకర సత్యనారాయణ పాల్గొన్న కవి చుక్కా రామదాసు పద్య కుసుమాలతో దేవ దాసును అభినం దించారు. సురేందర్ స్వాగతం పలుకగా సంస్థ అధ్యక్షులు పుష్ప వందన సమర్పణ చేశారు

వైద్య సేవల్లో నర్సుల పాత్ర కీలకం





నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వైద్య సేవల్లో నర్సుల పాత్ర కీలకమని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులతో సమానంగా నర్సులు సేవలందించిందినట్టు గుర్తు చేశారు. రోగుల పట్ల సేవా భావంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ సూర్య శ్రీ, సివిల్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్తర్, రజియా, హెల్త్ ఇన్ స్పెక్టర్ పాలిన, సూపర్వైజర్ సహేదా, ఐసీఎస్ ఆఫీసర్ శైలజ, హెడ్ నర్సింగ్ ఆఫీసర్లు శోభారాణి, ఊర్మిళాదేవి అంజలినా, నర్సింగ్ ఆఫీసర్‌లు ఎం జయలీల, సైదమ్మ కే జ్యోతి గంగాసాగర్, విజయలక్ష్మి పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రామ్ వాటర్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

సీతఫలమండిలోని బాట షోరూమ్ నుంచి సుభాష్ చంద్రబోస్ నగర్ వరకు జరుగుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పైప్ పనులను సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ బుధవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. సుభాష్ చంద్రబోస్ నగర్ వద్ద మట్టితో కురుకపోవడంతో స్ట్రామ్ వాటర్ లైన్ ఉప్పొంగుతున్నదని ఫిర్యాదులు రాగా ఈ సమస్యను పరిష్కరించడానికి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలని ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సూచించారు. ఎంపీ ఎన్నికల ముందే మంజూరు అయినట్టు తెలిపారు.

నాట్య గురువు స్నేహ రామచందర్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం



నవతెలంగాణ-కల్చరల్

హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ శాస్త్రీయ నాట్య గురువు స్నేహ రామచందర్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. ఇండోనేసియా రాజధాని బాలి నగరం లోని విశ్వవిద్యాలయంలో సంగమం గ్లిబెల్,ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్(ఐసీసీఆర్) నిర్వహణలో తమ శిష్య బృందంతో నృత్య ప్రదర్శన చేసినట్లు నిర్వహకులు పంచనాధం,నవీన్ మేఘా వల్ లు తెలిపారు. బాలి రాజు డాక్టర్ అరివేద కర్ణ పాల్గొని ప్రతిష్టాత్మక మహా బాలి అవార్డ్ తో స్నేహ రామచందర్‌ను సత్కరించారు

పోటా పోటీ పద్యాలాపనతో కృష్ణ రాయబారం



నవతెలంగాణ-కల్చరల్

తిరుపతి వేంకట కవులు రచించిన పాండవో ద్యోగ విజయాలు లోని కృష్ణ రాయబారం ఘట్టం జన రంజకం. శ్రీ కృష్ణుని పద్యాలు దుర్యోధనుని సమాధానం అత్యంత ఆసక్తి కలిగిస్తాయి. రాష్ట్ర చలనచిత్ర రంగస్థల అభివృద్ధి సంస్థ సౌజన్యంతో భాస్కర కళా సామ్రాజ్యం వారిచే కొత్త పేట లోని అష్ట లక్ష్మీ దేవాలయ ప్రాంగణం లో కృష్ణ రాయబారం నాటకం కుందుర్తి వెంకట కృష్ణ నిర్వహణలో ప్రదర్శించారు. కృష్ణుని గా వెంకట కృష్ణ, దుర్యోధనుని గా పులి కృష్ణ మూర్తి అభినయం పద్యా లాపన ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. కర్ణునిగా మల్లాది వెంకట రమణ, వికర్ణుని గా వెంకటేష్ విదురునిగా పొత్తూరి సుబ్బా రావు, ధృతరాష్ట్రునిగా గురు స్వామి, ఇతర పాత్రల్లోని నటులు నాటకాన్ని రక్తి కట్టించారు. అనంతరం జరిగిన సభలో అష్టలక్ష్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్ర శేఖర్ రావు, న్యాయవాది అయ్యదేవర రామకృష్ణ,కవి సోమంచి రామకృష్ణ, వల్లూరి శ్రీనివాస్ రావు చాగంటి సాయి లక్ష్మి తదితరులను నిర్వాహకులు సత్కరించారు

పరగడుపున ఇవి తినొద్దు...

రోజూ ఉదయం మనం తీసుకొనే ఆహారం ఆరోగ్యంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.. రోజూ మొదలయ్యే సమయంలో బలమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినే ఆహారం మనల్ని రోజంతా ప్రభావితం చేస్తుంది.. అందుకే పరగడుపున కొన్ని ఆహారాలను అస్సలు తీసుకోవద్దని నిపుణులు నిపుణులు చెబుతున్నారు.. అవేంటో ఒకసారి చూద్దాం..

చక్కెరలు ఎక్కువగా ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిది కాదు.. కృత్రిమ రుచులు, రంగులతో కూడిన ఆహారాలను తినడం మాను కోండి. వీటిని తినడం వల్ల కేలరీలు పెరుగు తాయి.. దాంతో బరువు పెరుగుతారు..ఫ్రైస్, నూనెలో వేయించిన ఆహారాలను అస్సలు తీసుకోవడం మంచిది కాదు.. ఎందుకంటే సరిగ్గా జీర్ణం కాదు.. దాని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకా శాలు, ఉదయాన్నే కృత్రిమ రుచులు, స్వీటెనర్లతో కూడిన పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఇంకా ఎక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు..

క్యారెట్‌తో కమ్మగా...




క్యారెట్.. మనం నిత్యం ఉపయోగించే కూరగాయల్లో ఒకటి.. దీన్ని పచ్చిగా తిన్నా చాలా రుచిగా ఉంటుంది. అంతేకాదు.. ఇందులో పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. క్యారెట్ తినటం వల్ల ఆరోగ్యం, చర్మం రెండింటికీ మేలు చేస్తుంది. క్యారెట్‌లో విటమిన్ ఏ, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్, కాల్షియం వంటి మూలకాలు పుష్కలంగా లభిస్తాయి. అంతే కాకుండా ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఏ కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. క్యారెట్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఎందుకంటే క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఎన్నో ప్రయోజనాలున్న ఈ క్యారెట్‌తో చేసే వెరైటీ రెసిపీలను చూద్దాం...

క్యారెట్ హల్వా

కావలసిన పదార్థాలు : క్యారెట్ – ఒక కేజీ. చిక్కటిపాలు – ఒక కప్పు, చక్కెర ఒక కప్పు, నెయ్యి కొద్దిగా, యాలుకల పొడి, గార్నిష్ కోసం డ్రై ఫ్రూట్స్.

తయారీ విధానం : క్యారెట్లను కడిగి పై పొట్టు తీసుకోవాలి. క్యారెట్ హల్వా కోసం ఒక్కో



క్యారెట్‌ను తురమడానికి చాలా సమయం పడుతుంది. అలా కాకుండా సులభంగా క్యారెట్‌ను తురమాలంటే క్యారెట్‌ను చిన్న ముక్కలుగా కట్ చేసుకొని ముక్కలు బరకగా అయ్యేట్టుగా మిక్రీలో గ్రైండ్ చేసుకోవాలి.

తరువాత ప్యాన్‌లో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యిని వేసి అందులో తురిమిన క్యారెట్‌ను వేసి రెండు నిమిషాల వరకు బాగా కలుపుకోవాలి. క్యారెట్ పచ్చి వాసన పోయేంత వరకు, కొంచం బ్రౌన్ కలర్‌లో వచ్చేంతవరకు అలాగే కలుపుకోవాలి.

ఒక కప్పులో చిక్కటి పాలను తీసుకోవాలి. ప్యాన్‌లో ఫ్రై అవుతున్న క్యారెట్‌లో ఆ పాలను పోసి కలుపుకోవాలి. పాలు, క్యారెట్ రెండింటినీ మీడియం ఫ్లేమ్ మీద అరగంటపాటు ఉడికించుకోవాలి. మెత్తగా ఉడికిన తర్వాత అందులో ఒక కప్పున్నర చెక్కర వేసుకోవాలి. రెండింటినీ బాగా మిక్స్ చేయాలి. ఇలా 20 నిమిషాల పాటు కలుపుకోవాలి. చెక్కర పాకం, పాలు, రెండూ ప్యాన్‌లో మిగలకుండా క్యారెట్‌లో కలిసిపోయేంత వరకు మీడియం ఫ్లేమ్‌పై వుంచి కలుపుకుంటూ ఉండాలి.

తరువాత రెండు టేబుల్ స్పూన్ల కోవాను యాడ్ చేసుకోవాలి. టేస్ట్ కోసం యాలాకుల పొడి, తరుమిన డ్రైఫ్రూట్‌ను వేసుకోవాలి. క్యారెట్ హల్వా కొంచెం ఎర్రగానే ఉంటుంది కాబట్టి ఎలాంటి కలర్‌ను యాడ్ చేసుకోవాల్సిన అవసరం లేదు.

దోసె

కావలసిన పదార్థాలు : బియ్యం – ఒక కప్పు మినప్పప్పు – ఒక కప్పు, తురిమిన క్యారెట్ – ఒక కప్పు, పసుపు – అర స్పూను, కారం – అర స్పూను, వెల్లుల్లి పేస్టు – ఒక స్పూను,అల్లం పేస్ట్ – ఒక స్పూను, నూనె – సరిపడా, జీలకర్ర – ఒక స్పూను, ఉప్పు – రుచికి సరిపడా, నీళ్లు – తగినన్ని

తయారీ విధానం : బియ్యం, మినప్పప్పును శుభ్రంగా కడిగి విడివిడిగా మూడు గంటల పాటు



నానబెట్టాలి. తరువాత మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకొని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దాన్ని రాత్రంతా వదిలేయాలి. దీనివల్ల ఆ పిండి పులుస్తుంది. మరుసటి రోజు దోశ పిండిని బాగా కలిపి రుచికి సరిపడా ఉప్పు, నీరు కలుపుకోవాలి. ఇప్పుడు స్టఫింగ్ కోసం క్యారెట్‌ను రెడీ చేసుకోవాలి. ఒక స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేసి ఒక కప్పు తురిమిన క్యారెట్ ను వేసి బాగా వేయించాలి.

అందులోనే పసుపు, జీలకర్ర, అల్లం వెల్లుల్లి పేస్టు, కారం వేసుకొని బాగా ఫ్రై అయ్యేలా చూడాలి. కాస్త ఉప్పును కూడా వేసుకోవాలి. నాలుగు నిమిషాల పాటు వేయించాక మిక్సీలో వేసి పేస్టులాగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేసుకోవాలి. మసాలా దోశకు ఎలా అయితే ఆలూ కూర చేస్తారో క్యారెట్ దోశకు అలాగే ఈ క్యారెట్ మిశ్రమాన్ని చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి ఆయిల్ రాసి దోశను వేసుకోవాలి. దోశ మీద ఈ క్యారెట్ మిశ్రమాన్ని ఒక రెండు టేబుల్ స్పూన్లు వేసి దోశ అంతా పరుచుకునేలా చేయాలి. బాగా కాలాక దోశను ప్లేట్లోకి తీసుకోవాలి. ఈ దోశలో అదనంగా క్యారెట్‌ని వినియోగించాం కాబట్టి సాధారణ దోశతో పోలిస్తే ఇది చాలా టేస్టీగా ఉంటుంది.

పరాటా

కావలసిన పదార్థాలు :

క్యారెట్ తురుము – రెండు కప్పులు, గోధుమపిండి – నాలుగు కప్పులు, ఉప్పు – రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు – అరకప్పు, అల్లం తరుగు – ఒక స్పూను, ఉల్లిపాయ తరుగు – అరకప్పు, పచ్చిమిర్చి తరుగు – ఒక స్పూను, నెయ్యి – తగినంత,



తయారీ విధానం :

క్యారెట్లు, ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీర... అన్నీ సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్ద గిన్నె తీసుకొని అందులో గోధుమపిండి వెయ్యాలి. రుచికి సరిపడా ఉప్పును కలుపుకోవాలి. తురిమిన క్యారెట్లు, ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసుకోవాలి. అలాగే నీరు కలిపి చపాతీ పిండిలా వచ్చేలా తయారుచేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమం నుండి చిన్న భాగాన్ని తీసుకొని గుండ్రంగా బంతిలా చేసి ఒత్తుకోవాలి. స్టవ్ మీద పెనం పెట్టి నెయ్యి వేయాలి. నెయ్యి వేడెక్కాక ఒత్తుకున్న చపాతీని రెండు వైపులా కాల్చుకోవాలి. అంతే క్యారెట్ పరాటా రెడీ అయినట్టే. ఇది చాలా రుచిగా ఉంటుంది. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది.

మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు :

క్యారెట్ తరుగు – ముప్పావు కప్పు, యాలకుల పొడి – చిటికెడు, పాలు – ఒక కప్పు, బాదం



తరుగు – మూడు స్పూన్లు, కోవా – రెండు స్పూన్లు

తయారీ విధానం :

క్యారెట్‌ని శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. బాదం పప్పులను నాలుగు గంటల పాటు నానబెట్టి దాని పైన ఉన్న తొక్కను తీసేయాలి. ఇప్పుడు స్టవ్ మీద ఒక గిన్నె పెట్టి పాలు పోయాలి. పాలు బాగా మరగనివ్వాలి. అలా మరుగుతున్నప్పుడు తరిగిన బాదం, క్యారెట్ తరుగు, యాలకుల పొడి వేసి కలపాలి. అలాగే కోవాను కూడా వేయాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని చల్లారాక మిక్సీలో వేసి ఒకసారి రుబ్బుకోవాలి. పైన యాలకుల పొడిని చల్లుకోవాలి. అంతే టేస్టీ క్యారెట్ మిల్క్ షేక్ రెడీ. గ్లాస్‌లో పోసుకుని సర్వ్ చేసుకోవటమే. ■

హై బీపీతో బాధపడుతున్నారా?



మారుతున్న కాలానుగుణంగా మనిషి జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. సరైన తిండి తినకపోవటం, సమయానికి నిద్ర లేకపోవటంతోపాటు పని ఒత్తిడి తోడవుతున్నది. ఫలితంగా మనిషి శరీరంలో హై బ్లడ్ ప్రెజర్ ఇబ్బంది పెడుతుంది. అలా జరిగినప్పుడు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

దీంతో పక్షవాతం, హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వర్క్ ప్రెజర్‌ని కంట్రోల్ చేసుకుంటే దీని ప్రమాదం నుండి తప్పించుకోవచ్చునని అంటున్నారు. సాధ్యమైనంత వరకు అధిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానికి నిద్ర, వ్యాయామం, సరైన ఆహారం ఉండాలంటున్నారు.

ఒకప్పుడు యువత ఆటలు ఆడేందుకు ఎక్కువ సమయం కేటాయించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవటంతో కూర్చున్న చోట నుంచి కదలకుండా ఫోన్ లోనే ఆటలు ఆడుతున్నారు. దీంతో శరీరానికి కావాల్సిన వ్యాయామం అందటం లేదు. పైగా ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తినటంపై ఆసక్తి కనబరుస్తున్నారు. అందులో ఆయిల్ క్వాలిటీ గా లేకపోవడం, స్వీట్ షుగర్‌ను ఎక్కువగా వాడటంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయని ఇవన్నీ బ్లడ్ ప్రెజర్ పెరిగేందుకు ఓ కారణమని కూడా అధ్యయనాలు చెబుతున్నాయన్నాయి. హై బ్లడ్ ప్రెజర్‌కి కారణానికి దారితీస్తున్న వాటికి దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. హై బ్లడ్ ప్రెజర్ కు సంబంధించిన లక్షణాలు ఏమైనా కనిపించినట్లే వెంటనే సమీపంలోని వైద్యులని కలిసి తగిన మందులు, జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

బీజేపీకి బాయ్‌కాట్ భయం

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ చీఫ్ సునీల్ జాఖర్ మే 6న ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సిబిన్‌కు ఫిర్యాదు చేశారు. భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం ప్రచారం చేసే హక్కును కల్పించటంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. హర్యానాలో గత వారం, కోపోద్రిక్తులైన రైతులు బీజేపీ సోనిపట్ అభ్యర్థి మోహన్ లాల్ బడోలీ ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. అశోక్ తన్వర్ (సిర్సా), రంజిత్ చౌతాలా (హిసార్), అరవింద్ శర్మ (రోహతక్), మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ (కర్నాల్) వంటి ఇతర బీజేపీ అభ్యర్థులు రైతుల నుంచి నల్ల జెండాలు, నినాదాలను ఎదుర్కొన్నారు.

బీజేపీ నేతలకు రైతు నిరసనల ఎఫెక్ట్‌తో ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ధరంపాల్ గోందేర్ (నీలోఖేరి), రణధీర్ గోలన్ (పుండ్రి), సోంబీర్ సాంగ్వాన్ (దాద్రీ) కాంగ్రెస్‌లోకి వెళ్లారు. వారి మార్పు రాష్ట్రంలో నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి సంక్షోభాన్ని రేకెత్తించింది. బీజేపీని బహిష్కరించాలని పిలుపునిచ్చే పోస్టర్లు మార్చి చివరిలో మాల్వా గ్రామాల్లో కనిపించడం ప్రారంభించాయి. అయితే, ప్రస్తుత ఆందోళనకు 2020 వ్యవసాయ ఆందోళనకు నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా చీలిక బృందం నాయకత్వం వహిస్తుండటంతో అది ఇంతటి తీవ్రతకు దారి తీస్తుందని ఎవరూ ఊహించలేదు.

అమృత్‌సర్ బీజేపీ అభ్యర్థి, మాజీ దౌత్యవేత్త తరంజిత్ సింగ్ సంధుకు ఏప్రిల్ 6న అజ్నాలా గ్రామీణ ప్రాంతంలో రైతులు నల్ల జెండాలు చూపారు. లూథియానా నుంచి ఇప్పుడు అదే స్థానం నుంచి బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్న కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా రైతుల ఆగ్రహానికి గురయ్యారు.

బీజేపీకి గ్రామీణ ఓట్లు అవసరం

బీజేపీకి కొంత వరకు పట్టణాల్లో పట్టున్నది. బీజేపీ ఒకప్పటి మిత్రపక్షం శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడీ)కి గ్రామీణ ప్రాంతాల్లో బలం ఉన్నది. అయితే, వివాదాస్పద వ్యవసాయ చట్టాల కారణంగా ఈ రెండు పార్టీల మధ్య పొత్తు బీటలువారింది. దీంతో బీజేపీకి పంజాబ్‌తో పాటు హర్యానాలోని గ్రామీణ ప్రాంతాల్లోని ఓటు కీలకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పంజాబ్ రాష్ట్ర జనాభాలో 67.4 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. 37.5 శాతం మంది మాత్రమే నగరాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. గత దశాబ్దంలో పట్టణ జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ.. ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లోనే గణనీయంగా ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రైతు నిరసనల నేపథ్యంలో బీజేపీకి గ్రామీణ ప్రాంత ఓటరు నుంచి ఎదురుదెబ్బ తగిలే అవకాశమున్నదని వారు ంచనా వేస్తున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ..అకాళీల పొత్తులో భాగంగా 13 సీట్లలో రెండింటినీ, 9.7 శాతం ఓట్ షేర్‌ను సాధించింది. వ్యవసాయ ఆందోళన, దాని విభజన తర్వాత 2022 అసెంబ్లీ ఎన్నికలలో, అది 117 సీట్లలో రెండింటిని గెలుచుకున్నది. దాని ఓట్ల శాతం 6.7 శాతానికి పడిపోయింది.

ఇండియాబ్లాక్ బలపడింది

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. మీ భావజాలానికి తగిన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఎక్కడుంది. ఎవరైనా బీజేపీ అగ్రనాయకుడు నాయకుడు పోటీ చేస్తుంటే.. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకొంటున్నారు. హైదరాబాద్‌లో ఓ మహిళా అభ్యర్థి బుర్ఖాలు తీయించి ఓటర్లను పరీక్షిస్తోంది. దీనిని ఎన్నికలు స్వేచ్ఛగా జరగడం అంటామా..?" అని ఖర్గే ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ఇండియా వేదిక యూపీలో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. "మీడియాకు జూన్ 4 నుంచి స్వర్ణయుగం ప్రారంభం కానుంది. బీజేపీ తన ప్రతికూల ప్రచారంలో తానే ఇరుక్కొంది. ఇండియా బ్లాక్ యూపీలో 79 స్థానాల్లో విజయం సాధించనుంది" అని పేర్కొన్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి

(మొదటిపేజీ తరువాయి)

ఎటువైపు మరలిందనేది తేలటం లేదు. ఎవరి వైపు మొగ్గు చూపారో చెప్పడానికి ఓటర్లు కూడా ఇష్టపడట్లేదు. దీంతో నియోజకవర్గాల్లో ఓటింగ్ సరళి ఏంటి? ఏయే ప్రాంతాల్లో ఎక్కువ పోలింగ్ నమోదైంది? అక్కడి స్థానిక పరిస్థితులు ఎవరికి అనుకూలంగా ఉన్నాయి? సామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారు? ఎవరి వైపు ఓటర్లు మొగ్గు చూపారు? అనే దానిపై ఆయా వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఇంటలిజెన్స్ అధికారులకు కూడా ఓటరు నాడి అంతుచిక్కడం లేదు. ఓటర్లకు తెలియకుండానే వారు ఎవరివైపు మొగ్గుచూపారనే దాన్ని రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు పిచ్చాపాటి మాట్లాడుకోవడంపైనా దృష్టిపెట్టారు. 'రాష్ట్రంలో పోలింగ్ సరళిని బట్టి చూస్తే తొమ్మిది నియోజకవర్గాల్లో నెక్ టూ నెక్ ఎన్నికలు జరిగాయి. ఆ నియోజకవర్గాల్లో పోటీ హోరాహోరిగా ఉంది. ఎవరు గెలిచినా తక్కువ మెజార్టీతో గెలిచే అవకాశముంది. ఈ విషయం ఉన్నతాధికారులకు చెబితే అస్సలు ఒప్పుకోవడం లేదు. ఈ విషయం అందరూ చెబుతారు. ఎవరికి గెలుపు అవకాశాలున్నాయనే విషయంపై కచ్చితత్వంతో తెలుపండి అంటూ వారు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మంగళవారం ఓ రౌండ్ తిరిగాం. అయినా, ఓ నిర్ధారణకు రాలేకపోయాం. ఈ రోజు మరోసారి నియోజవర్గం మొత్తం మళ్లీ ఆరా తీస్తున్నాం' అని ఓ ఇంటలిజెన్స్ అధికారి చెప్పడం కొసమెరుపు. వారంతా హోటళ్లు, పార్కులు, ఆయా ప్రాంతాల్లోని చౌరస్తాల్లో యువత నుంచి పండు ముసలి వరకు కనిపించిన వారినల్లా ఓటు ఎవరికి వేశారనే అంశంపై ఆరా తీస్తున్నారు.

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కూడా ఓటింగ్ సరళిపై పోలింగ్ కేంద్రాల వారీగా సమీక్షించుకుంటున్నారు. ఆ పోలింగ్ కేంద్రంలో ఎన్ని ఓట్లు పోలయ్యాయి? ఎవరెవరు ఓటేశారు? ఆ ఓటు ఎక్కడ పడే అవకాశముంది? యువత ఏమనుకుంటున్నారు? గ్రామాలు, పట్టణాల్లోని తమ సామాజిక తరగతి వారు ఓటు వేశారా? లేదా? ఏయే అంశాల్లో వెనుకబడ్డాం?' ఇలా అన్ని అంశాలపై గ్రామం, బూతు వారీగా నేతలను పిలిపించుకుని అభ్యర్థులు లెక్కలు తీస్తున్నారు. చాలా చోట్ల బీఆర్ఎస్ ఓటింగ్ తమ వైపు మొగ్గుచూపిందనీ, జాతీయ అంశాలు, దేశభద్రత, మోడీ హవాతో తమ పార్టీకి అధిక సీట్లు వస్తాయని బీజేపీ అభ్యర్థులు ఆశల్లో తేలియాడుతున్నారు. గ్రేటర్‌లో పోలింగ్ శాతం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగినప్పటికీ అంతిమంగా ఇంచుమించు 50 శాతం వరకే నమోదు కావడం వారిని కలవర పెడుతున్నది. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపిన ఏపీ సెటిలర్లు తమ సొంత రాష్ట్రంలో ఓటు వేయడానికి వెళ్లటం, రుణమాఫీ ఆగస్టు 15న చేస్తామనే ప్రకటన, పంట నష్టం డబ్బులు పోలింగ్ ముందు రైతుల ఖాతాల్లో వేయడం, వంద రోజుల అభివృద్ధి కార్యక్రమాల అమలు లాంటి అంశాలు తమకు పెద్ద ఎత్తున లాభించబోతున్నాయని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గత ఎన్నికల కంటే పెరిగిన పోలింగ్ శాతం కాంగ్రెస్ వ్యతిరేక ఓటు బ్యాంకు అనీ, అది తమ వైపు నిలిచిందని బీజేపీ నేతలు చెప్పుకుంటున్నారు. కాదు..కాదు...తమ పార్టీ ఎమ్మెల్యేలు ఛాలెంజ్‌గా తీసుకుని ఓటర్లను పోలింగ్ బూత్ వరకు రప్పించడంలో విజయవంతం అయ్యారనీ, ఆ ఓటింగ్ తమకు అనుకూలంగా పడ్డదనే ధీమాలో కాంగ్రెస్ అభ్యర్థులున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు లెక్కల మీద లెక్కలేసుకుంటూ నెత్తులు పీక్కుకుంటున్నా..అంతిమ ఫలితం కోసం జూన్ నాలుగో తేదీ వరకు వేచిచూడాల్సిందే. అప్పటి వరకూ ఈ టెన్షన్ పడాల్సిందే. పోలింగ్‌కు, ఫలితాల తేదీకి మధ్య ఇంత వ్యవధి ఉండటంతో ప్రజలు కూడా రిజల్ట్ కోసం ఇన్ని రోజులు వేచి చూడాలా? అంటున్నారు.

ప్రబీర్ అరెస్టు చెల్లదు

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేయాలంటూ పంకజ్ బన్సాల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని పేర్కొంది. ఢిల్లీ పోలీసుల తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ అరెస్టుకు సంబంధించి పోలీసులకు ఉన్న అధికారాలను అడ్డుకోకూడదని అన్నారు. అయితే దీనితో న్యాయస్థానం ఏకీభవించలేదు. తనను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపడాన్ని వ్యతిరేకిస్తూ ప్రబీర్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

ఎఫ్ఐఆర్‌లో ఏముంది?

2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో పీపుల్స్ అలయన్స్ ఫర్ డెమొక్రసీ అండ్ సెక్యులరిజం (పీఏడీఎస్)తో కలిసి ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు కుట్ర పన్నారని ప్రబీర్‌పై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ఆరోపించారు. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేందుకు, దేశానికి వ్యతిరేకంగా అవిశ్వాసాన్ని కలిగించేందుకు న్యూస్‌క్లిక్ పోర్టల్ చైనా నుండి పెద్ద ఎత్తున నిధులు పొందిందని అందులో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రబీర్‌ను పోలీస్ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిని ఆయన హైకోర్టులో సవాలు చేశాయి. అయితే హైకోర్టు కూడా 2023 అక్టోబర్ 13న ట్రయల్ కోర్టు ఆదేశాలను సమర్ధించడంతో ఆయన అప్పటి నుండి జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు.

ఏం జరిగింది?

చైనా అనుకూల ప్రచారం కోసం న్యూస్‌క్లిక్ పోర్టల్‌కు నిధులు అందుతున్నాయంటూ గత సంవత్సరం 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో ఓ కథనం వచ్చింది. చైనా ప్రభుత్వానికి సన్నిహితంగా ఉండే అమెరికా సంపన్నుడు నెవిల్ రాయ్‌సింగం నుండి న్యూస్‌క్లిక్ నిధులు పొందిందని ఆ కథనంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు ఉపా కింద కేసు నమోదు చేశారు. న్యూస్‌క్లిక్ పోర్టల్, దానిలో పనిచేసే పాత్రికేయులకు చెందిన దాదాపు 30 ప్రదేశాలపై ఢిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక విభాగం గత ఏడాది అక్టోబర్ 3న దాడులు చేసింది. డిజిటల్ పరికరాలు, పలు పత్రాలను స్వాధీనం చేసుకుంది. అదే రోజు ప్రబీర్ పుర్కాయస్థతో పాటు అమిత్ చక్రవర్తిని కూడా అరెస్ట్ చేశారు.

ఢిల్లీ కోర్టు బెయిల్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రబీర్ పుర్కాయస్థకు ఢిల్లీ కోర్టు (ట్రయిల్ కోర్టు) బెయిల్ మంజూరు చేసింది. అదనపు సెషన్స్ జడ్జి హర్దీప్ కౌర్ బెయిల్ మంజూరు చేశారు. అలాగే రూ.1 లక్ష విలువైన బెయిల్ బాండ్‌లను ఇచ్చి పుర్కాయస్థను విడుదల చేయాలని ఆదేశించారు. అయితే కొన్ని షరతులు పెట్టారు. కేసుతో సంబంధం ఉన్న సాక్షులు, ఆమోదించేవారిని సంప్రదించకూడదనే షరతు విధించారు. కేసు మెరిట్‌ల గురించి మాట్లాడొద్దని, కోర్టు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లవద్దని కూడా కోర్టు ఆదేశించింది. చార్జిషీట్‌లో పేరు ఉన్న ఎవరినీ పుర్కాయస్థ సంప్రదించకూడదని షరతు విధించాలని ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. అయితే దాని కోసం ఒత్తిడి చేయకూడదని నిర్ణయించుకోవల్సి వచ్చింది. తన క్లయింట్ భాగస్వామి గీతా హరిహరన్ పేరు కూడా చార్జిషీట్‌లో ఉందని పుర్కాయస్థ తరపున వాదిస్తున్న న్యాయవాది అర్షదీప్ సింగ్ ఎత్తి చూపారు. దీంతో ఢిల్లీ పోలీసులు దాన్ని విరమించుకున్నారు.

సిన్మా బంద్..

(మొదటిపేజీ తరువాయి)

థియేటర్స్ అసోసియేషన్ తెలిపింది. అయితే రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయనీ, వాటి సమస్యల పరిష్కారం కోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని అసోసియేషన్ వెల్లడించింది.

కనుమరుగవుతున్న సినిమా టాకీసులు

ఒకప్పుడు తెలంగాణ వ్యాప్తంగా వెయ్యికి పైగా సినిమా థియేటర్లుండేవి. సగటు ప్రేక్షకుడికి ఆ రోజుల్లో సినిమానే పెద్ద వినోదం. కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి బ్లాక్‌లో టికెట్లు కొని మరీ సినిమా చూసే వారు. కాలక్రమంలో వచ్చిన సాంకేతిక మార్పులు సినిమా హాళ్లను సంక్షోభంలోకి నెట్టాయి. ఆక్యుపెన్సీ లేక గడిచిన రెండు దశాబ్దాల కాలంలో దాదాపు సగానికి పైగా థియేటర్లు మూతపడ్డాయి. సాంకేతిక అంశాలతో పాటు ఇప్పుడు విడుదలవుతున్న సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేక పోతున్నాయనే ప్రచారం కూడా ఉంది. దానికి తోడు కుటుంబ సమేతంగా చూసే సినిమాలు రాక పోవడం, థియేటర్లకు వెళితే టికెట్ ధరలతో పాటు తినుబండారాల ధరలు అధికంగా ఉండటం తదితర కారణాల రిత్యా ప్రేక్షకులు సినిమా హాళ్లకు ముఖం చాటేస్తున్నారు. వెరసి థియేటర్లు మూతపడుతున్నాయని సినీ ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హిందువులు, ముస్లింలంటూ రాజకీయాలు చేయను

(మొదటిపేజీ తరువాయి)

కోల్పోతానని వ్యాఖ్యానించారు. ఒక ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై ప్రధాని సుదీర్ఘంగా మాట్లాడారు. "నేను ముస్లింల పట్ల ప్రత్యేక ప్రేమ కనబరచను. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నేను పనిచేయను. అందరితో కలసి అందరి అభివృద్ధి అనే నినాదాన్నే నమ్ముతాను. కానీ నేను ఆ మాటలు అన్నట్లు ప్రచారం కావడం నన్ను షాక్ కు గురిచేసింది. అధిక సంతానం ఉన్నవారి గురించి నేను మాట్లాడితే అది ముస్లింలను ఉద్దేశించే అని ఎవరు చెప్పారు? పేద కుటుంబాలన్నింటిలోనూ ఈ పరిస్థితి నెలకొన్నది. పేదరికం ఉన్న చోట మతంతో సంబంధం లేకుండా అధిక సంతాన సమస్య ఉంటుంది. నేను హిందువు, ముస్లిం పేరు ఎత్తలేదు. ఎందరు పిల్లల బాగోగులు చూసుకోగలరో అంతమందినే కనాలి. ప్రభుత్వమే మీ పిల్లల బాగోగులు చూసుకోవాలనే పరిస్థితి కల్పించకూడదు" అని మోడీ వ్యాఖ్యానించారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 2002లో గోద్రా రైలు దహనం ఘటన అనంతరం అల్లర్ల పేరుచెప్పి ముస్లింలలో తనకున్న ఇమేజ్ ను తన రాజకీయ ప్రత్యర్థులు చెడగొట్టారని మోడీ చెప్పారు.

తీర్పును స్వాగతించిన సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవాదికి కూడా సమాచారం ఇవ్వకుండా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడంలో ఢిల్లీ పోలీసులు ప్రదర్శించిన "హడావుడి"పై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అరెస్టు "చట్టవిరుద్ధం" అన్ని సంఘాలు ఖండించాయి. సుప్రీంకోర్టు తీర్పు మా వైఖరిని సమర్థిస్తోంది" అని తెలిపాయి.

"చారిత్రాత్మకమైన రైతాంగ ఉద్యమ సమయంలో రైతుల గొంతెను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో న్యూస్‌క్లిక్ ప్రశంసనీయమైన, సాహసోపేతమైన పాత్ర పోషించడం గమనార్హం. ప్రబీర్‌ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, నిరంకుశ చర్యకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడానికి ఏఐకేఎస్, సంయుక్త కిసాన్ మోర్చా,ఇతర సంఘాలు దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహించాయి. స్వతంత్ర మీడియాపై దాడిపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీలు, బహిరంగ సభలు, పోస్టర్ ప్రచారాలు చేపట్టాయి. ఢిల్లీ పోలీసుల తప్పుడు ఎఫ్ఐఆర్‌ను వేర్వేరు కేంద్రాల్లో తగులబెట్టి అరెస్టు చేయడాన్ని ప్రశ్నించాయి" అని తెలిపింది.

"సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వు నిస్సందేహంగా దేశంలో ప్రజాస్వామ్యానికి మద్దతు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు సమర్థిస్తున్న నిరంకుశత్వానికి ఎదురుదెబ్బగా అభివర్ణించాయి. ఎల్గర్–పరిషత్ కేసులో పౌర సమాజ కార్యకర్త గౌతమ్ నవ్‌లాఖా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విడుదల చేయాలని గత కొద్దిరోజులుగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇలాంటి ఉదంతాలు భారత న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని పెంచుతాయి" అని పేర్కొన్నాయి.

"న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన 7,400 చార్జిషీట్‌లకు వ్యతిరేకంగా ప్రబీర్ న్యాయ పోరాటం కొనసాగిస్తున్నందున మేం ప్రబీర్‌కు అండగా ఉంటాము. స్వతంత్ర మీడియాను అణచివేయాలని కోరుకునే శక్తులపై ఆయన విజయం సాధిస్తారని మేం గట్టిగా నమ్ముతున్నాం" అని పేర్కొన్నాయి.

ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X గుజరాత్
వేదిక : ఉప్పల్ , రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారింది. కోల్‌కత నైట్‌రైడర్స్,రాజస్థాన్ రెండు స్థానాలను ఖాయం చేసుకోగా మరో రెండు బెర్తుల కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌కు అవకాశాలు నామమాత్రం. కానీ సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, చెన్నై సూపర్‌కింగ్స్ గట్టిగా పోటీపడుతున్నాయి. రెండు మ్యాచులు సొంతగడ్డపై ఆడనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసులో హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది. నేడు గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లోనే టాప్-4లో బెర్త్ ఖాయం చేసుకునేందుకు రైజర్స్ రెడీ అవుతున్నారు.

రైజర్స్‌కు సవాల్

- నేడు గుజరాత్ టైటాన్స్‌తో ఢీ
- ప్లే ఆఫ్స్ బెర్త్ వేటలో సన్‌రైజర్స్

నవతెలంగాణ-హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 17వ సీజన్‌లో గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచులకు సిద్ధమైంది. గ్రూప్ దశలో 12 మ్యాచుల్లో ఏడింట విజయాలు సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి రెండు మ్యాచులను సొంతగడ్డ ఉప్పల్‌లో ఆడనుంది. ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పోటీపడుతున్న ఇతర జట్లు గ్రూప్ దశలో ఒకే మ్యాచ్ ఆడాల్సి ఉండగా.. పాట్ కమిన్స్ సేన మాత్రమే రెండు మ్యాచుల్లో ఆడనుంది. దీంతో చివరి రెండు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్‌తో పాటు క్వాలిఫయర్ 1 మ్యాచ్‌లో ఆడటంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ కన్నేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ నేడు ఉప్పల్ వేదికగా జరగనుంది.



ఆ ఇద్దరిపైనే ఫోకస్ : సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి భారీ స్కోరుపై గురిపెట్టింది. పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను లాగేసుకునే వ్యూహంతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలపైనే నేడు ఫోకస్ ఉండనుంది. ఈ ఇద్దరు 300 స్ట్రయికరేట్‌తో పరుగులు పిండుకుంటున్నారు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి సన్‌రైజర్స్ స్కోరు మూడెంకలు తాకుతోంది. గత మ్యాచ్‌లో 167 లక్ష్యాన్ని 9.4 ఓవర్లలోనే ఊదేసిన ఓపెనర్లు నేడు అదే ఆత్మవిశ్వాసంతో క్రీజులోకి రానున్నారు. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ ప్రదర్శన సన్‌రైజర్స్‌కు కీలకం కానుంది. మిడిల్ ఆర్డర్‌లో హెన్రిచ్ క్లాసెన్ తనదైన షో చూపించాల్సిన సమయం వచ్చింది. నితీశ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్‌లు సైతం మంచి ఫామ్‌లో ఉండటం సన్‌రైజర్స్‌కు అదనపు బలం. కెప్టెన్ పాట్ కమిన్స్ మిడిల్ ఓవర్లలో బౌలింగ్ భారం మోస్తుండగా.. కొత్త బంతితో భువనేశ్వర్ కుమార్, డెత్ ఓవర్లలో టి. నటరాజన్‌లు సన్‌రైజర్స్‌కు కీలకంగా మారారు.

ఒత్తిడి లేకుండా... : అహ్మదాబాద్‌లో కోల్‌కతతో మ్యాచ్ వర్షార్పణం కావటంతో గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఒత్తిడి లేకుండా టైటాన్స్ బరిలోకి దిగుతుంది. కొంతమంది కీలక ఆటగాళ్లు నేటి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. దీంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది. సన్‌రైజర్స్‌ను గత మ్యాచ్‌లో టైటాన్స్ పేసర్లు, స్పిన్నర్లు కట్టడి చేశారు. కానీ ఇప్పుడు సన్‌రైజర్స్ బ్యాటర్లు మరింత భయంకర ఫామ్‌లో ఉన్నారు. సన్‌రైజర్స్ మాజీ ఆటగాళ్లు రషీద్ ఖాన్, కేన్ విలియమ్సన్‌పై టైటాన్స్ భారీగా ఆశలు పెట్టుకుంది. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ సహా డెవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియ రాణిస్తే టైటాన్స్ గట్టి పోటీ ఇచ్చేందుకు చాన్స్ ఉంది. మోహిత్ శర్మ, నూర్ అహ్మద్ బంతితో టైటాన్స్‌కు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం : ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు ఉప్పల్ పిచ్‌పైనే నమోదవుతున్నాయి. ఇక్కడ జరిగిన ఐదు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్‌లోనే ఇరు జట్లు 200 ప్లస్ పరుగులు చేయలేదు. మిగతా నాలుగు మ్యాచుల్లో పరుగుల వరద పారింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బ్యాటింగ్ చేస్తే మరోసారి బ్యాటింగ్ రికార్డులు బద్దలు కావటం లాంఛనమే. నేడు హైదరాబాద్‌లో అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో పాటు మ్యాచ్ సమయంలో చిరు జల్లులు సైతం కురిసే అవకాశం కనిపిస్తుంది. మ్యాచ్‌కు ఆటంకం కలిగించే స్థాయిలో వర్షం ఉండబోదని వాతావరణ శాఖ తెలిపింది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

పంజాబ్ మురిసింది

- రాజస్థాన్‌పై 5 వికెట్లతో గెలుపు
- ఛేదనలో శామ్ కరన్ అర్థ సెంచరీ
- రాజస్థాన్ 144/9, పంజాబ్ 145/5

రాజస్థాన్ రాయల్స్ తడబడింది. గువహటిలో పంజాబ్ కింగ్స్ చేతిలో 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. టాప్-2లో చోటుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు పంజాబ్ కింగ్స్ షాక్ ఇచ్చింది. 145 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలోనే ముగించింది. ఛేదనలో కెప్టెన్ శామ్ కరన్ (63 నాటౌట్) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. లోకల్ స్టార్ రియాన్ పరాగ్ (48) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 144/9 పరుగులు చేసింది.

నవతెలంగాణ-గువహటి

పంజాబ్ కింగ్స్ మురిసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 145 పరుగుల ఛేదనలో కెప్టెన్ శామ్ కరన్ (63 నాటౌట్, 41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. ప్రభుసిమ్రన్ సింగ్ (6), జానీ బెయిర్‌స్టో (14), శశాంక్ సింగ్ (0), సహా రోసో (22) నిరాశపర్చగా పంజాబ్ 48/4తో కష్టాల్లో పడింది. జితేశ్ శర్మ (22), అషుతోశ్ (17 నాటౌట్) తోడుగా కరన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మరో ఏడు బంతులు ఉండగానే లాంఛనం ముగించాడు. రియాన్ పరాగ్ (48, 34 బంతుల్లో 6 ఫోర్లు), అశ్విన్ (28, 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 144 పరుగులు చేసింది.

ఆదుకున్న రియాన్ : టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. రాజస్థాన్ రాయల్స్ తన చివరి రెండు ఆతిథ్య మ్యాచులను గువహటిలో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. కానీ కొత్త వేదిక రాయల్స్‌కు పెద్దగా కలిసి రాలేదు. భీకర ఫామ్‌లో ఉన్న బ్యాటర్ జోశ్ బట్లర్ స్వదేశం వెళ్లిపోవటంతో రాజస్థాన్ రాయల్స్ టాప్ ఆర్డర్ కాస్త బలహీనపడింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) నాలుగు బంతుల్లో 4 పరుగులకే వికెట్ కోల్పోయాడు. కొత్త ఓపెనర్ టామ్ (18) కాసేపు క్రీజులో నిలిచినా 23 బంతుల్లో 18 పరుగులకే పరిమితం అయ్యాడు. కొత్త బంతితో శామ్ కరన్ (2/24), అర్షదీప్ సింగ్ (1/31) నిప్పులు చెరగటంతో పవర్‌ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 38/1 పరుగులే చేసింది. కెప్టెన్ సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఈ సమయంలో లోకల్ స్టార్ రియాన్ పరాగ్ (48) మెప్పించాడు. రవిచంద్రన్ అశ్విన్ (28)తో కలిసి కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. ఆరు ఫోర్లతో మెరిసిన రియాన్ పరాగ్ 48 పరుగులు సాధించాడు. కీలక బ్యాటర్లు ధ్రువ్ జురెల్ (0), రోవ్‌మాన్ పావెల్ (4) సహా ఫెరీరా (7) నిరాశపరిచారు. ఆఖర్లో ట్రెంట్ బౌల్ట్ (12) రెండు ఫోర్లతో మెరిశాడు. 20 ఓవర్లలో 9 వికెట్లకు రాజస్థాన్ రాయల్స్ 144 పరుగులే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శామ్ కరణ్, హర్షల్ పటేల్ సహా స్పిన్నర్ రాహుల్ చాహర్ రెండేసి వికెట్లతో రాయల్స్ బ్యాటర్ల దూకుడుకు ముకుతాడు వేశారు.





సాత్విక్, చిరాగ్ ముందంజ

- హెచ్.ఎస్ ప్రణయ్ పరాజయం
- థాయ్‌లాండ్ ఓపెన్ 2024

బ్యాంకాక్ (థాయ్‌లాండ్) : భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్లు సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి శుభారంభం చేశారు. టాప్ సీడ్ భారత జోడీ పురుషుల డబుల్స్ విభాగం ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. మలేషియా షట్లర్లు నూర్ మహ్మద్, వీ కియోంగ్‌లపై 21-13, 21-13తో వరుస గేముల్లో గెలుపొందారు. పురుషుల సింగిల్స్ విభాగంలో సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ నిరాశపరిచాడు. సహచర షట్లర్ లువాంగ్ చేతిలో 19-21, 18-21తో వరుస గేముల్లో కంగుతిన్నాడు. అర్హత మ్యాచుల్లో రాణించి ప్రధాన టోర్నీకి వచ్చిన లువాంగ్ తొలి రౌండ్లోనే సహచర భారత స్టార్‌పై సంచలన విజయం సాధించాడు. మరో క్వాలిఫయర్ సతీశ్ కుమార్ 13-21, 17-21తో పరాజయం పాలయ్యాడు. మహిళల సింగిల్స్ విభాగంలో అష్మిత చాలిహ 19-21, 21-15, 21-14తో ఇండోనేషియా అమ్మాయిని చిత్తు చేసి ప్రీ క్వార్టర్స్‌లో కాలుమోపింది. ఉన్నతి హుడా 21-14, 14-21, 9-21తో మూడు గేముల మ్యాచ్‌లో నిరాశపరిచింది



నీరజ్, నందిని పసిడి షో

27వ ఫెడరేషన్ కప్

భువనేశ్వర్ (ఒడిశా) : 27వ ఫెడరేషన్ కప్ జాతీయ చాంపియన్‌షిప్స్‌లో ఒలింపిక్ స్టార్ నీరజ్ చోప్రా పసిడి ప్రదర్శన చేశాడు. దోహ డైమండ్ లీగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన నీరజ్ చోప్రా 2021 తర్వాత తొలిసారి దేశవాళీ టోర్నీ బరిలోకి దిగాడు. అర్హత పోటీల నుంచి మినహాయింపు లభించటంతో నీరజ్ చోప్రా నేరుగా మెడల్ ఈవెంట్‌కు వచ్చాడు. మెన్స్ జావెలిన్ త్రోలో ఆడుతూ పాడుతూ బల్లెం విసిరి బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో 82 మీటర్ల దూరం విసిరిన నీరజ్ చోప్రా.. ఓ దశలో మను తర్వాతి స్థానంలో నిలిచాడు. చివరి రెండు ప్రయత్నాల్లో బల్లెం పట్టుకోని నీరజ్ చోప్రా 82.27 మీటర్ల దూరంతో పసిడి పతకం సాధించాడు. ఆఖరు రెండు ప్రయత్నాల్లో ఫౌల్‌గా నిలిచిన మను రెండో స్థానానికి పరిమితం అయ్యాడు. ఒక ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా రాకతో ఫెడరేషన్ కప్ వేదిక కళింగ స్టేడియం ఊగిపోయింది. అథ్లెట్లు, అభిమానులు నీరజ్ చోప్రా ప్రదర్శనకు నీరాజనం పలికారు.

నందిని బంగారం : తెలంగాణ ట్రాక్ అండ్ ఫీల్డ్ స్టార్ నందిని అగసార ఫెడరేషన్ కప్‌లో బంగారు పతకం సాధించింది. మహిళల హెప్టథ్లాన్‌లో నందిని పసిడి ప్రదర్శన చేసింది. మొత్తం ఏడు విభాగాల్లో పోటీల అనంతరం నందిని అగ్రస్థానంలో నిలిచింది. 100 మీ హర్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీ పరుగు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో సహా 800 మీ పరుగు పందెంలో నందిని అదరగొట్టింది. 5460 పాయింట్లతో నందిని పసిడి ముద్దాడగా... 4997 పాయింట్లతో అనామిక (కేరళ), 4817 పాయింట్లతో దీపిక (తమిళనాడు) రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు.





రామ్

డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..

రామ్ పోతినేని, డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబో 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్‌తో అలరించబోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ప్రీక్వెల్‌కు రెట్టింపు మ్యాడ్ నెస్‌గా ఉండబోతోంది. హీరో రామ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ 'డబుల్ ఇస్మార్ట్' దిమాకికిరికిరి టీజర్ విడుదల చేశారు.

హైదరాబాద్‌లోని ఒక ల్యాబ్‌లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్‌గా అదరగొట్టారు. అతను కిరాక్ అమ్మాయిలతో ఫ్లర్ట్ చేస్తాడు, ఖతర్నాక్ బీట్ కోసం అడుగులు వేస్తాడు. కావ్యా థాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. క్లైమాక్స్ అద్భుతంగా ఉంది. ఇస్మార్ట్ శంకర్ మాదిరిగానే, డబుల్ ఇస్మార్ట్ కూడా స్పిరుచ్వల్ టచ్ కూడిన మ్యాసీవ్, యాక్షన్-ప్యాక్డ్ క్లైమాక్స్ సీక్వెన్స్‌లు ఉండబోతున్నాయి. అద్భుత శివలింగం, క్లైమాక్స్ ఫైట్ జరిగే భారీ జనసమూహం గూస్‌బంప్‌లను తెప్పించింది. టీజర్ ఖచ్చితంగా డబుల్ ఇంపాక్ట్‌తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్‌ని రగిల్చింది. ప్రేక్షకులకు డబుల్ డోస్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్‌ని అందించారు. పూరి జగన్నాథ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్, యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. యూనిక్ హైదరాబాదీ యాసలోని వన్-లైనర్లు ఆద్యంతం అలరించాయి. ఆయన టేకింగ్ చాలా స్టైలిష్‌గా ఉంది. కంటెంట్ డబుల్ యాక్షన్, డబుల్ ఎనర్జీ, డబుల్ ఫన్‌తో టైటిల్‌కు అనుగుణంగా ఉంది. రామ్ డబుల్ ఇస్మార్ట్‌ని రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్క్రీన్ చరిష్మా ఎక్స్ ట్రార్డినరీగా ఉంది. సంజయ్ దత్ స్టైలిష్ గెటప్ ఉన్నప్పటికీ డెడ్లీ విలన్ పాత్రను పోషిస్తున్నారు. కావ్య థాపర్ గ్లామర్‌గా కనిపించింది. అలీని ఫన్నీ రోల్‌లో చూడటం దేజావు ఫీలింగ్ కలిగించింది. పూరీ, అలీలది హిలేరియస్ కాంబినేషన్. శ్యామ్ కె నాయుడు, జియాని గియాన్నెలీల విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మణిశర్మ నేపథ్యం మూడ్‌ని ఎలివేట్ చేస్తుంది. స్టెప్పా మార్, కిరి కిరీ సౌండ్స్ మాస్ హిస్టీరియాను పెంచుతాయి. చివరి భాగంలో శివ సౌండ్ డివోషనల్ టచ్ ఇచ్చింది. పూరి కనెక్ట్స్ ప్రొడక్షన్ డిజైన్ రెట్టింపు గ్రాండ్‌నెస్‌గా ఉంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ చిత్ర దిమాకికిరికిరి టీజర్ సినిమా పట్ల ఉత్సాహాన్ని పెంచింది.

రామ్ బర్త్‌డేకి ఆయన అభిమానులకు, ఆడియన్స్‌కు ఇది సరైన విందు. ఈ ప్రోమోతో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. టీజర్ అత్యంత బ్లాస్ట్‌గా ఉండడంతో థియేటర్లలో ఎలాంటి మాస్ హిస్టీరియా కనిపిస్తుందో మనం ఊహించుకోవచ్చు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది అని చిత్ర బృందం తెలిపింది.

సరైన నిర్ణయం కాదు




నట్టికుమార్

"తెలంగాణా ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ఉన్నట్లుండి శుక్రవారం నుంచి సినిమా థియేటర్స్‌ను తాత్కాలికంగా మూసివేసేందుకు నిర్ణయించడం షాక్‌కు గురిచేసింది' అని నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ నట్టి కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'థియేటర్లలో ఆక్యూపెన్సీ తగినంత లేని కారణంగా థియేటర్స్‌ను బంద్ చేస్తున్నట్లు అసోసియేషన్ వారు చెబుతున్నారు. జూన్ 27వ తేదీ 'కల్కి' సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వరకు చిన్న సినిమాల రిలీజ్‌లే ఉన్నాయి. ఎన్నికల హడావుడి అనేది దేశమంతా ఉంది. నేను అడిగేది ఒక్కటే...మీరు ఒక్కరే ఎలా నిర్ణయం తీసుకుంటారు?, నోటీస్ పీరియడ్ అనేది ఉంటుంది కదా! .అలాగే ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి వంటి వాటితో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఉన్నట్లుండి, ఎల్లుండి (శుక్రవారం) నుంచి థియేటర్స్ మూస్తే ఇబ్బందికరం.. మీ వల్ల నిర్మాతలకు, మల్టీప్లెక్స్‌లకు కూడా ఇబ్బందే.. నిర్మాతలు కంటెంట్ సిద్ధం చేసుకున్నాక ఇలాంటి చర్యలు నష్టం కలిగిస్తాయి. ప్రేక్షకులు దీనివల్ల ఓటీటీలకు ఇంకా అలవాటుపడతారు. మరలా థియేటర్స్ ఓపెన్ చేసినా ఆడియన్స్ వస్తారా.? ఒక్కసారి ఆలోచించాలి. కల్కి, పుష్ప 2, ఓజి, దేవర వంటి పెద్ద సినిమాలకు మాత్రమే థియేటర్స్ ఓపెన్ చేసి, చిన్న సినిమాలు మనకు అవసరం లేదు అని చెప్పడమేనా మీ ఉద్దేశ్యం?. పది రోజులు థియేటర్లు బంద్ అనడంలో మీ ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.

నేను ఒక ఎగ్జిబిటర్‌గా ఉన్నాను. థియేటర్ వారి బాధలు ఏమిటో నాకు కూడా తెలుసు. కానీ మనం తీసుకునే నిర్ణయం అందరూ మెచ్చదగినదిగా ఉండాలి అని నా అభిప్రాయం. ఇప్పటికైనా వెంటనే అత్యవసర జాయింట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి, దీనిపై అందరికీ ఆమోదయోగ్యమైన మంచి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే చిన్న సినిమాలకు మనుగడ ఉంటుంది' అని చెప్పారు.

నవచిత్రం

ఆశ కొరకు నిరాశలో వెతుకు



కాజల్

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.

బుధవారం ఈ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'వెతుకు వెతుకు..' రిలీజ్ చేశారు. ఈ పాటను శ్రీచరణ్ పాకాల కంపోజిషన్‌లో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పాడటం విశేషం. ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. అమ్మాయిలపై జరుగుతున్న హత్యాయత్నాల నేపథ్యంలో..బాధిత యువతులను చూసి చలించిపోతుంది పోలీస్ ఆఫీసర్ సత్యభామ. ఆ నేరస్తులను పట్టుకోవడానికి సిద్ధమవుతుంది. ఆ సందర్భంలో వచ్చే పాట ఇది. 'వెతుకు వెతుకు వెతుకు వెనకాడకుండ వెతుకు, వెతుకు వెతుకు వెతుకు ఆశ కొరకు నిరాశలోనే వెతుకు. కాంతి కొరకు నిశీధిలోనే వెతుకు...' అంటూ ఇన్‌స్పైర్ చేసేలా సాగుతుందీ పాట. ఇప్పటిదాకా రిలీజ్ చేసిన టీజర్, లిరికల్ సాంగ్స్‌తో ఈ సినిమా మీద మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడ్డాయి.

సరదాగా నవ్వుకునే సినిమా



శివాని, రాహుల్ విజయ్

ఏటర్నిటీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్, మహేష్ దత్తా, లక్ష్మి నవ్య నిర్మాతలుగా వస్తున్న 'విద్య వాసుల అహం' ఈనెల 17న ఆహాలో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాకి మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. రాహుల్ విజయ్, శివాని వీరిద్దరూ విద్య వాసులుగా ఏ మాత్రం వారి అహాన్ని తగ్గించుకోకుండా ఎలా పెళ్లైన కొత్త కాపురాన్ని లీడ్ చేస్తున్నారు?, చివరికి ఆ ఈగోస్ నుండి ఎలా బయటకి వచ్చారు అనే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డైరెక్టర్ మనికాంత్ గెల్లి మాట్లాడుతూ, 'ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. వెంకీ స్క్రిప్ట్ రాయడం వల్లే నేను సినిమా చెయ్యగలిగాను. కళ్యాణీ మాలిక్ మంచి సపోర్ట్ ఇచ్చారు. అయనే హీరోయిన్‌ని, విష్ణు మూర్తి రోల్‌కి అవసరాల శ్రీనివాస్‌ని సజెస్ట్ చేశారు. ఈ సినిమాకి సోల్ మొత్తం మ్యూజిక్. కళ్యాణీ మాలిక్ 4 పాటలని నాలుగు విధాలుగా కంపోజ్ చేశారు' అని తెలిపారు.

'ఇదొక చిన్న క్యూట్ ఈగోస్ ఉండే ఫన్ ఫిలిం. సరదాగా హాయిగా సమ్మర్లో ఇంట్లో ఏసీ వేసుకుని ఆహాలో హ్యాపీగా ఫ్యామిలీతో చూసే సినిమా. కొత్తగా వచ్చే ప్రతి యాక్టర్‌కి లైఫ్‌లో కొన్ని సినిమాలు చేస్తే బాగుంటుంది అనిపిస్తుంది అలా నాకు కూడా వెంకటేష్‌లా ఫ్యామిలీ స్టోరీస్ చెయ్యాలని ఉంది. ఒక రోజు ఫ్లైట్‌లో ఉన్నప్పుడు మనికాంత్ కాల్ చేసి, పీడిఎఫ్ సెండ్ చేశాడు, టైటిల్ చాలా గమ్మత్తుగా అనిపించింది. అప్పటికప్పుడు చదివి, కథ నచ్చి ఓకే చెప్పాను' అని హీరో రాహుల్ విజయ్ చెప్పారు.

హీరోయిన్ శివాని మాట్లాడుతూ,"ఆహా'లో ఆల్రెడీ కోట బొమ్మాలి వచ్చింది. ఇప్పుడు ఈ సినిమా కూడా 'ఆహా'లోనే రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. నాకు నిజంగా ఇదొక లక్కీ ప్లాట్ఫారం. నాకు మనికాంత్ కథ చెప్పినప్పుడు హీరో ఎవరని అడిగాను. రాహుల్ విజయ్ అన్నారు. రాహుల్ నాకు చిన్నప్పటి నుండి తెలుసు. రాహుల్ మంచి రైటర్ కూడా. రాహుల్ ఓకే చేసాడు అంటే కథ బాగుంటుంది అని అర్థమైంది. నేను కూడా ఒకే చేశాను. ఈ కథ ఒప్పుకున్న 6 డేస్‌కి కోట బొమ్మాలి ఓకే అయ్యింది. అలా లాస్ట్ రెండు సంవత్సరాలుగా రాహుల్‌తోనే వర్క్ చేశాను. ఏ మాత్రం ఈగో లేని వ్యక్తి రాహుల్. ఈ సినిమా తప్పకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.



సాయి ధన్షిక

భయపెట్టే దక్షిణ..

'మంత్ర, మంగళ' సినిమాలతో తెలుగు చలన చిత్ర రంగంలో లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌కి ఒక ట్రెండ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ ఓషో తులసిరామ్ తాజాగా 'దక్షిణ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

కల్ట్ కాన్సెప్ట్ మూవీ బ్యానర్ నిర్మాణంలో అశోక్ షిండే నిర్మాతగా 'కబాలి' ఫేమ్ సాయి ధన్షిక కథానాయికగా 'మహాభారత్ మర్డర్స్' ఫేమ్ రిషవ్ బసు మరొక ముఖ్య పాత్రలో నటించారు.

ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష స్పందన లభించింది. లేటెస్ట్‌గా ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకులు బుచ్చిబాబు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ మధ్య కాలంలో నన్ను భయపెట్టిన ట్రైలర్ ఇదే. తులసి రామ్ మళ్ళీ టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్ సైకో థ్రిల్లర్‌ని ఇవ్వబోతున్నారు. ట్రైలర్ ఆసాంతం చాలా టెర్రిఫిక్‌గా ఉంది. థియేటర్‌లో ఈ సినిమా ఇచ్చే ఎక్స్‌పీరియన్స్ చాలా గొప్పగా ఉంటుంది. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శక, నిర్మాతలతో పాటు చిత్ర బృందం పాల్గొంది.

'ఈ సినిమా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నెక్స్ట్ ఏం జరుగుతుంది అనే సస్పెన్స్ ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేపుతుంది. మా దర్శకుడు తులసి రామ్ ఈ సినిమాని అత్యంత అద్భుతంగా తెరకెక్కించారు. ఆయన టేకింగ్, నేపథ్య సంగీతం, నటీనటుల నటన ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్‌ని ఇస్తుంది. సినిమా అవుట్‌పుట్ సక్సెస్‌పై మరింత నమ్మకాన్ని పెంచింది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర నిర్మాత అశోక్ షిండే అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎగిసిన భారత వాణిజ్య లోటు

- ఏప్రిల్ 19.1 బిలియన్ డాలర్లుగా నమోదు
- దిగుమతుల్లో 10 శాతం పెరుగుదల
- బంగారం భారీగా రాక
- ఎగుమతులు డీలా..

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ బుధవారం తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు చోటుచేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్‌లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్‌లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. "కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం." అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి.



పసిడి దిగుమతులు రెట్టింపు..

పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్‌లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్‌లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి.

బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్‌తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయని తెలిపారు.

మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారం వాటా 8.15 శాతానికి చేరింది. సెప్టెంబర్‌లో పసిడి వాటా 7.37 శాతంగా ఉంది. కాగా.. ఏప్రిల్‌లో భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా, దిగుమతులు 16.97 బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి

ఎఫ్‌డిలపై ఎస్‌బిఐ వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్‌దారులకు శుభవార్త తెలిపింది. ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను పెంచింది. సవరించిన వడ్డీ రేట్లు మే 15 నుంచి అమల్లోకి వచ్చాయని ఆ సంస్థ వెబ్‌సైట్‌లో తెలిపింది. కాలపరిమితిని బట్టి రూ.2 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 75 బేసిక్ పాయింట్ల (0.75 శాతం) మేరకు వడ్డీ పెంచింది. 46 రోజుల నుంచి 179 రోజుల గడువు గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం నుంచి 5.50 శాతానికి వడ్డీ రేటును చేర్చగా.. సీనియర్ సిటిజన్లకు 5.25 నుంచి 6 శాతానికి పెరిగింది. 180-210 రోజుల గడువు గల ఎఫ్‌డిలపై 6శాతం, సీనియర్ సిటిజన్లకు 6.5శాతం వడ్డీ అందించనున్నట్లు పేర్కొంది. 211 రోజుల నుంచి ఏడాది లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 6.25 శాతానికి, సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం ఆఫర్ చేస్తోంది. అదే విధంగా రూ.2 కోట్ల పైబడిన బల్క్ డిపాజిట్లపై వడ్డీ 25 బేసిస్ పాయింట్లు పెంచి కాలపరిమితిని బట్టి 5.25 శాతం నుంచి 6.75 శాతం మధ్య వడ్డీ అందించనున్నట్లు ఎస్‌బిఐ తెలిపింది.



మార్కెట్లకు నష్టాలు..

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల మూడు రోజుల వరుస లాభాలకు తెర పడింది. బుధవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 118 పాయింట్ల నష్టంతో 72,987కు తగ్గింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 17 పాయింట్లు తగ్గి 22,201 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 73,301.47 - 73,301.47 వద్ద కదలాడింది. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, టాటామోటార్స్, రిలయన్స్ షేర్ల పతనంతో మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు కోల్ ఇండియా, సిప్లా, బిపిసిఎల్, భారతి ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎంఅండ్‌ఎం సూచీలు అధికంగా లాభపడినవాటిలో ముందువరసలో ఉన్నాయి.

సర్వోటెక్ పవర్ రెవెన్యూ 27శాతం వృద్ధి

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో తమ సంస్థ రెవెన్యూ 27.49 శాతం పెరిగి రూ.355.26 కోట్లకు చేరిందని సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ తెలిపింది. కంపెనీ లాభాలు 6.69 శాతం వృద్ధితో రూ.11.80 కోట్లుగా నమోదయ్యాయని పేర్కొంది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 13.89 శాతం వృద్ధితో రూ.136.64 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు పేర్కొంది. "మా పవర్‌హౌస్ ఫలితాలను నివేదించాము. సోలార్ రంగాలలో అత్యాధునిక, సాంకేతికంగా అధునాతన పరిష్కారాలను అందించాలనే లక్ష్యంలో భాగంగా గణనీయమైన పురోగతిని సాధించాము." అని సర్వోటెక్ ఎండి రమన్ బాటియా పేర్కొన్నారు.

జెటిఎల్ ఇండస్ట్రీస్‌కు రూ.30 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జెటిఎల్ ఇండస్ట్రీస్ 19.37 శాతం తగ్గుదలతో రూ.29.55 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.36.65 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.472.94 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన క్యూ4లో 1.42 శాతం తగ్గి రూ.465.94 కోట్లగా చోటు చేసుకున్నాయి. 2023-24లో మొత్తంగా కంపెనీ లాభాలు 25.39 శాతం పెరిగి రూ.113 కోట్లకు చేరగా.. అమ్మకాలు 31.63 శాతం వృద్ధితో రూ.2040.23 కోట్లుగా నమోదయ్యాయి. 2022-23లో రూ.1549.92 కోట్ల అమ్మకాలు చేసింది.

బీమా బ్రోకింగ్‌లోకి స్టాండర్డ్ కాపిటల్

న్యూఢిల్లీ : బ్యాంకింగేతర విత్త సంస్థ స్టాండర్డ్ కాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ కొత్తగా బీమా బ్రోకింగ్ వ్యాపారాల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం సంస్థ బోర్డు ఆమోదం తెలిపిందని వెల్లడించింది. కాగా.. తమ అనుబంధ సంస్థకు స్టాండర్డ్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లిమిటెడ్ పేరును ప్రతిపాదించినట్లు తెలిపింది. దీనికి సెంట్రల్ రిజిస్ట్రేషన్ లేదా కార్పొరేట్ మంత్రిత్వ వ్యవహారాల శాఖ అమోదం లభించాల్సి ఉందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అనుబంధ సంస్థకు ఇప్పటికే ఐఆర్‌డీఏ నుంచి ఎన్‌ఓసీ లభించినట్లు తెలిపింది.

17 నుంచి లులు ఫ్యాషన్ వీక్

హైదరాబాద్ : లులు గ్రూప్ కీలక కార్యక్రమాల్లో ఒక్కటైన ఫ్యాషన్ వీక్‌ను మే 17 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఇక్కడి మాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎల్‌ఎఫ్‌డబ్ల్యూ తెలంగాణలో అతిపెద్ద ఫియస్టా అవుతుందన్నారు. ఇందులో ఫ్యాషన్ షోలు, ఫ్యాషన్ అవార్డులు, ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లతో అనేక గ్లోబల్ బ్రాండ్‌లను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు సాగే ఈ ప్రదర్శనను శంఖాన్ కొరియోగ్రఫీ చేస్తున్నారన్నారు. మీడియా సమావేశంలో కొరియోగ్రాఫర్ శంఖాన్, లులూ గ్రూప్ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ అబ్దుల్ సలీం, మేనేజర్లు అబ్దుల్ ఖదీర్, నౌషాద్ తదితరులు పాల్గొని ఫ్యాషన్ వీక్ లోగోను ఆవిష్కరించారు.

కిం.. కర్తవ్యం..?

- మరో రెండు వారాల్లో వానలు ?
- మరమ్మతులు సాధ్యమయ్యేనా ?
- కాళేశ్వరంపై తర్జనభర్జనలు
- ఇటు సర్కారు, అటు ఎల్‌అండ్‌టీ
- జుట్టు పీక్కుంటున్న వైనం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు చేయాల్సిన మరమ్మతుల విషయమై తర్జనభర్జన చోటుచేసుకుంటున్నది. దీనిపై ఒకవైపు సాగునీటిపారుదల శాఖ సమాలోచనలు చేస్తుండగా, మరోవైపు ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇంకో రెండు వారాల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది ఈలోపు మూడు బ్యారేజీలకు రిపేర్లు చేయాలని ఎన్‌డీఎస్‌ఏ సాగునీటిపారుదల శాఖకు వారం రోజుల క్రితం మధ్యంతర నివేదికను పంపిన సంగతి తెలిసిందే. కాగా ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రభుత్వ వ్యవహారాలు అంత తొందరగా తెమలవనే విషయం విదితమే. ఈలోపు పుణ్యకాలం కాస్త కరిగిపోయి వర్షాలు పడితే భారీ కష్టాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నట్టు జలసౌధ అధికారుల్లో అంతర్గత చర్చ సాగుతోంది. ప్రధానంగా మేడిగడ్డ మరమ్మతులకు ఎంత ఖర్చవుతుంది ? అన్నారం, సుందిళ్లకు ఏ మేరకు నిధులు అవసరం ? అనే అంశాలపై ఇథమిద్ధంగా ఇంకా స్పష్టత రాలేదు.. ప్రభుత్వం కొత్తగా నిధులు మంజూరు చేస్తుందా ? పాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ తో పనులు చేయిస్తుందా ? అనేది ఇంకా తేలలేదు.

ఇదిలావుండగా నూతనంగా అనుబంధ ఒప్పందం చేసుకుంటేనే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేస్తామని ఇప్పటికే ఎల్‌అండ్‌టీ సాగునీటి పారుదల శాఖకు స్పష్టం చేసింది. ఈవిషయమై ప్రభుత్వంలో సమాలోచనలు జరుగుతున్నాయి. పాత ఒప్పందాలను పరిశీలించే పనిలో అధికారులు ఉన్నారు. మూడు బ్యారేజీల మరమ్మతుల కోసం కనీసం రూ. 20 వేల కోట్లు అవసరమనే ప్రచారం జలసౌధలో జరుగుతున్నది. నిజానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) బయటకు వస్తేగానీ అసలు విషయం బయటపడే అవకాశం లేదు. మళ్లీ కొత్తగా నిధులు ఇచ్చేట్టయితే ఎల్‌అండ్‌టీతో ఎందుకు చేయించాలి ? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కొత్త సంస్థకు అప్పగిస్తే నాణ్యంగా చేయించడానికి అవకాశం ఉంటుంది కదా ? అని సాగునీటిరంగ నిపుణులు అంటున్నారు. అయితే కొత్త సంస్థ అయితే ఆలస్యం అవుతుందనీ, ఎల్‌అండ్‌టీ అయితే బ్యారేజీల లోతుపాతులు, సాంకేతిక అంశాలు, నిర్మాణ వ్యయం తదితర విషయాలపై అవగాహన ఉంటుందనే ప్రచారమూ ఉంది. ఇప్పుడు ఏంచేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తిమీద సాములా తయారైంది. మరమ్మతు పనులు తిరిగి ఎల్‌అండ్‌టీకే అప్పగిస్తే రాజకీయంగా రేవంత్ సర్కారుపై విమర్శలు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. అలాగే ఎల్‌అండ్‌టీని ఇంకా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా ఆలస్యం ఎందుకు చేస్తున్నారనే చర్చ సైతం ఇప్పటికే ప్రారంభమైంది. ఇదిలావుండగా ఓడిషా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ఆ రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు ఎల్‌అండ్‌టీ టెండర్లు దాఖలు చేసింది. కాళేశ్వరం విషయమై తాము మీడియాలో చూశామనీ, ఎల్‌అండ్‌టీకి మీరు క్లీన్‌చిట్ ఇచ్చారా ? అంటూ సాగునీటి పారుదల శాఖకు ఓడిషా సర్కారు లేఖ రాసింది. ఈమేరకు సమాధనం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

ఎన్నికల హామీలు అమలుచేయడానికి మళ్లీ అప్పులు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో కాళేశ్వరం బ్యారేజీలు సర్కారుకు గుదిబండ కానున్నాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. రైతుబంధు, రుణమాఫీ పథకాలు అమలు చేయానికి సర్కారు నిధుల కొరతను ఎదుర్కొంటున్నదని సమాచారం. ఇటీవల రుణమాఫీ కోసం ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో అప్పులు తెస్తామని గత మంగళవారం మీడియా చిట్‌చాట్‌లో సీఎం వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అలాగే పరిపాలనపై దృష్టిపెడతామని కూడా చెప్పారు. ఈనేపథ్యంలో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాళేశ్వరంపై రెండు, మూడు రోజుల్లో ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. కాగా ఈ రెండు వారాల్లో అసలు మరమ్మతులు సాధ్యమవుతాయా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

రైతులకు పత్తి విత్తనాల ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు కావాల్సిన పత్తి ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రంలో దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో ప్రత్తి సాగు ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేసిందన్నారు. దానికి సరిపడా ప్రత్తి విత్తనాలను ఈనెల చివరి నాటికి రైతులకు అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో పత్తి సాగుపై మంత్రి సమీక్షించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న పత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ 2023లో 45.17 లక్షలకు వచ్చిందనీ, అయినప్పటికీ ప్రపంచ మార్కెట్లో ఆ పంటకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశముందని తెలిపారు. దానికి తగ్గట్టు పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో ఉంచాలని సూచించారు. ఇప్పటికే రెండు దఫాలుగా సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేంద్రప్రభుత్వం ఈసారి ప్రత్తి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను రూ.864గా నిర్ణయించిదనీ, ఏ ఒక్క డీలరైనా, అంతకంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టించే కంపెనీలను ఉపేక్షించబోమని అన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యను తమ ప్రభుత్వం సహించబోదనీ, విధులపట్ల అలసత్వం వహించే అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకుని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ...నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.



కృష్ణాజలాల పున:పంపిణీపై
రెండు రాష్ట్రాల ఎస్‌వోసీ దాఖలు

- కౌంటర్లు వేసేందుకు నాలుగు వారాల గడువు
- జులై 15,16 తేదీల్లో మళ్లీ భేటీ
- కేడబ్ల్యూడీటీ-2 ఆదేశాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణాజలాల పున:పంపిణీ విషయంలో స్టేట్ ఆఫ్ కేస్(ఎస్‌వోసీ) దాఖలు చేసిన నేపథ్యంలో కౌంటర్లు వేయాలని కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్-2 తెలుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఈమేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు వారాల గడువునిచ్చింది. మళ్లీ జులై 15, 16 తేదీల్లో ట్రిబ్యునల్ సమావేశమవుతుందని స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ సమావేశం కాగానే తొలుత ఇరు రాష్ట్రాలు వాదనలు వినిపించాయి. చైర్మెన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, తలపత్ర బుధవారం న్యూఢిల్లీలో సమావేశమై ఇరు రాష్ట్రాల వాదనలు విన్నారు. ఈసందర్భంగా ఎస్‌వోసీ విషయంలో కౌంటర్లు దాఖలు చేయడానికి తమకు నాలుగు వారాల గడువు కావాలని ఏపీ, తమకు రెండు వారాలు గడువు చాలని తెలంగాణ కోరాయి. అలాగే కౌంటర్‌కు రిజాయిండర్ వేయడానికి సైతం ఏపీ నాలుగు వారాలు, తెలంగాణ రెండు వారాల సమయం అడిగాయి. దీనికి ట్రిబ్యునల్ రెండు వారాల గడువును ఇస్తూ ఆదేశాలు జారీచేసింది. అన్ని అంశాలపై డ్రాఫ్ట్‌ను జులై 8వ తేదీలోపు సమర్పించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అలాగే కొత్త సాక్ష్యాలను ప్రవేశపెట్టాలనుకుంటే ముందే తెలియజేయాలని ట్రిబ్యునల్ రెండు రాష్ట్రాలకు సూచించింది. ఒకసారి ట్రిబ్యునల్ డ్రాఫ్ట్ అంశాలను ఖరారు చేశాక, ఆ మేరకే ఆర్గ్యుమెంట్లు చేయాలని ఆదేశించింది. ఈ సమావశంలో తెలంగాణ, ఏపీ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాస్టర్ స్కేల్ నిర్ణయించాలి

- పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాస్టర్ స్కేల్‌ను రూ.34,200-రూ.2,92,800గా నిర్ణయించాలని పీఆర్టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ బీఆర్కే భవన్ లో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముదిరేసి చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ పీఆర్సీకి ప్రతిపాదనలు సమర్పించారు. ఫిట్మెంట్ ను45 శాతంగా నిర్ణయిస్తూ డీఏ 33.67 శాతాన్ని ఫిట్మెంట్‌లో మెర్జ్ చేయాలని సూచించారు. జాతీయ వార్షిక ద్రోవ్యోల్బణ రేటు 6.8 శాతంగా ఉంటే, తెలంగాణలో 8.7 శాతంగా ఉందనీ, దీంతో నిత్యావసరాల ధరలు ఊహించనంతగా పెరుగుతున్నాయని చెప్పారు. ఆర్థికాభివృద్ధిలో గత ఆరేండ్లుగా రాష్ట్రం అగ్రగామిగా ఉందనీ, ఈ రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుని వేతన సవరణ చేయాలని కోరారు.

భారీ ఎత్తున బెట్టింగ్‌లకు పాల్పడుతున్న
కేశవరావు ముఠా అరెస్ట్

- పెద్దఎత్తున ల్యాప్‌టాప్‌లు,సెల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్న సీఐడీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ఒక ముఠాను అరెస్ట్ చేసినట్టు సీఐడీ అదనపు డీజీ షికా గోయెల్ బుధవారం తెలిపారు. దేశంలో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల జోరు సాగుతున్న నేపథ్యంలో కేసర కేశవరావు అనే వ్యక్తి ఒక ముఠాను తయారు చేసి పెద్ద ఎత్తున క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్టు సీఐడీకి సమాచారమందింది. దీంతో సీఐడీ అధికారులు.. కేశవరావును బుధవారం అరెస్ట్ చేశారు. అతనిచ్చిన సమాచారం మేరకు ప్రవీణ్ షిండేతో పాటు మరో ఇద్దరు బెట్టింగ్‌కు పాల్పడుతున్న యువకులను కూడా అరెస్ట్ చేశారు. కేశవరావు వద్ద నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, 20కి పైగా సెల్‌ఫోన్లు, మరో 20కి పైగా సిమ్‌కార్డులు, పెద్ద సంఖ్యలో డెబిట్ కార్డులతో పాటు, 20కి పైగా బ్యాంకు పాస్‌బుక్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు భారీ మొత్తంలో బెట్టింగ్‌లకు పాల్పడినట్టు షికా గోయెల్ తెలిపారు. బెట్టింగ్‌లలో బుకీలుగా మారినవారికి ఒక్కొక్కరికి 30 శాతం కమిషన్‌ను కూడా కేశవరావు చెల్లించేవాడని ఆమె తెలిపారు. కేశవరావు ముఠాతో పాటు మరికొంతమంది కూడా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్టు సమాచారమున్నదనీ, వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఆమె తెలిపారు.

విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు సమీక్షించాలి

సీఎమ్‌డీ రిజ్వీకి ఉద్యోగుల జేఏసీ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో గడచిన ఏడాదిన్నర కాలంగా పదోన్నతుల్ని నిలిపేశారనీ, వాటిని తక్షణం సమీక్షించాలని విద్యుత్ బీసీ, ఓసి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఎస్‌జెన్‌కో సీఎమ్‌డీ రిజ్వీకి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ప్రత్యక్ష నియామకాల ద్వారా ఫీడర్ పోస్టుల్లో ఎంపికైన ఉద్యోగుల సీనియార్టీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించలేదనీ, దీనివల్ల పదోన్నతులు నిలిచిపోయాయని వారు సీఎమ్‌డీ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సంస్థల్లో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల ప్రకారం 2014 జూన్ 2 తర్వాత కల్పించిన అన్ని పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఫీడర్ పోస్టుల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్‌మెన్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, సబ్ ఇంజనీర్లు, జూనియర్ అకౌంట్స్ అధికారులు, జూనియర్ పర్సనల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డ్, ఫైర్ మెన్లు, కెమిస్ట్ తదితర ఉద్యోగులకు సంబంధించి సీనియారిటీలను మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సీఎమ్‌డీని కలిసిన వారిలో జేఏసీ చైర్మెన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, వైస్ చైర్మెన్ ఆర్ సుధాకర్‌రెడ్డి, కోకన్వీనర్ సి భానుప్రకాష్, విజయకుమార్ తదితరులు ఉన్నారు.



మండుటేసవిలో చల్లచల్లగా

- పలుచోట్ల వర్షపాతం నమోదు
- 42 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు
- వచ్చే మూడు రోజులు పలు ప్రాంతాలకు వర్షసూచన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిసారీ మే నెలలో ఎండలు మండిపోతుంటాయి. కానీ, ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మండుటేసవిలోనూ వాతావరణం చల్లగా ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటున్నది. సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షం పడుతున్నది. బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 :00 గంటల వరకు రాష్ట్రంలో 55 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా శంకరంపేట మండల కేంద్రంలో అత్యధికంగా 5.15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో 19 జిల్లాల్లో అక్కడక్కడా వర్షం పడింది. వచ్చే మూడ్రోజులు పలు జిల్లాల్లో కొన్ని చోట్ల వర్షం కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో మెదక్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నిర్మల్, నాగర్‌కర్నూల్, జనగాం, ఖమ్మం, నారాయణపేట, మంచిర్యాల, సంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలున్నాయి. వచ్చే 48 గంటల పాటు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం, రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడొచ్చు. గరిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశముంది. రాష్ట్రంలో బుధవారం ఒకటెండ్రు చోట్ల మాత్రమే 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల లోపే రికార్డయ్యాయి.



శేషగిరి రావు మరణం పట్ల కేటీఆర్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మం మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ రాయల శేషగిరిరావు మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

45 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

బీటీఏ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ సారి 45 శాతం ఫిట్ మెంట్‌ను ఇవ్వాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ పీఆర్సీ కమిటీని కోరింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శ చైతన్య, గౌరవ అధ్యక్షులు వడ్డేమాన్ బాల పీరు, ఉపాధ్యక్షులు, పీఆర్సీ నివేదిక సంఘ ఇన్చార్జి ఎం. విజయ్‌కుమార్ హైదరాబాద్ బీఆర్కె భవన్‌లో పీఆర్సీ చైర్మెన్ ఎన్.శివశంకర్, సభ్యులతో సమావేశమయ్యారు. భాషా పండితులకు, ఎస్జీటీలు ఉన్నత తరగతుల బోధన కోసం అదనపు అలవెన్స్ కింద కనీసం రూ.1,200 ఇవ్వాలనీ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి కూడా మంచి అలవెన్స్‌ను ఇవ్వాలని కోరారు.

సీపీఎస్ రద్దు చేయాలి : బీసీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని బహుజన్ క్లాస్ టీచర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ బీఆర్కె భవన్ లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.కృష్ణుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.లక్ష్మణ్ గౌడ్ వేతన సవరణ సంఘానికి ప్రతిపాదనలు సమర్పించారు. 30 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని రూ.35 వేలుగా నిర్ణయించి, ఇంక్రిమెంట్ రేటు 3 శాతం ఇవ్వాలని కోరారు. మోడీల్ స్కూళ్లు, కేజీబీవీ స్కూళ్లలోని సమస్యలను వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిందే..!

- మూడు టెల్కోలు చాలు.. : ఎయిర్‌టెల్ సీఈఓ గోపాల్ విట్టల్

న్యూఢిల్లీ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీచార్జ్ బాదుడు షురూ కానుందని వచ్చిన రిపోర్టులకు భారతీ ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్ వ్యాఖ్యలు బలం చేకూర్చాయి భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిన అవసరం ఉందని గోపాల్ విట్టల్ అన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోనే టెలికం టారీఫ్‌లు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.200 పైన ఎఆర్‌పియు ఉందన్నారు. ప్రపంచంలోనే ఇది తక్కువన్నారు. భారతీ ఎయిర్‌టెల్ మార్చి త్రైమాసికం ఫలితాల వెల్లడి అనంతరం బుధవారం గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. పెట్టుబడికి తగిన ప్రతిఫలం పెరగాలంటే టారిఫ్‌లు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 5జి పెట్టుబడులకు ప్రతిఫలం తక్కువగానే ఉందన్నారు. ఇటీవల వొడాఫోన్ ఐడియా రూ.18,000 కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిధుల సమీకరణ స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. దేశంలో మూడు బలమైన ప్రయివేటు టెలికం ఆపరేటర్లతో సేవలు సరిపోతాయని అన్నారు. దీంతో పరోక్షంగా బిఎస్‌ఎన్‌ఎల్‌కు ఎసరు పెట్టాలని సంకేతాలు ఇవ్వడం గమనార్హం.



ప్రస్తుత ఎన్నికల ఫలితాల తర్వాత ఛార్జీల పెంపునకు టెలికం కంపెనీలు ప్రణాళికలు వేస్తున్నాయని బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఓ రిపోర్ట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు ధరలు పెంచాలని యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయని వెల్లడించిన విషయం తెలిసిందే.

ఆర్థిక సంవత్సరం 2023-24లో భారతీ ఎయిర్‌టెల్ నికర లాభం రూ.7,467 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.1,49,982 కోట్లకు చేరింది. మార్చి త్రైమాసికంలో రూ.2,072 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గడిచిన మార్చి త్రైమాసికంలో ఒక్కో వినియోగదారుడిపై కంపెనీకి సగటు రాబడి 8 శాతం పెరిగి రూ.193 నుంచి రూ.209కు చేరిందని గోపాల్ విట్టల్ తెలిపారు. మార్చి ముగింపు నాటికి 7.2 కోట్ల 5జి వినియోగదారులకు ఉన్నారని.. ప్రతీ నెల 20-25 లక్షల మంది కొత్త వినియోగదారులను జోడించుకుంటున్నట్లు పేర్కొన్నారు. 5జి ప్లాన్లలకు ఉచిత డాటాను అందించడం ద్వారా ఎఆర్‌పియు తగ్గుతుందన్నారు. 4జి ధరలోనే ఉచితంగా 5జి డాటా పొందుతున్నారని అన్నారు. దీంతో ఆయన 5జికి ప్రత్యేక ప్లాన్లు ఉండాలని సంకేతాలు ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. అదే జరిగితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.

కెయిర్న్ ఆయిల్, గ్యాస్ నిల్వల్లో 19 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : వేదాంత లిమిటెడ్‌కు చెందిన కెయిర్న్ ఆయిల్ అండ్ గ్యాస్ నిల్వల్లో 19 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో మొత్తం రిజర్వ్ వనరుల జోడింపులు ఉత్పత్తిని మించిపోయాయని పేర్కొంది. ఫలితంగా 5 బిలియన్ బ్యారెల్స్ వనరులకు చేరినట్లు కెయిర్న్ ఆయిల్ అండ్ గ్యాస్ డిప్యూటీ సీఈఓ స్టీవ్ మూర్ పేర్కొన్నారు. తమ వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించేందుకు నిబద్ధతను కలిగి ఉన్నామన్నారు.

స్లొవేకియా ప్రధానిపై కాల్పులు

బ్రటిస్లా : గని తవ్వకాలు ఎక్కువగా జరిగే హండ్‌లోవా నగరంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా బుధవారం స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో (స్మెర్)పై కాల్పులు జరిగాయని డెన్నిక్ ఎన్ డైలీ న్యూస్ వెల్లడించింది.సమావేశాలు జరుగుతున్న కల్చరల్ హౌస్ వెలుపల ప్రధానిపై ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు.ఆ భవనం వెలుపల ప్రధాని తన మద్దతుదారులతో మాట్లాడుతుంటే ఈ సంఘటన జరిగింది.పలుసార్లు తుపాకీ మోతలు వినిపించాయని పేర్కొంది.వెంటనే ఫికో నేలపై పడిపో యారని,దాంతో అధికారులు సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్ళారని తెలిపింది.కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ కాల్పుల కారణంగా బ్రటిస్లావాలో పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ లూబోస్ బాల్మా పార్లమెంట్ సమావేశాన్ని రద్దు చేశారు. ఈ కాల్పులకు ప్రతిపక్షమే కారణమని బాల్మా విమర్శించారు. "ఇది మీ తప్పే' అని ఆయన ప్రతిపక్షంతో అన్నారు.పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ బిల్లుపై బుధవారం ఎంపీలు చర్చిస్తున్నారు. అధ్యక్షుడు జుజనా కపుటొవియా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. నాలుగుసార్లు ప్రధానిగా చేసిన ఫికోపై దారుణంగా దాడి జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనతో తాను తీవ్రంగా దిగ్భ్రాంతి చెందానని వ్యాఖ్యానించారు.

అకస్‌ను ఆపండి !

- అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను కోరిన చైనా

బీజింగ్ : అకస్ అణు జలాంతర్గామి ఒప్పందాన్ని నిలిపివేయాలని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను చైనా కోరింది. అంతర్జాతీయ సమాజం దీనిపై ఒక స్పష్టమైన నిర్ధారణకు వచ్చేవరకు ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లకుండా ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ కోరారు. ఇందుకోసం అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ), అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్‌పిటి) వంటి వేదికలను చైనా ఉపయోగించుకుంటుందని, ఈ ఒప్పందానికి సంబంధించిన రాజకీయ, చట్టపరమైన, సాంకేతిక అంశాలను కూలంకషంగా చర్చిస్తుందని చెప్పారు.

ఇటీవల వియన్నాలో చైనా రాయబార కార్యాలయం నిర్వహించిన అకస్‌పై అధ్యయనానికి సంబంధించిన వర్క్‌షాప్ గురించి వ్యాఖ్యానించమని కోరగా వెన్‌బిన్ పై విధంగా స్పందించారు. ఈ నెల 10న దీనిపై సెమినార్ జరిగింది. దాదాపు 50దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఐఎఇఎ కార్యదర్శివర్గం, చైనా, ఇతర దేశాలకు చెందిన మేథావులు, నిపుణులు హాజరయ్యారు. వందమందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో అకస్ భద్రతపై, పర్యవేక్షణ గురించి చర్చల్లో పాల్గొన్నారని, ఇది చూస్తేనే ఈ అంశంపై అంతర్జాతీయ సమాజానికి గల ఆందోళన, దృష్టి తెలుస్తోందని వెన్‌బిన్ పేర్కొన్నారు. అకస్ అణు జలాంతర్గామి ఒప్పందం ప్రాంతీయ శాంతి, భద్రతలను కొనసాగించాలనే ప్రయత్నాలను దెబ్బతీస్తుందని వెన్‌బిన్ చెప్పారు. అణు జలాంతర్గాములపై సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు త్రైపాక్షిక భద్రతా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. దీనివల్ల ఆయుధ పోటీ పెరుగుతుందని, అంతర్జాతీయ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని దెబ్బతీస్తుందని చైనా పేర్కొంటోంది. చైనా ఈ ప్రాంతంలోని ఇతర దేశాలు దీనిపై పదే పదే అనుమానాలు,ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయని, తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని చైనా ప్రతినిధి పేర్కొన్నారు.

విదేశీ పర్యటనలను వాయిదా వేసుకున్న జెలెన్‌స్కీ

కీవ్ : ఈ వారం చివరిలో జరపాల్సిన విదేశీ పర్యటనలను ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వాయిదా వేసుకున్నారని ఆయన పత్రికా కార్యదర్శి సెర్గి నికిఫొరోవ్ ప్రకటించారు. రాబోయే రోజుల్లో తాను జరపాల్సిన అంతర్జాతీయ పర్యటనలను వాయిదా వేసి, కొత్త తేదీలను ఖరారు చేయాల్సిందిగా ఆయన ఆదేశించినట్లు తెలిపారు. సరిహద్దు ఖర్కోవ్ ప్రాంతంలో రష్యా దాడుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు వెలువడ్డాయి. శుక్రవారం జెలెన్‌స్కీ స్పెయిన్‌కు వెళ్లాల్సి వుంది. ఆ తర్వాత ఆయన పోర్చుగల్ వెళతారని భావించారు. పోర్చుగల్‌తో ద్వైపాక్షిక భద్రతా సహకార ఒప్పందంపై సంతకాలు చేయాల్సి వుంది. ఈ వాయిదాకు గల కారణాలేంటనేది ఆయన వెల్లడించలేదు. కానీ ఖర్కోవ్ దాడులే కారణమని తెలుస్తోంది. పశ్చిమ దేశాల నుండి ఆయుధాలు రావడంలో జాప్యం జరుగుతున్న కారణంగా తాము రష్యా దాడులను తిప్పికొట్టలేని స్థితిలో వున్నామని ఉక్రెయిన్ అధికారులు చాలా కాలం నుండే చెబుతూ వస్తున్నారు. మే మధ్యనాటికి ఈ పరిస్థితులు తీవ్రం కావచ్చని ఏప్రిల్‌లోనే కీవ్ మిలటరీ ఇంటెలిజెన్స్ హెడ్ చెప్పారు.

27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ : తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలంటూ 20 ఏళ్ల అవివాహిత చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. 'గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తి కావొస్తోంది. చిన్నారి మనుగడ మాటేమిటీ? ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉంది. దాని గురించి ఏం చెబుతారు?' మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం.. పిండంతోపాటు తల్లి కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆ గర్భాన్ని కొనసాగించేందుకు మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భవిచ్ఛిత్తికి నైతికంగా, చట్టపరంగా అనుమతి లేదు. చట్టానికి విరుద్ధంగా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేం' అని ధర్మాసనం స్పష్టంచేసింది.

ఆశాలు,అంగన్వాడీల పట్ల చిన్న చూపు

ఎన్నికల విధుల్లో కష్టపడ్డ మహిళలు

- బీఎల్‌ఓలుగా డ్యూటీ చేసినా దక్కని రెమ్యూనరేషన్
- పోలింగ్ కేంద్రాల్లో హెల్త్‌క్యాంపుల ఏర్పాటు
- పొద్దస్తం విధుల్లో ఉన్న ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలు
- రెమ్యూనరేషన్ పెంచాలన్న టీచర్లపై లాఠీఛార్జి
- ఆశాలు, అంగన్వాడీలకూ రెమ్యూనరేషన్ చెల్లించాలి: సీఐటీయూ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగడంలో అంగన్వాడీలు, ఆశాలు, ఆర్పీల పాత్ర ఎంతో కీలకమైంది. ఓటర్ల జాబితాలు, ఓటరు నమోదు, తొలగింపు, తప్పుల సవరణ, ఓటరు స్లిప్స్ పంపిణీ, పోలింగ్ శాతం పెంపునకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాదు, గ్రామ, బూత్ స్థాయిలో ఎన్నికల విధులన్నీ వీళ్లే చూశారు. చివరికి మే 13న పోలింగ్ రోజున కూడా ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలకు బీఎల్‌ఓ డ్యూటీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన వైద్య సహాయం అందించారు. పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మే 13న వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేసింది. అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొన్న వాళ్లందరికీ కూడా వేతనంతో పాటు రెమ్యూనరేషన్, టీఎ, డీఎ చెల్లించారు. అందరి కంటే ఎక్కువ రోజులు కష్టపడిన ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలకు మాత్రం రెమ్యూనరేషన్ ఇవ్వకుండా వివక్ష చూపారు.

బీఎల్‌ఓ, హెల్త్ క్యాంపు డ్యూటీలు

పార్లమెంట్ ఎన్నికల విధుల్లో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. వారితో పాటు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఆర్పీలకు కూడా ఎన్నికల డ్యూటీ వేశారు. మే 13న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలు బీఎల్‌ఓలు, హెల్త్ క్యాంపు డ్యూటీలు చేశారు. పొద్దున ఐదు గంటల నుంచి రాత్రి ఈవీఎంలను తరలించే వరకు ఎన్నికల విధుల్లోనే ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలు 6200 మంది వరకు మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన 4097 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో 30 వేల మంది ఆశా వర్కర్లు, 33,843 మంది అంగన్వాడీలు, పది వేల మంది ఆర్పీలు ఎన్నికల్లో విధుల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించిన మాదిరిగానే ఆశాలు, అంగన్వాడీ, ఆర్పీలకు కూడా ఎన్నికల రెమ్యూనరేషన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఎక్కడా చెల్లించలేదు. పని విషయంలో మాత్రం అందరి కంటే ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలతోనే ఎక్కువ చేయించారు. ఎన్నికల పనిలో ఎక్కువ రోజులో ఆశాలు, అంగన్వాడీలే ఉన్నారు. అయినా వాళ్లకు ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ అందలేదు.

రెమ్యూనరేషన్ చెల్లింపులో వివక్ష

ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది, అధికారులకు రెమ్యూనరేషన్ చెల్లించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్ని రోజులు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారో ఎంత దూరం వెళ్లి డ్యూటీ చేశారో దాన్ని బట్టి టీఎ, డీఎ చెల్లించారు. అందరు ఉద్యోగుల మాదిరే రాష్ట్రంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు కూడా ఎన్నికల డ్యూటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెమ్యూనరేషన్ చెల్లించిన ఎన్నికల సంఘం కింది స్థాయిలో కష్టపడి పనిచేసిన మహిళలైన ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలకు మాత్రం పైసా చెల్లించలేదు. ఎన్నికల రోజే కాకుండా నోటిఫికేషన్ రాక ముందు నుంచే ఓటర్ల నమోదు, జాబితాలు, చేర్పులు మార్పులకు సంబంధించిన పనులు చేశారు. కోడ్ అమల్లో కూడా వీళ్లే కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల రోజున డ్యూటీ చేసినందుకు కూడా ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ ఇవ్వకపోవడంతో ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళల పట్ల వివక్ష చూపుతున్నారంటున్నారు. ఎన్నికల సంఘం, ప్రభుత్వం జోక్యం చేసుకుని తమకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మాత్రం కొందరు అంగన్వాడీలు, ఆశాలకు మే 13కు సంబంధించి రూ.600 రెమ్యూరేషన్ చెల్లించారు. ఒకటి రెండు చోట్ల కాకుండా డ్యూటీలో పాల్గొన్న వాళ్లందరికీ రెమ్యూనరేషన్ చెల్లించాలని ఆశా వర్కర్స్, అంగన్వాడీ యూనియన్స్ డిమాండ్ చేస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు వినతి పత్రం అందజేశారు.

రెమ్యూనరేషన్ పెంచాలన్నందుకు టీచర్లపై లాఠీలు

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ పెంచాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. మే 13న పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యాక రెమ్యూనరేషన్ ఇచ్చే విషయంలో టీచర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. మే 11న కేంద్ర ఎన్నికల సంఘం పీఓ, ఏపీఓ, ఓపీఓలకు ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లించాలని 691 సర్క్యులర్ జారీ చేసింది. ఇదే విషయాన్ని నారాయణఖేడ్‌లో పలువురు టీచర్లు అడిగినందుకు స్థానిక ఆర్డీఓ పోలీసుల్ని ఉసిగొల్పి లాఠీఛార్జి చేయించారు. పోలీసులు లాఠీఛార్జి చేయడం, ఆర్డీఓ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్డీఓ, సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

డ్యూటీ చేసిన వాళ్లందరికీ రెమ్యూనరేషన్ ఇవ్వాలి: వరలక్ష్మి, తెలంగాణ వాలంటరీ అండ్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (ఆశా) యూనియన్ (సీఐటీయూ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి డ్యూటీ చేసిన ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలందరికీ రెమ్యూనరేషన్ చెల్లించాలి. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరుకు వినతి పత్రం అందజేశాం. రెమ్యూనరేషన్ చెల్లించడంతో మహిళల పట్ల వివక్ష చూపుతున్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆశాలు, అంగన్వాడీలు, ఆర్పీలకు ఇవ్వాల్సిన డబ్బుల్ని వెంటనే చెల్లించాలి.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం : పరమేశ్వర్, సంగారెడ్డి కలెక్టరేట్ ఎఓ

ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, ఆర్పీలకు రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరుతూ రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి ఎన్నికల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఈసీ మార్గదర్శకాల మేరకు నిర్ణయం తీసుకుంటాం.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం షురూ..

ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం

కాంగ్రెస్‌లో జోష్.. బీఆర్ఎస్‌కు ఎదురీతే..!

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంతోపాటే ఎమ్మెల్సీ ప్రచారాన్ని ప్రారంభించిన..

కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న







నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈనెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికలు ముగియగానే పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రచారంలో వేగం పెరిగింది. కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థిగా రాకేష్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిను ఆయా పార్టీలు ఖరారు చేయడం, వారందరూ నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఒకవైపు పార్లమెంట్, మరోవైపు పట్టభద్రుల నియోజకవర్గ ప్రచారాన్ని సైతం కాంగ్రెస్ అన్ని పార్టీల కంటే ముందే ప్రారంభించింది. గత ఎన్నికల్లో ఇక్కడ ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో పట్టభద్రుల నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఇప్పటికే ఈ నియోజకవర్గంలో రెండుసార్లు పోటీ చేసి గట్టి పోటీనిచ్చారు. వరుస ఓటముల నేపథ్యంలో 'తీన్మార్'పై సానుభూతి కూడా ఉంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, మరోవైపు ఆయనకున్న గుర్తింపు, సానుభూతి తనను విజయతీరాలకు తరలిస్తుందన్న విశ్వాసం 'తీన్మార్' వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో ముందస్తుగానే కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి బి ఫారం అందచేయడంతో నామినేషన్‌ను సైతం అందరి కంటే 'తీన్మార్' ముందే దాఖలు చేశారు. గత రెండు ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోటీ చేసి విశేష ఆదరణను పొంది ప్రత్యేక గుర్తింపు పొందిన తీన్మార్ మల్లన్నకు పార్టీ బలంతోపాటు, జర్నలిస్టుగా గుర్తింపుతోపాటు గత రెండు ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి సైతం కలిసొచ్చే అవకాశముంది. ఇదిలావుంటే మల్లన్న అందరి కంటే ముందే ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో ఈసారి గెలుపు సునాయసమవుతుందన్న విశ్వాసంలో తీన్మార్ అనుచరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులున్నాయి. ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్టాత్మకంగా మారింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ ఎమ్మెల్యేలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో ఈ ఎన్నికను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నారు. ఎమ్మెల్యేల బలం తగ్గిపోవడంతో బీఆర్ఎస్‌కు ఎదురీత తప్పడం లేదు. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు కాకుండా తాజాగా బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరిన రాకేశ్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వడం విమర్శలకు తావిచ్చింది.

కమలం పోటీనిచ్చేనా..?

బీజేపీ గ్రాఫ్ బాగా పెరిగిందన్న ప్రచారం నేపథ్యంలో మరోమారు ఈ నియోజకవర్గంలో బీజేపీ తన బలాన్ని పరీక్షించుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అభ్యర్థిగా రంగంలోకి దించింది. హన్మకొండ జిల్లాకు చెందిన 'గుజ్జుల' గతంలో ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో బీజేపీ తన అభ్యర్థిగా ఎర్రబెల్లి రామ్మోహన్‌రావును రంగంలోకి దించినా ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదు. ఈ ఎన్నికల్లో మళ్లీ 'గుజ్జుల'ను రంగంలోకి దించడం గమనార్హం.

ద్విముఖ పోటీనే..

పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే ద్విముఖ పోటీ ఉండే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఇండిపెండెంట్ తీన్మార్ మల్లన్న, టీజేఎస్ అభ్యర్థి ప్రొఫెసర్ కోదండరామ్ మధ్యనే హోరాహోరీ పోటీ నడిచింది. ఈసారి ఉప ఎన్నికలో మూడు పార్టీలు రంగంలో ఉన్నా ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఇప్పటికే రాజకీయ పార్టీలు సమావేశాలను నిర్వహించి అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని దిశా నిర్దేశం చేశాయి. ప్రచారాన్ని ముమ్మరం చేయడంలో నేతలు నిమగ్నమయ్యారు. ఏదేమైనా పార్లమెంటు ఎన్నికలు ముగియగానే పట్టభద్రుల నియోజకవర్గంలో ఉప ఎన్నికలుండటంతో పార్లమెంటు ఎన్నికల ఫలితాల ప్రభావం కూడా గణనీయంగా పడే అవకాశముంది.

మోడీ వాదన ఎండమావి లాంటిదే

భారత్ పేరు ప్రతిష్టలను ఆయన పెంచలేదు

- ఆ దేశాల్లో పౌరసత్వ సవరణ చట్టంపై వ్యతిరేకత

ప్రధానిపై సానుకూలత అంతంత మాత్రమే : తేల్చి చెప్పిన 'గ్లోబ్‌స్కాన్' సర్వే



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారత్ పేరు ప్రతిష్టలు ఇనుమడించాయంటూ అధికార బీజేపీ ఎన్ని కథనాలు వండివారుస్తున్నప్పటికీ వాటిలో ఏ మాత్రం వాస్తవం లేదని తాజా అధ్యయనం తేల్చింది. 2014కు ముందే భారత్‌కు అంతర్జాతీయంగా మంచి పేరు ఉండేదని, ఇప్పుడది ఎండమావిగా మారిందని ఆ అధ్యయనం తెలిపింది. 'గ్లోబ్‌స్కాన్' అనే సంస్థ మార్చి 29-ఏప్రిల్ 8 తేదీల మధ్య అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల్లో ఓ సర్వే నిర్వహించింది. భారత్‌తో తమ దేశాల సంబంధాలు పటిష్టంగా ఉండాలంటే ముందుగా అక్కడ మానవ హక్కులకు, ప్రజాస్వామ్యా నికి రక్షణ లభించాల్సి ఉంటుందని సర్వేలో పాల్గొన్న 89 శాతం మంది కుండబద్దలు కొట్టారు.

'యూగవ్' ఏం చెప్పింది?

'యూగవ్' సంస్థ నుండి మార్చిలో తీసుకున్న సమాచారాన్ని కూడా ఈ సర్వేలో చేర్చారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లో మోడీకి ప్రజాదరణ ఏమీ లేదని, అక్కడి వారికి ఆయన గురించి పెద్దగా తెలియదని 'యూగవ్' సర్వే తెలిపింది. పైగా ఈ రెండు దేశాల ప్రజలు అయిష్టత చూపే నేతల జాబితాలో మోడీ కూడా ఉన్నారు. 'యూగవ్' అనేది బ్రిటన్ ఇంటర్నెట్ ఆధారిత మార్కెట్ పరిశోధనా సంస్థ. సర్వేలో పాల్గొన్న బ్రిటీష్ ఇండియన్లలో 52 శాతం మంది మోడీ పట్ల సానుకూలత చూపలేదు. కేవలం 35 శాతం మంది మాత్రమే ఆయనకు మద్దతు తెలిపారు.

భారత్ ప్రయోజనాలు దెబ్బ తింటున్నాయి

భారత ఆర్థిక, భౌగోళిక రాజకీయ ప్రయోజనాల రీత్యా ప్రపంచ దేశాల్లో దాని పేరు ప్రతిష్టలు ఇనుమడించాల్సిన అవసరముందని ప్రధాని మోడీ సరిగానే చెప్పారని నివేదిక రూపకర్తల్లో ఒకరైన జార్జ్‌టౌన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇర్ఫాన్ నూరుద్దీన్ తెలిపారు. 'అయితే భారత్ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేశానని మోడీ చెప్పుకోవడం తప్పని మా సర్వేలో తేలింది. వాస్తవానికి మానవ హక్కులు, ప్రజాస్వామ్యం విషయాల్లో భారత్ పనితీరు బాగా లేకపోవడం దాని ప్రయోజనాలను దెబ్బ తీస్తోందని మా సర్వే వెల్లడించింది' అని ఆయన చెప్పారు.

హత్యాయత్నాలపై ఆందోళన

భారత్‌కు తమ దేశాల నుంచి పారిశ్రామిక, ఇతర వాణిజ్య పెట్టుబడులు రావాలంటే ముందుగా ఆ దేశంలో మానవ హక్కులకు రక్షణ కల్పించడం అవసరమని 90 శాతం మంది స్పష్టం చేశారు.

అమెరికా, కెనడా పౌరులను హతమార్చేందుకు భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలు భారత పౌరులుగా మారడానికి అవరోధంగా ఉన్న పౌరసత్వ సవరణ చట్టంపై సర్వేలో పాల్గొన్న ప్రతి నలుగురిలో ముగ్గురు అభ్యంతరం తెలిపారు. ముస్లింలు మినహా బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ నుండి మన దేశానికి వచ్చిన మతపరమైన మైనారిటీ శరణార్థులకు త్వరితగతిన భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ చట్టాన్ని ఉద్దేశించారు. వారు భారత్‌లో ఆరు సంవత్సరాలు నివసించి ఉండాలని, 2014 డిసెంబర్ 31 నాటికి దేశంలో ప్రవేశించి ఉండాలని షరతు పెట్టారు. ఈ చట్టాన్ని 2019లోనే పార్లమెంట్ ఆమోదించినప్పటికీ ఈ సంవత్సరం మార్చిలో అమలు చేశారు.

ప్రధానిపై సానుకూలత తక్కువే

'మోడీ ఎండమావి' పేరిట రూపొందించిన ఈ సర్వేను మంగళవారం విడుదల చేశారు. నెదర్లాండ్స్‌లోని గ్రానింజెన్ యూనివర్సిటీ, లండన్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌కు చెందిన విద్యావేత్తలు దీనిని నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న వారిలో బ్రిటన్‌కు చెందిన 10 శాతం మంది, అమెరికాకు చెందిన 22 శాతం మంది మాత్రమే మోడీ పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. అమెరికా యువతలో ఈ సానుకూలత మరింత తగ్గింది. సర్వేలో పాల్గొన్న అమెరికా యువతలో 9 శాతం మాత్రమే మోడీకి మద్దతు తెలపడం గమనార్హం.

పీఎంఓ ఆదేశాల మేరకే ఆ కథనాలు

మీడియాపై సెన్సార్‌షిప్ విధించడం, బలప్రయోగం చేయడం, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం సాగించడం వంటి చర్యల కారణంగా ప్రపంచ వేదికపై భారత్ పేరు ప్రతిష్టలను, గౌరవాన్ని మోడీ నాట కీయంగా పెంచారన్న అభిప్రాయం కలిగిందని సర్వే నివేదిక తెలిపింది. 'ప్రధాన మంత్రి కార్యాలయం నుండి అందిన ఆదేశాల మేరకు ప్రముఖ మీడియా సంస్థలు కథనాలు అందించాయి. అంతర్జాతీయ వ్యవహారాల్లో మోడీ పాత్రపై స్టోరీలు రూపొందించడం కోసం అవి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాయి. ఇవి అంతర్జాతీయ కవరేజీపై కొంత ప్రభావం చూపి ఉండవచ్చు. ఎందుకంటే విదేశాల్లోని మీడియా సంస్థలు తరచూ తమ న్యూఢిల్లీ ప్రతినిధుల నుండి సమాచారాన్ని సేకరిస్తుంటాయి. వారిని జాతీయ మీడియా వాతావరణం ప్రభావితులను చేసింది' అని సర్వే నివేదిక వ్యాఖ్యానించింది.

300మందికి పైగా భారత పౌరసత్వం

న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)-2019 కింద దరఖాస్తు చేసుకున్న 300మందికి పైగా వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పౌరసత్వ సర్టిఫికెట్లను అంద చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది. వీరిలో 14మందికి ఢిల్లీలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా సర్టిఫికెట్లను అందచేశారు. ఇలా పౌరసత్వం అందుకున్న వారిలో ఎక్కువ మంది పాకిస్తానీ హిందువులే వున్నారు. ఇప్పటివరకు ఈ పోర్టల్‌కు 25వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.

ఈడీ అదుపులో జార్ఖండ్ మంత్రి

రాయ్‌పూర్ : ఒక మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు అలంగిర్ అలంను ఈడీ బుధవారం అరెస్టు చేసింది. ఈ కేసులో 70 ఏండ్ల మంత్రి అలంను వరుసగా రెండో రోజు బుధవారం ఆరు గంటల పాటు ప్రశ్నించింది. మంగళవారం కూడా మంత్రిని ఈడీ తొమ్మిది గంటల పాటు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది.

గతవారంలో మంత్రి పనిమనిషి జహంగీర్ ఆలం ఇంటి నుంచి రూ 32 కోట్ల నగదును ఈడీ స్వాధీనం చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఇప్పటికే జహంగీర్‌ను, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ కుమార్ లాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. కస్టడీ కోరుతూ పీఎంఎల్ఏ కోర్టులో హాజరు పరిచింది.బుధవారం అరెస్టయిన అలం 2000లో తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. స్పీకర్‌గా కూడా పనిచేశారు.

ఇమ్రాన్ ఖాన్‌పై అవినీతి కేసు విచారణ వాయిదా

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై గల అవినీతి కేసు విచారణను 17వ తేదీ వరకు పాక్‌లోని అకౌంటబిలిటీ కోర్టు వాయిదా వేసింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖైదీగా వున్న అడియాలా జైల్లో భద్రతా పరమైన ఆందోళనలను ఇందుకు కారణంగా పేర్కొంది. గతేడాది ఆగస్టు నుండి రావల్పిండిలోని అడియాలా జైల్లో ఇమ్రాన్ వున్నారు. భద్రత సరిగా లేనందున విచారణను వాయిదా వేయాల్సిందిగా జైలు సూపరింటెండెంట్ చేసిన అభ్యర్థనను కోర్టు ఆమోదించిందని ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ పేర్కొంది.

పంజాబ్‌లోని జైళ్ళపై దాడి చేస్తామంటూ కొన్ని నిషేధ సంస్థలు హెచ్చరికలు చేశాయని, పంజాబ్ రాష్ట్ర హోం శాఖకు ఈ మేరకు బెదిరింపులు వచ్చాయని జైలు అధికారులు తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోనే అడియాలా జైలు అత్యంత సున్నితమైనది. ఇందులో 7వేల మందికి పైగా ఖైదీలు వున్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారితోపాటూ రాజకీయ ప్రముఖులు కూడా ఇక్కడ వున్నారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో జైలు చుట్టుపక్కల భద్రతను, బందోబస్తును పెంచామని చెప్పారు.